

2019 మార్చి 6న షాదీఖానాను ప్రారంభిస్తున్న దామచర్ల(ఫైల్)

కట్టిందొకరు.. కటింగ్ ఒకరు!

వైసీపీ నేతలు చేయని పనులకు కూడా ఆర్భాటం చేయడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. ఒంగోలులోని ఊరచెరువులో షాదీఖానాకు 2003లో టీడీపీ ప్రభుత్వంలో పునాదులు పడ్డాయి. 2019 మార్చి 6న మొదటి అంతస్తుకు ఎమ్మెల్యే హోదాలో దామచర్ల జనార్దన్ ప్రారంభోత్సవం చేశారు. అప్పటికే మునిసిపల్ శాఖ మంత్రిగా ఉన్న నారాయణ షాదీఖానాకు రూ.కోటి నిధులు కేటాయించడంతో చకచకా పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులకు దామచర్ల రూ.1.5కోట్లతో టెండర్లు పిలిచి సిద్ధం చేయగా ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయాయి. అయితే స్థల కేటాయింపు, పునాదుల నుంచి ప్రారంభోత్సవం వరకు టీడీపీ హయాంలోనే జరగ్గా, షాదీఖానా నిర్మాణం అంతా తామే చేశామని వైసీపీ నేతలు గొప్పలకు పోవడం చర్చనీయాంశంగా మారింది. అదేవిధంగా నేడు ప్రారంభోత్సవం చేయడం కోసం అధికారులు కూడా హడావుడి చేయడం గమనార్హం.

- ఇరవై ఏళ్ల నాటి కల ముస్లిం షాదీఖానా
- టీడీపీ హయాంలోనే పునాదులు, ప్రారంభోత్సవం
- నిధులు ఇచ్చింది, పూర్తిచేసింది గత ప్రభుత్వమే
- ఫండ్స్ ఇచ్చిన ఎంపీ మాగుంటకు పిలుపులేదు
- నేడు 2వ అంతస్తు ప్రారంభం
- అంతా తామే పూర్తిచేశామని వైసీపీ గొప్పలు

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 4: జిల్లాకేంద్రమైన ఒంగోలులో ముస్లింల చిరకాల కల షాదీఖానా. నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో పునాదులు వేసుకుని, మొదటి అంతస్తు ప్రారంభంతో మొదలైన సంతోషం నేడు పూర్తిస్థాయిలో నెరవేరుతోంది. అదీ కూడా పనులు మొదలైన ఐదేళ్ల తర్వాత. స్థానిక ఒంగోలు నగరంలోని ఊరచెరువులో సుమారు ఎకరా స్థలంలో నిర్మించిన షాదీఖానా ముస్లిం కుటుంబాల శుభకార్యాలకు వేదికగా మారనుంది. అయితే 2003లో అప్పటి గుంటూరు ఎంపీ లాల్‌జాన్ బాషా శంకుస్థాపన చేసి రూ.5లక్షలతో మొదలుపెట్టారు. ప్రస్తుతం రూ.4కోట్లు వ్యయంతో పూర్తిచేసుకుని మంగళవారం ప్రారంభానికి ముస్తాబైంది. ఇదిలా ఉంచితే గడిచిన ఇరవై ఏళ్లు అనేక ఒడుదుడుకులు, అడ్డంకులు మధ్య ఆగి.. సాగింది. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో శంకుస్థాపనకు అప్పటి ఎంపీగా కరణం బలరామకృష్ణమూర్తి, మార్కెటింగ్ శాఖ మంత్రిగా దివంగత దామచర్ల ఆంజనేయులు, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. యక్కల తులసీరావు మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నపుడు ఈ షాదీఖానాకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి ఎకరా స్థలాన్ని కేటాయించారు. దాంతో టీడీపీ హయాంలో పునాదులు వేయగా, ఆ తర్వాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పిల్లర్ల దశలో ఉన్న భవనానికి 2వసారి శంకుస్థాపన మాత్రమే చేశారు. కానీ ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదు.





ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన షాదీఖానా

ఎంపీ మాగుంటకు లేని ఆహ్వానం

షాదీఖానా నిర్మాణం కోసం ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనవంతు సహకారం అందించారు. ఎంపీ నిధుల నుంచి మొదటగా రూ.25 లక్షలు కేటాయించిన అయన పనుల్లో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎంపీ ల్యాడ్స్ నుంచి మరో రూ.50 లక్షలు కేటాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, షాదీఖానా నిర్మాణంలో తనవంతు బాధ్యత నెరవేర్చిన మాగుంటకు మాత్రం ప్రారంభోత్సవం సందర్భంగా కనీస ఆహ్వానం లభించలేదు. మంగళవారం ఊరచెరువులో నిర్మించిన షాదీఖానా ప్రారంభోత్సవానికి మాగుంటకు ఆహ్వానం లేకపోవడంపై ఆయన అనుచరుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు వైసీపీలో కొనసాగిన మాగుంట ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. అయితే నేటికీ ఎంపీ పదవిలో ఉన్నప్పటికీ ప్రొటోకాల్ మేరకు ఆయనకు ఆహ్వానం లేదు. అయితే ఈ కార్యక్రమానికి మాగుంటను ఆహ్వానించడానికి వీల్లేదంటూ వైసీపీ నేతలు నుంచి అధికారులపై ఒత్తిడి వచ్చినట్లు సమాచారం. దీనిపై మాగుంట అభిమానులు, పలువురు ముస్లింలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.



మార్చి 6న ప్రారంభోత్సవ సభలో పాల్గొన్న దామచర్ల, ముస్లిం నేతలు(ఫైల్)

టీడీపీ హయాంలో పూర్తి

సీఎం రాజశేఖర్‌రెడ్డి మరణించిన తర్వాత నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి మునిసిపల్ శాఖ మంత్రిగా రూ.కోటి రూపాయలు మంజూరు చేయించారు. భవన నిర్మాణం పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో చేపట్టగా, మునిసిపల్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేశారు. ఆ తర్వాత దామచర్ల జనార్దన్ ఎమ్మెల్యేగా గెలిచాక మొదటి అంతస్తు భవన నిర్మాణం పూర్తి కోసం రూ.కోటి నిధులను మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కేటాయించారు. అదేసమయంలో మొదటి అంతస్తు ప్రారంభించిన నేతలు రెండవ అంతస్తుకు మరో రూ.1.5కోట్ల నిధులు కేటాయించి. టెండర్లు కూడా పిలిచారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. తదనంతరం ఎంపీ హోదాలో మాగుంట శ్రీనివాసులరెడ్డి తన ల్యాడ్స్ నుంచి మొదటగా రూ.25లక్షలు, ఆ తర్వాత రూ.50లక్షలు మంజూరు చేయించారు. దీంతో మొత్తంగా సుమారు రూ.4కోట్లతో మొదటి, రెండవ అంతస్తు భవనాలు నిర్మాణం కాగా, నేడు వైసీపీ నేతలు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇప్పటి తెలుగుదేశం పార్టీ హయాంలో కేటాయంచిన ఎకరా స్థలం, భవన నిర్మాణం అంతా తామే చేసినట్లు వైసీపీ నేతలు గొప్పలకు పోతున్నారు. దీనిపై వాస్తవాలు తెలిపిన పలువురు ముస్లింలు వైసీపీ తీరుపై పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉంచితే.. నేడు ప్రారంభోత్సవం వైసీపీ ఆర్భాటపు ప్రచారం నగరంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు షాదీఖానా నిర్మాణానికి ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వని ఆ పార్టీ నేడు ప్రారంభోత్సవం చేయడం విడ్డూరంగా ఉందని పలువురు వెల్లడిస్తున్నారు.

రేపటి నుంచి రెండో దశ కొనుగోళ్లు

తొలిదశలో రెండుచోట్ల ప్రారంభం

మిగిలిన అన్నింటిలోనూ ఒకేసారి వేలం మొదలు



ఒంగోలు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రెండవ దశ పొగాకు కొనుగోళ్లు ఈనెల 6 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ మేరకు పొగాకు బోర్డు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలోని మూడు రీజియన్లలో మొత్తం 16 వేలంకేంద్రాలు ఉండగా మూడు విడతలుగా వాటిలో కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించారు.. తొలివిడత ఫిబ్రవరి 29న జిల్లాలోని ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో ప్రారంభించారు. మిగిలిన దక్షిణాది రీజియన్‌లోని తొమ్మిది అలాగే ఎస్ఎల్ఎస్‌లోని ఐదు కేంద్రాల్లో కొన్నింటిలో ఈనెల 6 నుంచి, మరికొన్నింటిని ఈనెల 14 నుంచి చేపట్టాలని నిర్ణయించారు. ఆ మేరకు బోర్డు అధికారులు, వ్యాపారులకు సమాచారం ఇచ్చారు. అయితే మూడు విడతలకు బదులు రెండు విడతల్లోనే అన్నింటిలోనూ వేలం ప్రక్రియ ప్రారంభించాలని, తిరిగి రెండు రోజుల క్రితం బోర్డు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అనుకున్న దాని కన్నా అధికంగానే ప్రస్తుతం బయ్యర్లు వేలంకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. అలాగే ఎండల తీవ్రత కూడా అప్పుడే పెరుగుతోంది. దీంతో 6, 14 తేదీలకు బదులు మిగిలిన అన్ని కేంద్రాల్లోనూ ఈనెల 6నే కొనుగోళ్లను ప్రారంభించాలని నిర్ణయించారు. ఆ ప్రకారం తొలివిడత వేలం ప్రారంభమైన ఒంగోలు-1, కొండపిలు పోను దక్షిణాదిలో మిగిలిన కేంద్రాలైన వెల్లంపల్లి, ఒంగోలు-2, పొదిలి, కనిగిరి, కందుకూరు-1, 2, కలిగిరి, డీసీపల్లిలలోనూ బుధవారం నుంచే వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇదిలాఉండగా తొలివిడత కొనుగోలు ప్రారంభమైన ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో మార్కెట్ నిలకడగా సాగుతోంది. గరిష్ఠ ధర కిలో రూ.230గా కొనసాగుతుండగా 10 నుంచి 15 కంపెనీల బయ్యర్లు కొనుగోళ్లు చేస్తున్నారు.

నిన్ను నమ్మామ్ జగన్... మోసం చేశావ్!

కలెక్టరేట్ ఎదుట అగ్రిగోల్డ్ బాధితుడు ఆందోళన



కలెక్టరేట్ వద్ద ధర్నాచేస్తున్న అగ్రిగోల్డ్ బాధితుడు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : అగ్రిగోల్డ్ సొమ్ము ఇస్తామని చెప్పిన జగన్ మాటలు నమ్మి రోడ్డున పడ్డానని అగ్రిగోల్డ్ బాధితుడు ఖాసీం ఆవేదన వ్యక్తం చేశారు. దొనకొండ మండలం గంగదేవకొండకు చెందిన ఎ.ఖాసీం సోమవారం కలెక్టరేట్ ఎదుట 'నమ్మామ్ జగన్.. మోసం చేశావ్ జగన్' అంటూ వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011లో అగ్రిగోల్డ్‌లో రూ.లక్ష ఫిక్స్‌డ్ చేశామని, మరో రూ.2లక్షలు విడతల వారీగా చెల్లించామని తెలిపారు. మరో రెండు నెలల్లో తమ డబ్బులు చేతికొస్తుందన్న సమయంలో అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడిందన్నారు. అయితే జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక జగన్మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు రూ.20వేలలోపు వారికి మాత్రమే ఇచ్చారని, మిగిలిన వారిని పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అగ్రిగోల్డ్ బాధితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

డీసీఎంఎస్‌పై పిడుగు

పాలకవర్గం రద్దుకు నోటీసులు

బిజినెస్ మేనేజర్‌కూ తాఖీదులు

ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్

ఒంగోలు(విద్య), మార్చి 4 : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)పై మరో పిడుగు పడింది. ఇప్పటికే భారీగా నిధులు గోల్‌మాల్ వ్యవహారంలో అందరూ తలలు పట్టుకుంటుంటే మరోవైపు సొసైటీ పాలకవర్గం రద్దుకు కలెక్టర్ దినేష్‌కుమార్ నోటీసులు జారీచేశారు. ఏపీ సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 34(1) ప్రకారం సొసైటీ పాలకవర్గాన్ని ఎందుకు రద్దుచేయకూడదో వారంరోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని ఆ ఉత్తర్వుల్లో కలెక్టర్ పేర్కొన్నారు. డీసీఎంఎస్‌లో జరిగిన భారీ కుంభకోణంపై కలెక్టర్ సోమవారం జిల్లా సహకారశాఖ అధికారితో సమీక్ష నిర్వహించారు. సొసైటీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న వ్యక్తి 2023 నవంబరు 15 నుంచి విడతల వారీగా రూ.3.5 కోట్లు డ్రా చేసి తన సొంత బ్యాంకు ఖాతాకు మళ్లించడం, మళ్లీ విడతల వారీగా రూ.2.26 కోట్లు ఐపీఎల్ ఖాతాకు జమచేయడం మరో రూ.73 లక్షలు గోల్‌మాల్ చేయడంపై కలెక్టర్‌కు వివరించారు. ఆ తనార్వాత విషయం తెలిసి పాలకవర్గం, డీసీవో, ఐపీఎల్, పొగాకు బోర్డు అధికారులు ఒత్తిడి మేరకు అకౌంటెంట్ ఫిబ్రవరిలో మరో రూ.20లక్షలు ఐపీఎల్‌కు జమ చేశారు. ఇప్పటికి ఇంకా రూ.53 లక్షలు అకౌంటెంట్ నుంచి రాబట్టాల్సి ఉంది.



డీసీఎంఎస్ కార్యాలయం

పాలకవర్గానికి నోటీసులు

డీసీఎంఎస్‌లో జరిగిన కుంభకోణం నేపథ్యంలో సొసైటీ పనితీరు బాగా లేదని కలెక్టర్ నిర్ధారణకు వచ్చారు. దీంతో సొసైటీ పాలకవర్గాన్ని రద్దుచేయాలని నిర్ణయించి ఆ మేరకు సంజాయిషీ నోటీసులు జారీచేశారు. ఈమేరకు సొసైటీ అధ్యక్షులు రావి పద్మావతి, సూరసాని మోహనరెడ్డి, స్వర్ణ వంశీకృష్ణ, షేక్ హుస్సేన్, సౌరె వెంకటనాయుడు, గంగవరపు శేరమ్మ, వేమిరెడ్డి చెన్నారెడ్డిలకు కలెక్టర్ నోటీసులు జారీచేశారు. ఈ నోటీసులకు వారంరోజుల్లో సంజాయిషీ ఇవ్వకపోతే తప్పు చేసినట్లు నిర్ధారించి సొసైటీ పాలకవర్గాన్ని రద్దు చేస్తామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే భారీ మొత్తంలో నిధులు దారిమళ్లుతున్నా సొసైటీ బిజినెస్ మేనేజరుగా పనిచేస్తున్న సి.సతీష్ చోద్యం చేస్తున్నారంటూ డీసీవో రాజశేఖర్ నోటీసులు జారీచేశారు.

నీళ్లివ్వలేని అసమర్థులు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట టీడీపీ శ్రేణుల ధర్నా

నిధులు లేవు.. ట్యాంకర్లు తిప్పలేం : మునిసిపల్ కమిషనర్

కనిగిరి, మార్చి 4 : ప్రజలకు తాగునీటిని సరఫరా చేయలేని అసమర్థతలో మున్సిపాల్టీ పాలకులు ఉన్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి విమర్శించారు. సుమారు 10 రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు అల్లాడుతున్నా పాలకులకు పట్టకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట టీడీపీ శ్రేణులతో కలసి ఉగ్ర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు నీటిని సక్రమంగా అందించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులుగా నీటిని సరఫరా చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సమంజసమని కమిషనర్ రంగారావును ప్రశ్నించారు. ఈ సమయంలో కమిషనర్ మున్సిపాల్టీకి నిధులు లేవని, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయలేమని చెప్పారు. అవసరమైన వారికి నీటిని ఇస్తామని, కానీ వారు ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడంతో ఉగ్రతో పాటు టీడీపీ శ్రేణులు అవాక్కయ్యారు. సంపులకు ట్యాంకర్లతో నీటిని ఎక్కించే పరిస్థితి లేదని కమిషనర్ తెగేసి చెప్పారు. దీంతో ఉగ్ర కనీసం పేదల కాలనీలకైనా నీటిని సరఫరా చేయాలని కోరడంతో ఆయన మౌనంగా ఉండిపోయారు. ఈ సమయంలో స్పందించాల్సిన పాలక పక్ష సభ్యులు పత్తా లేకుండా పోయారు. దీంతో టీడీపీ శ్రేణులు మున్సిపాల్టీ అసమర్థ పాలనపై నిరసిస్తూ నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతపట్టి కార్యాలయం ఎదుట బైఠాయించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ నీటి సమస్యను ఉన్నతాధికారులకు తెలియచేసి సాధ్యమైనంత వరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో వీవీఆర్ మనోహర రావు (చిరంజీవి), తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, రోషన్ సందాని, గండికోట రమేష్, నజిముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య, తెలుగుమహిళలు కరణం అరుణ, మాజీ కౌన్సిలర్లు షేక్ వాజిదాబేగం, శ్రీలత, తులసి, దొరసాని, స్వప్న, నీరజ, అమ్ములమ్మ, వెంకటలక్ష్మమ్మ, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

7న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వతేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జరుగుతుందని జడ్పీ సీఈఓ జాలిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తామన్నారు.

డ్వామా అవినీతిపై విచారణ చేయాలి

పూర్వ పీడీపై స్పందనలో ఫిర్యాదు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేయాలని పొదిలిలోని ఎస్సీకాలనీకి చెందిన ఇనగంటి రాజశేఖర్ ఫిర్యాదు చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆ మేరకు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. డ్వామా ఆఫీసులో 2019 ఆగస్టు 27 నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 27 వరకు జిల్లావ్యాప్తంగా ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లు, డిప్యుటేషన్లు, ఇన్‌చార్జిలు, ఉద్యోగుల సస్పెన్షన్లు, తొలగింపులతోపాటు ఉపాధి హామీ పథకంలో యంత్రాలతో పనులు చేశారని వివరించారు. డ్వామా పూర్వ పీడీ శీనారెడ్డి నిబంధనలకు వ్యతిరేకంగా అనేక అక్రమాలకు పాల్పడ్డారని, వాటన్నింటిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు.

సీఎం రాక కోసం ఏర్పాట్ల పరిశీలన

పెద్ద దోర్నాల, మార్చి 4 : మండలంలోని కొత్తూరు వద్ద నిర్మిస్తున్న పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ పరమేశ్వరరెడ్డి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆయా శాఖాధికారులతో పాటు ఎర్రగొండపాలెం వైసీపీ ఇన్‌చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ రావు తదితరుల బృందం సోమవారం పరిశీలించింది. సీఎం రాక ఏర్పాట్లలో భాగంగా పునరుద్ధరించిన హెలిప్యాడ్‌ను, వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన పైలాన్ నిర్మాణాన్ని, టన్నెల్‌లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విలేకర్లతో మాట్లాడారు. 6వ తేదీ ఉదయం 10.30 గంటలకు సీఎం ప్రాజెక్టు వద్దకు వస్తారని సుమారు 2గంటల పాటు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జాలిరెడ్డి, డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మీ, ప్రాజెక్టు ఎస్ఈ అబూతాలిమ్, ఇంజనీరింగు అధికారులు, ఇంటిలిజెన్స్ అధికారులు రాఘవేంద్ర, శ్రీరామ్, సీఐలు రాములునాయక్, రామకోటయ్య, ఎంపీడీవో నాసర్ రెడ్డి, తహసీల్దారు హమీద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబికాదేవి తదితరులు పాల్గొన్నారు.



హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ బృందం

జిల్లావ్యాప్తంగా డ్వామా ఉద్యోగుల ఆందోళనలు



బేస్తవారిపేటలో నినాదాలిస్తున్న ఉపాధి సిబ్బంది

నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు

ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)లో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లావ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉపాధి హామీ పథకం ఎంప్లాయీస్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 700 మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ ఉద్యమంలో భాగస్వామ్యులయ్యారు. కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, బేసిక్ టెక్నికల్ అసిస్టెంట్లు ఈ ఆందోళనలో చేపట్టారు. మండలకేంద్రాల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఉపాధి హామీ పథకంలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న ఉద్యోగులకు గ్రేడ్స్ ఫిక్స్ చేయడంతోపాటు కేడర్ ఫిక్స్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పీఆర్సీతో కూడిన వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ సెక్రటరీ సురేష్ తెలిపారు.

నేడు టీడీపీ కొండపి నియోజకవర్గ ఆత్మీయ సమావేశం

- హాజరుకానున్న రాష్ట్ర స్థాయి నాయకులు
- దామచర్ల సత్య జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

సింగరాయకొండ, మార్చి 4 : సింగరాయకొండలోని దేవి సీఫుడ్స్ ఎదురుగా ఉన్న ఆవరణలో మంగళవారం టీడీపీ కొండపి నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకులు, శాసనమండలి మాజీ చైర్మన్ మహ్మద్ షరీఫ్, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి హాజరుకానున్నారు. అలాగే ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, సంతనూతలపాడు, కనిగిరి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జీలు బీఎన్ విజయ్‌కుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, ఎరిక్షన్‌బాబు పాల్గొంటారని టీడీపీ నాయకులు తెలిపారు. అనంతరం సత్య జన్మదిన వేడుకలు నిర్వహించటానికి నియోజకవర్గ టీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. సభాప్రాంగణం, రోడ్లకు ఇరువైపులా భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభ ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్యే స్వామి, సత్య పరిశీలించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే స్వామి, సత్య

మంత్రా, మజాకా..!

- అర్ధరాత్రి పరిచయాలు
- హవ్వా... ఇదేమి చోద్యం...
- మంత్రి మేరుగ పై అసహనం

నాగులుప్పలపాడు, మార్చి 4 : సంతనూతలపాడు నియోజకవర్గంలో కార్యకర్తల పరిచయాలు అర్ధరాత్రి జరగడంపై నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గానికి నూతన సమన్వయకర్తగా మంత్రి మేరుగ నాగార్జునను ఎంపిక చేశారు. అయితే ఆయన నాగులుప్పలపాడు మండలంలో గ్రామనేతలు, కార్యకర్తల పరిచయ కార్యక్రమం కాస్త ఆ పార్టీ నేతలే విస్తుపోయేలా ఉండటంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయన తీరుపై సొంత పార్టీ నాయకుల నుంచే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సమన్వయకర్త బాధ్యతలు చేపట్టిన మంత్రి మేరుగ నాగార్జున గ్రామాల్లో పరిచయ కార్యక్రమాలను చెప్పిన సమయం కంటే గంటల కొద్దీ ఆలస్యంగా వస్తుండటంతో వారు విసిగి వేసారిపోతున్నారు. గ్రామస్థాయిలో నాయకులు నానాతంటాలుపడి కార్యకర్తలను కార్యక్రమాలకు తీసుకొచ్చి కూర్చోబెడుతున్నారు. చెప్పిన సమయానికి మంత్రి రాకపోవడంతో ఆపార్టీ శ్రేణులు, కార్యకర్తలు అసహనంతో వెళ్లిపోతున్నారు. చవటపాలెంలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు పరిచయ కార్యక్రమం ఉందంటూ స్థానిక నాయకులకు సమాచారం వచ్చింది. దాంతో ఇక్కడి నాయకులు ఏర్పాట్లు పూర్తిచేసుకొని ఎదురు చూస్తుండగా రాత్రి 10.45 కు వచ్చిన మంత్రి మేరుగ నాగార్జున పదినిమిషాల్లో మమ అనిపించి వెళ్లిపోయారు. దీంతో గంటలకొద్దీ వేచిచూసిన పార్టీ శ్రేణులు, గ్రామస్థులు ఆయనపై అసహనం వ్యక్తం చేశారు. కాగా చవటపాలెంలో జరిగిన పరిచయ కార్యక్రమానికి ఓ వర్గం నాయకులు హాజరుకాకపోవడం హాట్‌టాపిక్‌గా మారింది.


అర్ధరాత్రి మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు

సచివాలయ వ్యవస్థతో ప్రజలకు మెరుగైన సేవలు

మంత్రి ఆదిమూలపు సురేష్

మర్రిపూడి, మార్చి 4 : సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. సోమవారం మండలంలోని చిలంకూరులో రూ.42 లక్షల నిధులతో చేపట్టిన సిమెంటు రహదారి, పాలకేంద్రం భవనాన్ని, కాకర్లలో రూ.67 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మర్రిపూడి చెరువుకు సాగర్ జలాల సరఫరా, పృధులగిరి ఘాట్‌రోడ్డు నిర్మాణంతోపాటు చిలంకూరు వద్ద మునినదిపై చెక్‌డ్యాం, టంగుటూరు-పొదిలి రహదారి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సంస్థ డైరెక్టర్ పల్లెర్ల నరసింహారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు మాకినేని సుధారాణి, మర్రిపూడి, చిమట సహకార సంఘాల అధ్యక్షులు బీవీ భాస్కర్ రెడ్డి, మాకినేని వెంకట్రావు, ఎంపీడీవో ఎస్ సుధీపా, పంచాయతీరాజ్ డీఈ రవిబాబు, ఏఈ జాలయ్య, వైసీపీ నాయకులు బోదా రమణారెడ్డి, దద్దాలి మల్లికార్జునరావు, మాచేపల్లి నాగయ్య, బీవీ భాస్కర్‌రెడ్డి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, ఇనుకొల్లు పిచ్చిరెడ్డి, మాకినేని రమణయ్య, వీరెల్ల చెన్నపునాయుడు, కే సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి సురేష్



ఈవీఎంల పనితీరుపై జిల్లావ్యాప్తంగా ప్రదర్శనలు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : ఈవీఎంల పనితీరుపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రదర్శనలు చేయనున్నట్లు కలెక్టర్ దినేష్ కుమార్ వెల్లడించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో కలిసి సోమవారం కలెక్టర్ దినేష్‌కుమార్ స్థానిక భాగ్యనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించారు. ముందుగా అక్కడి రిజిస్టర్‌ను పరిశీలించి సంతకం చేశారు. అనంతరం ఈవీఎంల పరిశీలించి పలు సూచనలు చేశారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంలను ఏలా ఉపయోగించుకోవాలనే అంశంపై ఓటర్లకు ప్రదర్శన రూపంలో చూపించేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లకు ఈవీఎంలను అందజేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక సెట్ బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాడ్‌లను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డీఎస్ క్రాంతికుమార్, రసూల్, గుర్రం సత్యనారాయణ, స్వరూప్, కాలేషా బేగ్, రఘురాం తదితరులు ఉన్నారు.


గోడౌన్ రిజిస్టర్‌లో సంతకాలు చేస్తున్న కలెక్టర్

ప్రతిభ చూపిన క్రీడాకారులకు అభినందన

ఒంగోలు(రూరల్), మార్చి4: ఆడుదాం ఆంధ్రా క్రీడలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను కలెక్టర్ దినేష్‌కుమార్ సోమవారం కలెక్టరేట్‌లో అభినందించి ట్రోఫీ,మెడల్స్‌ను అందజేశారు. ఖోఖో మహిళా పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం, పురుషుల విభాగంలో మూడోస్థానంలో విజేతలుగా నిలిచారు. కబడ్డీ మహిళా విభాగంలో రెండవవిజేతగా నిలిచారు. క్రికెట్‌లో మహిళా విభాగంలో మూడోవిజేతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లాక్రీడాభివృద్ధి అధికారి జి.రాజేశ్వరి, డీపీవో నారాయణరెడ్డి, డీఎల్‌డీవో ఉషారాణి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


విజేతలైన క్రీడాకారులతో కలెక్టర్ దినేష్‌కుమార్

రాష్ట్రస్థాయికి రెండు ప్రాజెక్టులు ఎంపిక

ఒంగోలు(విద్య), మార్చి 4 : స్థానిక రామనగర్‌లోని మునిసిపల్ స్కూలులో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ప్రాజెక్టుల ప్రదర్శనలో రెండు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 75 మంది విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో మార్కాపురం బాలుర జడ్పీ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన ఏకో ఫ్రెండ్లీ మస్కిట్ కిల్లర్ మిషన్, గురువాజిపేట జడ్పీ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన ఏకో ఫ్రెండ్లీ రీఫారిస్టబుల్ పిన్స్ అండ్ బ్యాగ్స్ ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. విజయవాడలో జరిగే రాష్ట్ర ప్రదర్శనలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరి వై. వెంకట్రావు, జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్, ఈఎండీపీ మేనేజర్ బ్రహ్మయ్య, తిరుపతయ్య, రాము తదితరులు ఉన్నారు.





మంత్రి సురేష్ కార్యక్రమాలకు ప్రజా స్పందన కరువు

- సచివాలయం, ఆర్బీకేల ప్రారంభానికి హాజరుకాని గ్రామస్థులు
- ఎంపీపీ బెల్లం నిర్మల, ఆమె భర్త సత్యం దూరం
- పచ్చాకు ముఠా కూలీలతో మమ అనిపించిన మరో వర్గం

జరుగుమల్లి (కొండపి), మార్చి 4 : మండలంలో కీలకమైన పెద్ద గ్రామం చింతలపాలెంలో నిర్మించిన గ్రామ సచివాలయం, వెల్‌నెస్ సెంటరు, ఆర్‌బీకేలను రాష్ట్ర మంత్రి, వైసీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ సోమవారం రాత్రి ప్రారంభించారు. ఎంపీపీ బెల్లం నిర్మల, ఆమె భర్త మాజీ ఎంపీపీ, వైసీపీ సీనియర్ నాయకుడు బెల్లం సత్యనారాయణ (సత్యం)ల స్వగ్రామం చింతలపాలెం. వీరు ప్రారంభ కార్యక్రమానికి దూరంగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. వీరితోపాటు ఆయన అనుచర వర్గంగా ముద్రపడిన పలు గ్రామాల వైసీపీ నాయకులు సైతం గైర్హాజరయ్యారు. అదే గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన మరో మైనార్టీ వర్గం నాయకులను వెంటబెట్టుకుని మంత్రి సోమవారం రాత్రి ఆ భవనాలను ప్రారంభించారు. తొలుత ఉదయం మంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం అని ప్రకటించి ఆ తర్వాత సాయంత్రం నాలుగు గంటలకు అని మళ్లీ సమాచారమిచ్చారు. కార్యక్రమ సమయం మారడానికి బెల్లం సత్యనారాయణ వర్గీయులు కార్యక్రమానికి దూరంగా ఉండటమేనని ప్రచారం ఊపందుకుంది. ప్రారంభ కార్యక్రమానికి గ్రామస్థులు కూడా పెద్దగా హాజరయ్యే అవకాశం లేకపోవడంతో కార్యక్రమం వాయిదా వేయాలనే ఆలోచన చేసి ఎట్టకేలకు ఉన్న కొద్దిమందితో సచివాలయ భవనాలను ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి గ్రామంలో పొగాకు పనికి వచ్చిన ముఠా కూలీలను తెచ్చి వారికి టిఫిన్ పెట్టి పంపించారని సమాచారం. మొత్తంగా మండలంలో కీలకమైన సీనియర్ నాయకుడు బెల్లం సత్యన్నారాయణ వైసీపీ కార్యక్రమాలకు దూరంగా ఉండటం మండలంలో ఆసక్తిగా మారింది. కొద్దిరోజుల్లోనే మండలంలో రాజకీయంగా పెనుమార్పులు జరిగే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది.

అధికారంలోకి వస్తే మెరుగైన పథకాలు

సంతనూతలపాడు : టీడీపీ, జనసేన సమన్వయంతో ఏర్పాటయ్యే ప్రభుత్వం అధికారంలోకి వస్తే చంద్రబాబు ఇంతకంటే మెరుగైన పథకాలను అందిస్తాడని టీఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సంతనూతలపాడు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ విష ప్రచారంతో ప్రజలను అయోమయానికి గురిచేస్తుందని ఆయన విమర్శించారు. జగన్‌కు ఓటమిభయంతోనే తన పార్టీ నాయకులతో టీడీపీ వస్తే పథకాలు ఆగిపోతాయనే ప్రచారం చేయిస్తున్నాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవి, సీహెచ్.బోసు, ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి

- 11న నిరసన దీక్ష
- విద్యార్థి సంఘాల నేతలు వెల్లడి

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : విద్యార్థుల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఫీజులను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 11న ఒంగోలులో నిరసన దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్, పీడీఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఎల్. రాజశేఖర్, విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే విజయ్‌లు మాట్లాడారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న రూ. 1,650 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, జీవోనెంబరు 77 రద్దు చేసి పీజీకి ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మెటిక్ చార్జీలను విడుదల చేయాలన్నారు. జిల్లాలో మూతవేసిన 266 ఎయిడెడ్ విద్యాసంస్థలను తిరిగి తెరిపించాలని, వాటి అభివృద్ధికి అడ్డుగా ఉన్న జీవో నెంబరు 35,36,42లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 11న కలెక్టరేట్ ఎదుట జరిగే దీక్షలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పేస్‌లో హ్యాక్‌థాన్

ఒంగోలు(విద్య), మార్చి 4: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో సోమవారం హ్యాక్‌థాన్ 24 నిర్వహించారు. విద్యార్థుల్లో విభిన్నమైన ఆలోచనలను, కళాత్మకతను వెలికితీయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, విషయ పరిజ్ఞానం పెంపుదలకు సెమినార్లు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎస్. గిరిబాబు, ఐఐసీ కో ఆర్డినేటర్ బి. శ్రీనివాసరెడ్డి, డి.జనార్ధనరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.








జన్మదిన శుభాకాంక్షలు
పెద్దాయన శ్రీ దామచర్ల ఆంజనేయులు గారి ముద్దుల మనుమడు... టీడీపీ సీనియర్ లీడర్ శ్రీ దామచర్ల పూర్ణచంద్రరావు గారి తనయుడు... యంగ్ అండ్ డైనమిక్ లీడర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారికి జన్మదిన శుభాకాంక్షలు...
నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో మరెన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...మీ...
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారు
తెలుగుదేశం పార్టీ
రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
డా॥ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారు
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
శాసనసభ్యులు, కొండపి
కొండపి మండల టిడిపి నాయకులు
బొడ్డపాటి యల్లమందనాయుడు
టిడిపి కొండపి మండల అధ్యక్షులు
బత్తుల నారాయణస్వామి
టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి
తిప్పారెడ్డి కృష్ణారెడ్డి
తెలుగు రైతు కొండపి నియోజకవర్గ అధ్యక్షులు
బొద్దులూరి ప్రసన్నలక్ష్మీమోహన్
తెలుగు మహిళ కొండపి మండల అధ్యక్షురాలు
దేపూరి రత్తమ్మ, మాజీ ఎంపిపి, కొండపి,
తెలుగు మహిళా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
రావిపాటి సీతమ్మ
తెలుగు మహిళ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
ఆరెతోటి ఝాన్సీ బాబూరావు
సర్పంచ్, పెట్లూరు
ఐనంపూడి రమేష్‌బాబు
తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
బూదవాటి సోమయ్య
టిడిపి కొండపి గ్రామ కమిటి అధ్యక్షులు
నన్నూరి సుబ్బరామయ్య
కొండపి పట్టణ టిడిపి నాయకులు
యనమద్ది వెంకటేశ్వర్లు
టిడిపి ఎస్సీ సెల్ నాయకులు
కొర్రపాటి వీరభోగవసంతరావు
ఎంపిటిసి మాజీ సభ్యులు, అనకర్లపూడి
చాగంరెడ్డి నరసారెడ్డి
టిడిపి నాయకులు, తాటాకులపాలెం
తానికొండ వెంకటేశ్వర్లు
మాజీ సర్పంచ్, పెదకండ్లగుంట, తెలుగు రైతు మండల అధ్యక్షులు
మూలే రామారావు
టిడిపి నాయకులు, పెట్లూరు
మారెడ్డి సుబ్బారెడ్డి
మాజీ సర్పంచ్, గుర్రప్పడియ
చిన్నం వీరాస్వామి
టిడిపి నాయకులు, మిట్టపాలెం
షేక్ ఖాజాషా
తెలుగు యువత కొండపి మండల అధ్యక్షులు
కొమ్మాలపాటి రాఘవరావు
టిడిపి నాయకులు, చోడవరం
రావిపాటి బాలకృష్ణ
టిడిపి నాయకులు, చోడవరం
దేపూరి మస్తాన్
తెలుగు యువత ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి
కొమ్మాలపాటి లక్ష్మీనరసింహం
సర్పంచ్, గోగినేనివారిపాలెం
దామా మురళి
టిడిపి నాయకులు, కట్టుబడిపాలెం
చింతల వెంకట్రావు
టిడిపి గ్రామ అధ్యక్షులు, గోగినేనివారిపాలెం
వేముల మల్లిఖార్జునరావు
టిడిపి నాయకులు, చవటపాలెం
రావూరి కొండయ్య
టిడిపి నాయకులు, మూగచింతల
గుండపనేని రామ్మూర్తినాయుడు
టిడిపి నాయకులు, కె.ఉప్పలపాడు
దామా శ్రీహరిరావు
టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, కట్టుబడిపాలెం
కందిమళ్ళ లక్ష్మీనారాయణ
టిడిపి నాయకులు, పెట్లూరు
చాగంటి శేషయ్య
టిడిపి నాయకులు, మూగచింతల
వేజెండ్ల రవీంద్రబాబు
టిడిపి నాయకులు, రేగలగడ్డపాలెం
మన్నెం వెంకటేశ్వర్లు
టిడిపి నాయకులు, రేగలగడ్డపాలెం
భూమా 2వ కోటయ్య
టిడిపి నాయకులు, జాళ్లపాలెం
తుళ్లూరి బాలచెన్నయ్య
తెలుగు రైతు కొండపి మండల ప్రధాన కార్యదర్శి
బత్తుల శ్రీనివాసరావు
టిడిపి గ్రామ అధ్యక్షులు, చినవెంకన్నపాలెం
మునగల జాన్
జిల్లా బిసి సాధికార సమితి కన్వీనర్
నేతి రవికుమార్
తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి, కొండపి
రావెళ్ళ రఘునాథ్‌బాబు
టిడిపి నాయకులు, కట్టావారిపాలెం
బొల్లినేని రమణయ్య
టిడిపి నాయకులు, పెట్లూరు
మూలె కోటేశ్వరరావు
టిడిపి నాయకులు, పెట్లూరు
చాగంటి సూర్యనారాయణ
టిడిపి నాయకులు, మూగచింతల
తానికొండ అంజయ్య
టిడిపి నాయకులు, చవటపాలెం
పులిచర్ల రవి
టిడిపి నాయకులు, చినకండ్లగుంట
కొణతం రామయ్య, కొత్తా రవిబాబు
టిడిపి నాయకులు, పోలిరెడ్డిపాలెం
టిడిపి పెరిదేపి గ్రామ పార్టీ


జన్మదిన శుభాకాంక్షలు
దామచర్ల వంశాంకురం...
మా యువగళం
శ్రీ దామచర్ల సత్య గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
డా॥ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారు
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
శాసనసభ్యులు, కొండపి
ఈదర ప్రభాకర్
టీడీపీ నాయకులు
కారుమంచి
రామా గోపి
తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి, కొణిజేడు
మక్కెన వెంకట్రావు
టీడీపీ నాయకులు
జమ్ములపాలెం
కొమ్మినేని వెంకట్రావు
టీడీపీ నాయకులు
కాకుటూరివారిపాలెం
బాజ్జా శ్రీనివాసరావు
టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి
కామని నాగశ్రీను
టీడీపీ పట్టణ అధ్యక్షులు
టంగుటూరు
కొత్తపల్లి వెంకటేశ్వర్లు (గుణ)
మాజీ ఉప సర్పంచ్, జమ్ములపాలెం
దూడల తిరుపతిస్వామి
టీడీపీ నాయకులు
వాసేపల్లిపాడు
ముత్తినేని హరిబాబు
మాజీ ఎంపీటీసీ
మర్లపాడు
కాకుమాని శ్రీకాంత్
టీడీసీ నాయకులు
ఎం.నిడమలూరు
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి


జన్మదిన శుభాకాంక్షలు
టీడీపీ అభ్యున్నతికి అనునిత్యం శ్రమిస్తున్న
యంగ్ అండ్ డైనమిక్ లీడర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,
శ్రీ దామచర్ల సత్య గారికి జన్మదిన శుభాకాంక్షలు
వేల్పుల సింగయ్య
షేక్ సంధానిబాషా
సన్నెబోయిన శ్రీనివాసులు
మందలపు గాంధీచౌదరి
చీమకుర్తి కృష్ణ
కూనపరెడ్డి సుబ్బారావు
సుదర్శి ప్రసాదరావు
పులి ప్రసాద్
గిరి చిగురుపాటి
బైరపనేని మోహన్‌రావు
పులివర్తి లక్ష్మీనారాయణ
గుదే వెంకటేశ్వర్లు
గాలి హరిబాబు
వేల్పుల వెంకట్రావు
మించల బ్రహ్మయ్య
నక్కా బ్రహ్మేశ్వరరావు
నర్రా రాంబాబు
మోటుపల్లి వెంకటేశ్వర్లు
షేక్ అబ్దుల్ సుభాన్
షేక్ యస్దాని
షేక్ సనావుల్లా
షేక్ సాజిద్
షేక్ గౌస్
పఠాన్ సల్మాన్‌ఖాన్
కాకా శ్రీనివాసులు
శీలం చంటి
కాకు రాంబాబు
మద్దసాని రమేష్
సన్నెబోయిన శ్రీనివాసులు(దక్షిణం)
సన్నెబోయిన మల్లికార్జున
అంబటి శ్రీను
వర్మ
పోసుగోటి శ్రీను
నాయుడు జనార్ధన్
కొక్కిలిగడ్డ శ్రీనివాసులు
ఓలేటి రవిశంకర్‌రెడ్డి
మేకల నరేష్
కుంచాల ఏడుకొండలు
నరాల సుధాకర్
పల్లెపు రవి
మేడూరి సురేష్
బుర్లా రవీంద్ర
శ్రీ దామచర్ల సత్యనారాయణ(సత్య) గారు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి
డా॥ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి గారు
టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
శాసనసభ్యులు, కొండపి





లబ్ధిదారులకు పట్టాతో పాటు చీర, ఫ్యాంటు కలిగిన గిఫ్టు సంచిని అందిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి (ఇన్‌సెట్లో) తాయిలాలతో వెళుతున్న నగరంలోని మహిళలు

పట్టా.. చీర..ఫ్యాంటు..!

● మొదలైన బాలినేని తాయిలాల పంపిణీ

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : ఒంగోలు నగరంలో పేదలకు పట్టాలు ఇస్తున్నామన్న పేరుతో తాయిలాల పంపిణీకి తెరతీశారు. సోమవారం నగరంలోని పులివెంకటరెడ్డికాలనీలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలతో పాటు చీరలు, ప్యాంటులు, షర్టులు పంపిణీ చేశారు. పనిలో పనిగా మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌పై ఆరోపణలు చేశారు. నేను పంపిణీ చేస్తున్న పట్టాలు దొంగపట్టాలని పదే పదే జనార్దన్ విమర్శిస్తున్నారని, అవి దొంగపట్టాలని నిరూపిస్తే రాజీనామా చేసి వెళ్లిపోతానని అన్నారు. నేను ఒంగోలు నుంచి చివరి సారిగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని, ఈసారికి పట్టాలు, తాయిలాలు తీసుకున్న వారంతా నాపై దయ ఉంచి గెలిపించాలని వేడుకున్నారు. ఇంకా పట్టాలు రాని వారు ఉంటే వారికి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ జశ్వంతరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, గంటా రామానాయుడుతో పాటు కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు ఉన్నారు. అలాగే బలరాం కాలనీ, తిరుపతమ్మగుడి ప్రాంతం, శారదా బాలకుటీర్ సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు మహిళలకు చీరలు, పురుషులకు ప్యాంట్లు, షర్టులు అందజేశారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు (కల్చరల్),మార్చి 4: జిల్లా రంగభూమి కళాకారుల సంఘం, ఆలిండియా కళారంగం, పద్మశ్రీ ఘంటసాల స్వరాంజలి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను వారు సోమవారం సాయంత్రం స్థానిక సీవీఎన్ రీడింగ్ రూములోని రంగభూమి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రంగభూమి అధ్యక్షుడు బేతంశెట్టి హరిబాబు మాట్లాడుతూ స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆలిండియా కళారంగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ చల్లా నాగేశ్వరమ్మ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషి చేస్తున్న మహిళలను సన్మానిస్తామని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అంగలకుర్తి ప్రసాదు, ధేనువకొండ వెంకట సుబ్బయ్య, షేక్ సిద్ధాంబి, వెలనాటి మల్లిఖార్జున రావు, గుర్రం శివ ప్రసాద్, గ్రేస్ కుమారి, ఎస్.వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నీరు విడుదల చేస్తున్న సిబ్బంది

తాగునీటి చెరువులకు రామతీర్థం జలాలు విడుదల

● ఒంగోలుతో పాటు పలుగ్రామాలకు సరఫరా

చీమకుర్తి, మార్చి4: రామతీర్థం జలాశయం నుంచి తాగునీటి చెరువులను నింపే నిమిత్తం సోమవారం జలాలను విడుదల చేశారు. ఒంగోలు ప్రజల దాహార్తిని తీర్చే నిమిత్తం ఒంగోలు బ్రాంచ్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేశారు. ఈనెల 13వతేదీ వరకు రోజుకు 65క్యూసెక్కుల చొప్పున విడుదల చేసి సమ్మర్‌స్టోరేజీ ట్యాంకులను నింపనున్నారు. అదేవిధంగా త్రోవగుంట మేజర్‌కు వంద, కారుమంచి మేజర్‌కు 40 క్యూసెక్కుల చొప్పున నీటిని 13వతేదీ వరకూ విడుదల చేసి ఆ పరిధిలోని గ్రామాల్లో తాగునీటి చెరువులను నింపనున్నారు. ఈ నెల 14వతేదీ నుంచి ఈతముక్కల, కొప్పోలు మేజర్లకు, మిగతా తాగునీటి చెరువులకు నీటిని విడుదల చేయనున్నట్లు ఏఈ పవన్ తెలిపారు. వేసవిలో తాగునీటి ఇబ్బ ద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వైసీపీకి ఓటమి మొదలైంది..

టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల

పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు

కార్యాలయంలో పండుగ వాతావరణం

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 4 : తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, అందుకే అందరి అడుగులు టీడీపీ వైపు వస్తున్నాయని, ఇది శుభ పరిణామమని, వైసీపీకి ఓటమి మొదలైందని, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని 7, 8 డివిజన్లకు చెందిన పలువురు వైసీపీ శ్రేణులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో దామచర్ల సమక్షంలో వారు పార్టీలో చేరారు. కమ్మపాలెంకు చెందిన యన్నాబత్తిన సీతారామయ్య, చావా కృష్ణ, సూదనగుంట వెంకట్రావు ఆధ్వర్యంలో మరో 25 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు దాచర్ల వెంకటరమణయ్య, సంద్రపాటి వర్ష్ వర్త్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ గతంలో టీడీపీలో ఉన్న తాము అనవసరంగా వైసీపీలోకి చేరి తప్పు చేశామన్నారు. తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరడం పుట్టింటికి వచ్చినంత సంతోషంగా ఉందని అన్నారు. రాబోయేఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా, జనార్దన్‌ను ఎమ్మెల్యేగా గెలిపించడమే తమ లక్ష్యమని అన్నారు. అలాగే వైసీపీకి చెందిన నెలకుర్తి శ్రీనివాసరావు (బొట్టు) శ్రీను ఆధ్వర్యంలో మరో 40 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా దామచర్ల వారికి పార్టీ జెండాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అన్నీ వేళలా తాను అందుబాటులో ఉంటానని, తెలుగుదేశం పార్టీ గెలుపే అందరి లక్ష్యమని అన్నారు. దీంతో ఒంగోలులోని గుంటూరు రోడ్‌లోని ఎన్టీఆర్ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. పార్టీలో చేరికలు, విచ్చేస్తున్న కార్యకర్తలతో టీడీపీ గెలుపు సంకేతాలు కొట్టొచ్చినట్టు కనిపించాయి. కార్యక్రమంలో కొఠారి శ్రీనివాసరావు, మంత్రి శ్రీనివాసరావు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, బండారు మదన్, బిర్లా, కాట్రగడ్డ శింగయ్య, కల్లూరి అంజిబాబు, ఉండవల్లి రాము పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన సీతయ్య, బొట్టుశ్రీను తదితరులతో జనార్దన్, నేతలు

కొత్తపట్నం నేతలతో సమావేశం

అంతకు ముందు దామచర్ల కొత్తపట్నం మండలం పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. రాబోయే ఎన్నికల్లో మండలంలో అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి రోజు ప్రజల మధ్య ఉండాలని, ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలన్నారు.

అభివృద్ధిని చూడండి.. ఆదరించండి..

17వ డివిజన్‌లో

దామచర్ల ఇంటింటి ప్రచారం

ఒంగోలు (కార్పొరేషన్) : గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి చూడాలని, వైసీపీ వచ్చాక పడిన ఇబ్బందులు గుర్తు చేసుకుని రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ ప్రజలను కోరారు. సోమవారం నగరంలోని 17వ డివిజన్ రామనగర్‌లో బాబూ షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దామచర్ల ప్రజలతో మాట్లాడి, తెలుగుదేశం పార్టీ గతంలో చేసిన అభివృద్ధిని వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నీ వర్గాలపై ఆర్థిక భారాలు మోపిందన్నారు. ధరల పెంపు, చెత్తపై పన్నులు వేయడంతోపాటు సామాన్యులు సంతోషంగా జీవించలేని పరిస్థితి ఉందన్నారు. అన్ని విధాలుగా నష్టపోయిన రాష్ట్రానికి మంచిరోజులు రావాలంటే తెలుగుదేశం పార్టీ గెలుపుతోనే సాధ్యమని, అనుభవజ్ఞుడైన చంద్రబాబును సీఎంగా చేయాలని, ఒంగోలు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే అవకాశం తనకు కల్పించాలని దామచర్ల కోరారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజల నుంచి దామచర్లకు ఘన స్వాగతం లభించింది. అనంతరం పలువురు తెలుగుదేశం పార్టీలో చేరగా, దామచర్ల వారికి పార్టీజెండాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, బండారు మదన్, టీవీ శ్రీరామ్మూర్తి, రాచగర్ల వెంకట్రావు, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, సన్నిబోయిన జాలయ్య, అన్నం అంజమ్మ, బడే ఆదిత్య, అనీల్, పవన్, యశ్వంత్, కుట్టుబోయిన మహేంద్ర, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న విజయ్‌కుమార్

బాబుతోనే అభివృద్ధి, సంక్షేమం

చీమకుర్తి, మార్చి4: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు విజన్‌తో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా రూపుదిద్దుకుంటుందని నియోజకవర్గ ఇన్‌చార్జి,మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎంఆర్‌వో ఆఫీస్‌రోడ్, పిడతలపూడి రోడ్ ప్రాంతాల్లో బాబు ష్యూరిటి - భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్‌కుమార్ ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రబాబు సీఎం అయితే అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, కౌన్సిలర్లు గోరంట్ల అంజలి, గొల్లపూడి రమాదేవి, నాయకులు కంకణంపాటి బుజ్జిబాబు, కట్టా రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, ఉన్నం సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య, జనసేన నాయకులు పల్లపు శివప్రసాద్, తాతినేని శ్రీరాం, దరిమడుగు నాగరాజు పాల్గొన్నారు.

ప్రలోభాలపై ఎన్నికల సంఘం స్పందించాలి

వలంటీర్లను వైసీపీ లోబరుచుకుంటుంది

యువత ఓటింగ్‌లో చురుగ్గా పాల్గొనాలి

సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి లక్ష్మణ రెడ్డి



మాట్లాడుతున్న వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి

ఒంగోలు (కల్చరల్),మార్చి 4:రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలలో వలంటీర్లను ఉపయోగించకూడదని కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు తుంగలోతొక్కి వారిని తమ ఏజెంట్లుగా ఉపయోగించుకుని లబ్ధిపొందాలని చూస్తున్నారని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక రంగా భవన్‌లో 'ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం' అనే అంశంపై జరిగిన కళాజాత కార్యక్రమంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో వలంటీర్లను లోబరుచుకోవటానికి ప్రత్యేక కానుకలు, పారితోషికాలు, చీరలు వంటివి ఎరచూపి రానున్న ఎన్నికల్లో ఓటర్లతో దగ్గరుండి ఓటు వేయించే బాధ్యతను వైసీపీ నాయకులు అప్పజెప్తున్నారన్నారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం మౌనంగా ఉండటం తగదని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నాయకులు గతంలో తిరుపతి ఉప ఎన్నికల్లో దొంగోట్ల బాగోతాన్ని ఎలా నడిపారో అదేవిధంగా రానున్న ఎన్నికల్లో మరిన్ని నియోజకవర్గాల్లో ఆ పంథాను అవలంబించాలని చూస్తున్నారన్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్‌లో యువతది కీలకపాత్ర అని, ఓటు హక్కు ఉన్న ప్రతి యువతీ యువకుడు ఓటును సుపరిపాలన, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే నేతలను ఎన్నుకునేందుకు ఉపయోగించాలని లక్ష్మణ రెడ్డి కోరారు. ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ మాగులూరి నాగేశ్వర రావు మాట్లాడుతూ ఓటరు ప్రలోభాలకు లోను కాకుండా తమ భవిష్యత్ గురించి ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా కిసాన్ సంస్థ అధ్యక్షులు ఆళ్ల వెంకటేశ్వర రావు, ఒంగోలు పట్టణ అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కొల్లా మధుబాబు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సుంకర సాయిబాబు తదితరులు ప్రసంగించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కాగా రంగం ప్రజా సాంస్కృతిక వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆర్.రాజేష్ నేతృత్వంలోని కళాజాత బృందం ప్రదర్శించిన ఆటపాటలు స్ఫూర్తిదాయకంగా కొనసాగాయి. స్థానిక ప్రజా గాయకుడు నూకతోటి శరత్ రాష్ట్ర కళాబందంతో కలిసి గీతాలు ఆలపించారు.

స్పందన అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలి



స్పందనలో ఈదుమూడి పంచాయతీ కార్యదర్శి అక్రమాలపై జేసీకి ఫిర్యాదు చేస్తున్న ఆగ్రామ సర్పంచ్ బోలే లక్ష్మి

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : స్పందనలో వచ్చిన ప్రతి అర్జీకి అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో సోమవారం డయల్ యువర్ కలెక్టర్ అనంతరం జరిగిన స్పందనలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పలు రకాల సమస్యలను జేసీకి విన్నవించారు. ఒకే సమస్యపై ప్రజలను కార్యాలయాల చుట్టూ పదే పదే తిప్పుకోకుండా ఆయా అర్జీలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను ఉన్నత స్థాయి అధికారులకు పంపాలన్నారు. అర్జీలను పరిష్కరించడంలో ఉన్నత ప్రమాణాలను పాటించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలపై అధికారుల వద్దకు వెళ్తే కచ్చితంగా పరిష్కారం అవుతుందనే నమ్మకం అర్జీదారుల్లో కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, లోకేశ్వరరావు, వరకుమార్‌తో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

కార్యదర్శిపై స్పందనలో సర్పంచ్ ఫిర్యాదు

నాగులుప్పలపాడు, మార్చి 4: అవినీతికి పాల్పడిన ఈదుమూడి పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రామ సర్పంచ్ సోమవారం ఒంగోలులో జరిగిన స్పందన లో జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశా రు. ఈదుమూడి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన వి. బెన్హర్ ఇంటిపన్నులు వసూలులో అవినీతికి పాల్పడ్డారని సర్పంచ్ బోలే లక్ష్మి ఫిర్యాదు చేశారు. అలాగే గ్రామాభివృద్ధికి సహకరించడంలేదని అందులో పేర్కొన్నారు. గతనెల 13 న కార్యదర్శి బెనహర్‌ను బదిలీ చేశారని, కానీ ఆయన పంచాయతీ రికార్డులను కొత్త కార్యదర్శికి అప్పగించకుండా రికార్డు రూమ్‌కు తాళాలు వేసుకొని వెళ్లాడని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే ఈదుమూడి గ్రామపంచాయతీ కార్యదర్శి బెన్హర్‌ను బదిలీ చేసిన 15 రోజుల్లోనే తిరిగి ఆ గ్రామంలోనే నియమించడంపై సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బెజవాడ రాము, మండల అధ్యక్షులు పల్లెర్ల వెంకారెడ్డి జేసీకి ఫిర్యాదు చేశారు.

ఎస్పీ స్పందనకు71 ఫిర్యాదులు

ఒంగోలుక్రైం, మార్చి4: సైబరు కేటుగాళ్లతో జాగ్రత్త....సుమా.... లక్షల రూపాయలు లాటరీ వచ్చిందని జేబులు ఖాళీచేస్తున్నారు. కేటుగాళ్ళ నుంచి వచ్చే మెసెజ్‌లకు అప్రమత్తంగా లేకుంటే ఇళ్ళు గుల్ల చేస్తున్నారు. కనిగిరి మండలానికి చెందిన ఓ యువకుడు మోసపోయిన వైనం చూస్తే విస్తుగొలుపుతోంది. సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీశ్రీధర్‌రావు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో బాధితులు తమ గోడు వినిపించారు. కనిగిరి మండలానికి చెందిన ఓ యువకుడికి ఫోన్లో ఓ మెసెజ్ వచ్చింది.మీరు ఫ్లిప్‌కార్టు లక్కీ డ్రాలో రూ.15,00,000లు గెలుచుకున్నారని నమ్మించారు. ఆ నగదు మీ ఖాతాలో జమ కావాలంటే మీరు గెలుచుకున్న మొత్తంలో ఒక శాతం కంపెనీకి ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరారు. అందుకు సంబంధించి రూ. 15 వేలు నగదు బదిలీ చేయించుకున్నారు. అనంతరం మీకు నగదు మొత్తం జమ ఆయ్యాయి అని ఖాతాలో నగదు చూపించారు. అయితే ఆ నగదు డ్రా చేసుకోవాలంటే ఐటీ రిటర్న్ కింద రూ. 32,000 లు చెల్లించాలని చెప్పి ఆ నగదును కంపెనీ ఖాతాలో జమ చేయించుకున్నారు. తిరిగి జీఎస్టీ రూ. 60 వేలు చెల్లించాలని లేకుంటే మీకు నగదు డ్రాకాదంటు కంపెనీ ప్రతినిధుల పేరుతో బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో యువకుడు మోసపోయినట్లు గుర్తించి ఎస్పీ స్పందనలో ఫిర్యాదు చేశాడు.

ఉద్యోగం ఇప్పిస్తానని మరో మోసం

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని దొనకొండ మండలానికి చెందిన ఓ యువకుడిని పల్నాడు జిల్లా ఈపూరు మండలానికి చెందిన చింత సతీష్ మోసం చేశాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం పేరుతో ఆ యువకుని వద్ద రూ. 4.5 లక్షలు దశలవారీగా తీసుకొని తిరిగి ఇవ్వకుండా,ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని మరో ఫిర్యాదు అందింది. ఇలా జిల్లా నలుమూలల నుంచి 71 మంది తమ ఫిర్యాదులను ఎస్పీ స్పందనలో అందజేశారు.

కాపు నేతలను కలిసిన రాఘవరెడ్డి

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 4: ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి నగరంలోని బండ్లమిట్టకు చెందిన పలువురు వైసీపీ కాపు నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఆపార్టీ నాయకుడు శింగరాజు రాంబాబును ఆయన ఇంట్లో కలిసి ఎన్నికల్లో సహకరించాలని కోరారు. ఇంకా ఊసా మధుబాబు, ఆశీర్వాదం తదితరులను ఆయన కలిసారు.

ఈవీఎంపై అవగాహన

సంతనూతలపాడు, మార్చి 4: రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈవీఎంల పనితీరుపై అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని నియోజకవర్గ ఈఆర్‌వో వరకుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎండ్లూరు డొంకవద్ద నున్న ట్రిపుల్‌ఐటీ కళాశాలలో అధికారులకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ సిబ్బంది, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



అవీ..ఇవీ..

రసరమ్యంగా సంగీత విభావరి



గానం చేస్తున్న రామకోటేశ్వర రావు

ఒంగోలు (కల్చరల్),మార్చి 4:ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసులు చంద్రపాటి రామకోటేశ్వరరావు గళంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన శాస్త్రీయ సంగీత విభావరి రసరమ్యంగా కొనసాగింది. స్థానిక కేశవస్వామిపేట శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థాన ప్రాంగణంలో పద్మశ్రీ ఘంటసాల, యస్వీఆర్ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు త్యాగరాజ స్వామి కృతులు, అన్నమాచార్య కీర్తనలను రామకోటేశ్వర రావు ఆలపించి ప్రేక్షకుల కరతాళధ్వనులందుకున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరి వేంకట శ్రీనివాసులు వ్యాఖ్యానంతో కొనసాగిన కార్యక్రమానికి సీనియర్ గాయకులు అప్పిశెట్టి రత్తయ్య నిర్వాహకులుగా వ్యవహరించగా, తబలాపై పురాణం మురళీకృష్ణ, వయోలిన్‌పై చావలి శ్రీనివాస్‌లు వాద్య సహకారాన్ని అందజేశారు. అనంతరం దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.రజనీకుమారి, పాలకమండలి ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



వలేటివారిపాలెంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

ఒంగోలు(రూరల్) మార్చి 4: మండలంలోని వలేటివారి పాలెం గ్రామంలోని శ్రీకోదండరామస్వామివారి దేవాలయంలో సోమవారం శ్రీసీతారాముల కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. పదిరోజుల నుంచి జరుగుతున్న వాల్మీకి సంపూర్ణ రామాయణ ప్రవచనం సోమవారంతో ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరి వెంకట శ్రీనివాసులు మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్టరక్షణ కోసం అవతరించిన రామావతారం రావణాసురుడి వధతో ముగుస్తుందన్నారు. రామాయణంలోని బాలకాండ, అయోధ్యకాండ, అరణ్యకాండ, కిష్కంధకాండ, సుందరకాండ, యుద్ధకాండలలోని ప్రముఖమైన ఘట్టాలను వివరించినట్లు తెలిపారు. ఈసంపూర్ణ రామాణ ప్రవచన కార్యక్రమాలు ముగింపు సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని గ్రామస్థులు నిర్వహించారు. ఈకల్యాణాన్ని అర్చకులు నారాయణం కల్యాణ చక్రవర్తి, నారాయణం వేణుగోపాల్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచకులు పొన్నూరి వెంకట శ్రీనివాసులును గ్రామస్థులు ఘనంగా సన్మానించి అభినందించారు. కల్యాణం కార్యక్రమం అనంతరం దేవాలయం దగ్గర అన్నదానం నిర్వహించారు

జయహో బీసీ సభకు తరలిరావాలి

సంతనూతలపాడు, మార్చి 4: గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా ఈనెల 5న జరిగే టీడీపీ జయహో బీసీ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బీఎన్‌విజయ్‌కుమార్ కోరారు. సోమవారం ఒంగోలులోని తన కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షులతో, మండలసెక్రటరీలతో బీసీ సెల్ నాయకులతో ఆయన మాట్లాడుతూ జయహో బీసీ సభకు పెద్ద సంఖ్యలో టీడీపీ శ్రేణులు హాజరైయ్యేలా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసులు, రాష్ట్ర సెక్రటరి అడకా స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గొట్టిపాటి రాఘవరావు, తేళ్ల మనోజ్, వేల్పుల శ్రీనివాసరావు, ఏ.శేషయ్య రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 1,554 మంది గైర్హాజరు

ఒంగోలు(విద్య), మార్చి 4 : జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన జూనియర్ ఇంటర్ ఇంగ్లీషు పరీక్షకు 1554 మంది గైర్హాజరయ్యారు. 23,731 మంది గాను 22,177 మంది పరీక్షకు హాజరయ్యారు. జనరల్ విద్యార్థులు 21,029 మందికి గాను 19,902 మంది హాజరు కాగా 1127 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 2,702 మందికి 2,273 మంది హాజరు కాగా 427 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐవో, డీఈసీ, డీఐఈసీ స్క్వాడ్ అధికారులు 53 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికారప్రతినిధిగా బొడ్డపాటి



బొడ్డపాటి శ్రీనివాసరావు

సంతనూతలపాడు, మార్చి 4: విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికారప్రతినిధిగా మండల పరిధిలోని గుమ్మళంపాడుకు చెందిన బొడ్డపాటి శ్రీనివాసరావును టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు ఈపదవి వచ్చేందుకు కృషిచేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఏలూరి సాంబశివరావు, బీఎన్ విజయ్‌కుమార్, మద్దినేని హరిబాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

టెట్‌కు 101 మంది గైర్హాజరు

ఒంగోలు(విద్య), మార్చి 4 : జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో సోమవారం జరిగిన ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్షకు 101 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ కే శివకుమార్ తెలిపారు. ఉదయం సెషన్‌కు 530 మంది హాజరు కావాల్సి ఉండగా 61 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌కు 299 మందిగాను 40 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆయన తెలిపారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న దాతలు

ఒంగోలు (కల్చరల్),మార్చి 4:స్థానిక కమ్మపాలెం అప్పాయిగుంట దగ్గర ఉన్న ఆశయం వృద్ధాలయంలో సోమవారం దాతలు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. తాళ్లూరు మండలం రజానగరంకు చెందిన వై.నాగరాజు, సుకుమారి దంపతులు తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా వృద్ధాలయంలోని వృద్ధులకు పలు రకాల పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకను ఆర్భాటాలకు ఖర్చు చేయకుండా సేవా కార్యక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వృద్ధాలయం నిర్వాహకురాలు లీలారాణి మాట్లాడుతూ తమ వృద్ధాలయంలో సేవా కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, వృద్ధాలయ నిర్వహణకు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు.

ఒంగోలు 1లో పొగాకు కిలో ధర రూ. 230

సంతనూతలపాడు, మార్చి 4: మండలంలోని పేర్నమిట్ట సమీపంలోని ఒంగోలు-1వ పొగాకు వేలం కేంద్రంలో సోమవారం పొగాకు కిలో ధర రూ.230 పలికింది. వేలంకు చిలంకూరు నుంచి 213 బేళ్లు రాగా 195 బేళ్లు విక్రయం జరగ్గా 18బేళ్లు తిరస్కరణకు గురైనట్లు ఆక్షన్ సూపరింటెండెంట్ రవికాంత్ తెలిపారు. గరిష్ఠ ధర కేజీ రూ.230లు పలకగా, కనిష్ఠ ధర రూ.200లు సరాసరి ధర రూ.229.82 వచ్చినట్లు తెలిపారు. వేలంలో 14 కంపెనీల ప్రతినిధులు, రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

7న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వతేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జరుగుతుందని జడ్పీ సీఈఓ జాలిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తామన్నారు.


బాబుష్యూరిటీ పత్రాలు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

అవినీతి మినహా అభివృద్ధి ఏదీ..?

- వైసీపీ నేతల అక్రమాలను ప్రశ్నించిన ఎరిక్షన్‌బాబు
- బీరినేనిపల్లెలో బాబుష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

పుల్లలచెరువు, మార్చి 4: వైసీపీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో అవినీతి మినహా అభివృద్ధి ఎక్కడ లేదని టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి ఎరిక్షన్‌బాబు అన్నారు. మండలంలోని బీరినేనిపల్లెలో సోమవారం 'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సీసీరోడ్లు, డ్రేనేజీలు లేక గ్రామంలోని మురుగు రోడ్లపైకి వస్తోందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాసు సిలిండర్లు, నెలకు 18 నుంచి 60 ఏళ్ళ లోపు మహిళకు 1500 ఆర్థిక సహాయం, రైతులకు ఏడాదికి 20 వేలు సహాయం, నిరుద్యోగులకు నెలకు 3 వేల భృతి అందజేస్తారని అన్నారు. వైసీపీ నేతల అక్రమాలకు వడ్డీతో సహ బదులు చెబుతామన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, నాయకులు కాకర్ల కోటయ్య, గజ్వేల్లి భాస్కర్, వెంకటేశ్వర్లు, అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన

గిద్దలూరు టౌన్ : టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలపై స్థానిక టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు అవగాహన కల్పించారు. నియోజకవర్గంలో వారం రోజులుగా టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పట్టణ, గ్రామాలలో ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తున్నారు. గత టీడీపీ హయాంలో ఎమ్మెల్యేగా అశోక్‌రెడ్డి చేసిన సేవలను వివరించారు. సోమవారం గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజారులో ఆ పార్టీ నాయకులు పాలుగుళ్ల చిన్నశ్రీనివాసరెడ్డి, పాముల వెంకటరమణయాదవ్, చింతలపూడి బాలరాజు, గోపాల్‌రెడ్డి, కొండపేట శ్రీను, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్ళి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. వీరంతా కొండపేట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడికోట పంచాయతీ పరమేశ్వర్‌నగర్‌లో టీడీపీ మండలపార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, బోధనబోయిన గోపాలక్రిష్ణ, శేషగిరి, రామసుబ్బారెడ్డి గ్రామాల్లో పర్యటించి సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. పట్టణంలోని 12వ వార్డులో పట్టణ పార్టీ అధ్యక్షులు షహన్నావలి, ఎండి, తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 3వ వార్డులోని ఎంబీఎంపాలెంలో నాయకులు దుత్తా బాలీశ్వరయ్య, బాషా, పందిళ్ళపల్లి శ్రీనివాసులు ప్రచారం చేశారు.

పెద్ద దోర్నాల : టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలుజేస్తామని టీఎస్‌ఈయూసీ ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య అన్నారు. మండలంలోని కటకానిపల్లె గ్రామంలో ఆయన ప్రజలను కలిసి సోమవారం టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు పంపిణీ, కుటుంబంలో ఎంత మంది ఆడబిడ్డలున్నా ప్రతి ఒక్కరికి నెలకు రూ.1500లు, ఏటా రూ.15,000లు ఆర్థిక తోడ్పాటు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు మంజూరుతో పాటు యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పించనున్నట్లు చెప్పారు. రైతులకు ఏటా పెట్టుబడి సాయం కింద ఏటా రూ.20వేలు, ఇంటింటికీ నీటి కొళాయి ఏర్పాటు, బీసీలకు రక్షణచట్టం అమలు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధికి గూడూరి ఎరిక్షన్‌బాబు కృషి చేస్తారని సైకిలు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రావెళ్ల సత్యనారాయణ, యోగి నారాయణ, ఏడుకొండలు, నాగరాజు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

కొమరోలు : రాష్ట్ర అభివృద్ధి టీడీపీ అధినేత నారా చంద్రబాబుతోనే సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నల్లగుంట్ల, మిట్టమీదిపల్లిలో సామవారం 'బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసపాలనను సాగనంపే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు మంచిచేసేవారిని ఎన్నుకోవాలన్నారు. స్థానికుడైన అశోక్‌రెడ్డిని గెలిపించుకుని మన సమస్యలు మనమే పరిష్కరించుకుందామన్నారు. అశోక్‌రెడ్డి హయాంలో గ్రామంలో చేసుకున్న అభివృద్ధిని చూపి మళ్లీ అశోక్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాజీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి, జిల్లా రైతు కార్యదర్శి బిజ్జం రవింద్రారెడ్డి, సీనియర్ నాయకులు బిజ్జం వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి నాయకులు కాంట్రాక్టర్ క్రిష్ణమోహన్‌రెడ్డి, జ్యోతిరెడ్డి, గురవయ్య, లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.


గిద్దలూరులో సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేతలు

కంభం, అర్ధవీడుల్లో ప్రచారం

కంభం : పశ్చిమ ప్రకాశంలో పూర్తిగా వెనుకబడిన అర్ధవీడు మండలంలో అశోక్‌రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందని, టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శులు బండ్లమూడి ఆంజనేయులు, కొనతం రంగారెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం అర్ధవీడు మండలం దొనకొండ పంచాయతీ పరిధిలోని వీరభద్రాపురం గ్రామంలో ఇంటింటికి పర్యటించి అశోక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. వీరభద్రాపురం వెళ్లేదారిలో వంతెన నిర్మాణానికి అశోక్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.1.50 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కంభంలో కూడా మండలపార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో చిన్ననల్లకాల్వలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీని గెలిపిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో 50 కుటుంబాల చేరిక

పొదిలి : మండలంలోని మూగచింతల గ్రామంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి కందుల నారాయణరెడ్డి సమక్షంలో ఆదివారం రాత్రి టీడీపీలో చేరాయి. వారికి ఆయన టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. గ్రామంలోని గుమ్మళ్ల సుబ్బారావు, కిలారి శ్రీనివాసులు, బత్తినేని హరిబాబు, గజ్జా ఏలియల ఆధ్వర్యంలో టీడీపీలో చేరికలు కొనసాగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో వైసీపీకి మద్దతు తెలిపినా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. ఏదో చేస్తామని మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆరోపించారు. అదే విధంగా మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల వెన్నంటే ఉన్నారన్న నమ్మకంతో టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ముందు చూపుతో పాలన సాగించే వ్యక్తి చంద్రబాబునాయుడని వారు కొనియాడారు. అనంతరం కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మీరంతా టీడీపీ కుటుంబంలో ఒకరిగా ఉంటారని ఏ అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. టీడీపీలో చేరిన వారిలో వేల్పుల ఏసేబు, బండారు పెదసుబ్బయ్య, వేల్పుల లేవి, అన్నవరపు ఆంజనేయులు, గజ్జా దేవయ్య, నల్లబోతుల నాగేశ్వరరావు, సుబ్బారావు, శ్రీను, చెంచురామయ్య, పుల్లయ్య, కోలా శేఖర్, తిరగాబత్తిన చిరంజీవి, శాంతిరాజు, జనుమాల శివ, బండారు కృష్ణయ్య, కోలా రామాంజనేయులు, చిరంజీవి, కళ్ళు రాజశేఖర్, వేల్పుల జక్కరయ్య, షడ్రక్, కొర్రపాటి సుబ్బారావు, కొర్రపాటి చిన్న, వంగపాటి గురవయ్య, యోగేశ్వరరావు, మోగయ్య, తిరగాబత్తిన శ్రీను, జనుమాల ప్రసాద్, వేమ శ్రీను, వేమ నానయ్య, వేల్పుల బాజీబాబు తదితరులున్నారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోపై అవగాహన కల్పించారు.

టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బేస్తవారపేట : రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పూనూరు భూపాల్‌రెడ్డి అన్నారు. టీడీపీ అధికారంలో ఉంటే రైతులకు రాయితీపై ఎరువులు వ్యవసాయ ఉపకరణాలు అందుతాయన్నారు. సోమవారం మండలంలోని కోనపల్లె లోయలోని పలుగ్రామాలను సందర్శించి టీడీపీ గ్యారెంటీ బాండ్లును పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ టీడీపీ గెలుపుకోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




చిన్న నల్లకాలువలో టీడీపీ నేతల ఇంటింటి ప్రచారం, పొదిలిలో టీడీపీలో చేరిన కార్యకర్తలు, కొమరోలులో మేనిఫెస్టో పత్రాలు అందజేస్తున్న నాయకులు

మోటార్ సైకిల్‌ను ఢీకొన్న కారు

- వ్యక్తికి గాయాలు

కొమరోలు, మార్చి4: ఆగివున్న మోటర్ సైకిల్‌ను ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని ఆలసందలపల్లి క్రాస్ రోడ్డులోని జాతీయ రహదారిలో సోమవారం రాత్రి చోటుచేసుకొంది. అందిన వివరాల మేరకు.., మండలంలోని అలసందులపల్లి గ్రామానికి చెందిన కోలా నాగభూషణం గిద్దలూరు నుంచి మోటర్ సైకిల్‌పై వచ్చి అలసందులపల్లి క్రాస్ రోడ్డులో రోడ్డు కింద అగి ఫోన్‌లో మాట్లాడుతున్నారు. అదే క్రమంలో ఎదురుగా తాటిచర్ల మోటు నుంచి గిద్దలూరుకు కారు వెళుతోంది. ఆగివున్న మోటర్ సైకిల్‌ను ఢీకొట్టింది ఈ ఘటనలో మోటర్ సైకిల్‌పై ఉన్న నాగభూషణం తలకు బలమైనగాయాలు అయ్యాయి. వెంటనే ఆయన్ను స్థానికులు గిద్దలూరు వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలించారు.

మద్యం సీసాల స్వాధీనం

బేస్తవారపేట,మార్చి4: బేస్తవారపేట మండలంలోని గంటాపురం గ్రామంలో ఒకు వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో సోమవారం గ్రామానికి వేళ్ళి పరిశీలించగా అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి నుండి 52 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.నరశింహారావు తెలిపారు.


స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

పలు దుకాణాల్లో అధికారుల తనిఖీలు

పొదిలి, మర్చి 4 : పట్టణంలోని పలుదుకాణాల్లో తూనికలు, కొలతలశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పొదిలి పెదబస్టాండ్, చిన్నబస్టాండ్ తదితర ప్రాంతాల్లో క్లాత్ మర్చంట్, ఫ్యాన్సీ, తోపుడుబండ్లులపై దాడులు నిర్వహించారు. దాడుల కలకలంతో మిగిలిన దుకాణాలు కూడా మూసేశారరు. ఎప్పుడో ఒక్కసారి దాడులు నిర్వహించడం ఆసమయంలో సమాచారం తెలుసుకొని దుకాణాలు మూసివేయడం పరిపాటిగా మారింది. పలు దుకాణాల్లో వస్తువు తయారీదారు వివరాలు, ఎంఆర్‌పీ లేకపోవడం, హోల్‌సేల్‌షాప్‌లో ఫినాయిల్ బాటిళ్లపై వివరాలు లేకపోవడంతో కేసు నమోదు చేశారు. మొత్తం నాలుగుషాపులు తనిఖీ చేసి రెండు షాపులపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ షేక్ మొహీసీన్ తెలిపారు.

హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలి


మాట్లాడుతున్న పాస్టర్లు

మార్కాపురం రూరల్, మార్చి 4: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఏబీఎం ఆస్తులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అధికారులు అమలు చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద పాస్టర్లు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ హైకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూ అధికారులను ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. గతంలో సబ్ కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించుకున్నప్పుడు ఒక వారంలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.. అయితే నేటికీ ఆ సమస్య అలాగే ఉందని ఆక్రమణదారులపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో బాప్టిస్ట్ ఫెలోషిప్ డైరెక్టర్ దేవానందం, పాస్టర్లు అబ్రహం, ఐజాక్, లక్ష్మయ్య, కోటయ్య ఆదాం, రాజేష్, పాస్టర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 4: మరికొద్ది రోజుల్లో ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో మార్కాపురం పట్టణంలో హడావుడిగా అభివృద్ధి కార్యక్రమాలు మొదలయ్యాయి. 9వ వార్డులోని చెరువు సప్లై ఛానల్‌పై రూ.30లక్షలతో నిర్మించనున్న నూతన వంతెన నిర్మాణానికి నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జ్, గిద్దలూరి ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. 19వ వార్డులో రూ.10లక్షలు, 22వ వార్డులో రూ.10 లక్షలతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బాలమురళీకృష్ణ, కౌన్సిలర్లు సిరాజ్‌బేగ్, డా.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో భగ్గుమన్న విభేదాలు

- ముగ్గురు వార్డు సభ్యుల రాజీనామా
- ఎంపీపీ భర్త తీరుపై వ్యతిరేకత

తర్లుపాడు, మార్చి 4: తర్లుపాడు పంచాయతీలో ముగ్గురు వార్డు సభ్యులు రాజీనామా చేశారు. సోమవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో చంద్రశేఖర్‌కు సమర్పించారు. రెండు వార్డు సభ్యురాలు షేక్ ఫాతిమా, 8వ వార్డుసభ్యుడు బొప్పరాజు కొండయ్య, 9వ వార్డు సభ్యుడు ఏరువ నారాయణమ్మలు తమ రాజీనామా పత్రాలను ఫార్మెట్ ప్రకారం ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి స్వయంగా ఎంపీడీఓ చంద్రశేఖర్‌కు అందజేశారు. వీరి ముగ్గురూ కూడా వైసీపీలో కీలకంగా ఉన్నారు. వైసీపీలో తమకే సంక్షేమ పథకాల్లో అన్యాయం జరిగితే ఇంకా మా వార్డు ప్రజలకు ఎలా న్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2వ వార్డు మెంబర్ షేక్ ఫాతిమా మాట్లాడుతూ తమకు ఉండేందుకు గూడు కూడాలేదన్నారు. ఇంటి స్థలం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యారున్నారు. విధి లేని పరిస్థితిలో అద్దె ఇంట్లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తనకే సంక్షేమ పథకాలు అందకుంటే తమ వార్డులోని ప్రజలకు ఇంకేమి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రశ్నించారు.


రాజీనామాలు సమర్పిస్తున్న వార్డు సభ్యులు

అన్నా రాంబాబుకు ఎదురీత

నాయకుల రాజీనామా మార్కాపురం నియోజకవర్గంలో వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబుకు ఎదురీత కానున్నది. తర్లుపాడు ఎంపీపీ భర్త సూరెడ్డి రామసుబ్బారెడ్డిపై గణేష్ రెడ్డి యూత్ వర్గం తీవ్ర విరుచుకుపడుతోంది. పార్టీని నమ్ముకుని ఏళ్లగా సేవ చేస్తున్నవారికి మొండి చేయి చూపుతున్నారని, అనర్హులకు, ధనికులకు ఇష్టారాజ్యంగా ఎంపీపీ భర్త రామసుబ్బారెడ్డి సంక్షేమ పథకాలు కట్టబెడుతున్నారని గణేష్‌రెడ్డి యూత్ వర్గం ఆరోపిస్తోంది. ఎంపీపీ భర్త చేసిన అవినీతి అక్రమాలను స్వయంగా 50 మంది యూత్ సభ్యులు అన్నా రాంబాబుకు ఫిర్యాదు చేశారు. ఎంపీపీ భర్త సుబ్బారెడ్డికి ప్రాధాన్యత ఇస్తే తాము పార్టీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని అన్నా రాంబాబు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అన్నా రాంబాబు ఇరువురిని ఎలా కలపాలని యత్నించారు. పార్టీ గెలుపు కోసం కృషి చేస్తే ఎవరి ప్రాధాన్యత వారికి ఇస్తానని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ, రామసుబ్బారెడ్డికి వ్యతిరేకంగా ఒకేసారి ముగ్గురు వార్డు సభ్యులు రాజీనామా చేశారు. దీంతో ఈ విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. మరికొంత మంది వార్డు సభ్యులు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని వైసీపీలోనే చర్చ నడుస్తోంది.

ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వినతి

మార్కాపురం రూరల్, మార్చి 4: ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మండలంలోని రాయవరం గ్రామస్థులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాధితుల తరఫున నాయకుడు గాలి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరకాలంగా రాయవరంలో గ్రామస్థులు 160 మంది ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న వారికి న్యాయం చేయడం లేదన్నారు. సబ్ కలెక్టర్ రాహుల్ మీనా గతంలో అప్పుడు విధులలో ఉన్న తహశీల్దార్ మంజునాథరెడ్డికి రాయవరం గ్రామ ఇలాకాలోని 382 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ స్థలాన్ని ఇళ్లలేని అర్హుల కు పేదలకు ఇవ్వాలని ఆదేశించాడన్నారు. అయి తే తహశీల్దార్ బదిలీపై వెళ్లడంతో ఆ సమస్య ప్రస్తుతం ఉన్న తహశీ ల్దార్ రవికుమార్ ఉందని, పరిష్కరించాలని కోరారు. స్పందించి తహశీల్దార్ మాట్లాడు తూ అర్హులైన ఇళ్ల లేని వారిని గుర్తించి ప్రభుత్వాన్ని నిబంధనల ప్రకారం ఇంటి స్థలాన్ని మంజూరు చేస్తామన్నారు.


తహసీల్దార్‌కు సమస్యను వివరిస్తున్న గ్రామస్థులు

త్రిసూలేశ్వర అలంకారంలో నిర్మామహేశ్వరుడు

పొదిలి, మార్చి 4 : పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం రాత్రి స్వామివారు అశ్వవాహనంపై త్రిసూలేశ్వర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాలను దేవాలయ సాంప్రదాయంగా మేళతాలాలతో దేవాలయానికి ఆహ్వానించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టణంలో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు. తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. మంగళవారం స్వామివారు శేషవాహనంపై అర్ధనారీశ్వర అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



వసతిగృహంలో సమస్యల తిష్ఠ

- మందుబాబులకు అడ్డాగా వసతిగృహ ప్రాంగణం
- ప్రహరీ వెంబడే మద్యం సీసాల నిల్వ

మార్కాపురం రూరల్, మార్చి 4 : మండలంలోని గజ్జలకొండ గ్రామంలోని ప్రభుత్వ బాలుర వసతిగృహంలో సమస్యలు తిష్టవేశాయి. అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారినా.., అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.

గజ్జలకొండలోని బాలుర వసతిగృహంలో మొత్తం 97 మంది బాలురు ఉంటున్నారు. ఈ హాస్టల్ భవన నిర్మాణం కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం భవనం పూర్తిగా శిథిలా వస్థకు చేరింది. వసతిగృహం చుట్టూ ప్రహరీలు కూడా సక్రమంగా లేకపోవడంతో మందుబాబులు ఓపెన్‌బారుగా ఇక్కడి మైదానాన్ని వినియోగిస్తున్నారు. విషసర్పాలు సైతం వసతిగృహంలోనికి వస్తున్నాయి. వంటగది అధ్వాన స్థితిలో, అపరిశుభ్రంగా ఉంది. విద్యార్థులు నివసించే గదుల తలుపులకు కనీసం గడియలు కిటికీలు సైతం లేవు. వసతిగృహం పరిసర ప్రాంతాలలో మద్యం తాగి పడేసిన బీరు మద్యం సీసాలు పెద్ద ఎత్తున నిల్వ ఉన్నాయి. ఈ సీసపాల నిల్వ గోడౌన్‌గా ఎస్సీ హాస్టల్‌ను మార్చేశారు. వసతిగృహం ముందే మద్యం దుకాణం ఉండడంతో చదువుకు ఆటంకం కలుగుతోందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులు దృష్టి పెట్టి విచారణ చేసి సంక్షేమ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వసతిగృహం సమీపంలోని మద్యం దుకాణం ఉండడంపై ఎక్సైజ్‌శాఖ సీఐ శ్రీనివాసరావు స్పందిస్తూ ఈ అంశం బేవరేజ్ పరిధిలో ఉందన్నారు.


గజ్జలకొండలోని ప్రభుత్వ బాలుర వసతిగృహం


ప్రహరిగోడ వెంబడి నిల్వ ఉంచి మద్యం ఖాళీసీసాలు, పెచ్చులూడిన శ్లాబు

అవీ..ఇవీ..

నిరుద్యోగులకు ఉపాధి అవకాశం

ఎర్రగొండపాలెం, మార్చి 4 : నిరుద్యోగ యువతి, యువకులు వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ పొందెందుకు ఈ నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో పి.ఆంజనేయులు సోమవారం తెలిపారు. ఈ నెల 10న ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. కనీసం 18 సంవత్సరాలు నుంచి 45 సంవత్సరంలలోపు వయస్సు ఉన్న నిరుగ్యోగ యువతి, యువకులు డిగ్రీ, డిప్లమా, 10 వ తరగతి పాస్, ఫెయిల్ అయిన వారందరూ దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దీని కాలపరిమితి మూడు నెలలు ఉంటుందన్నారు. విద్యార్థులకు 75 శాతం హాజరు ఉంటే నెలకు రూ.3000 వరకు ఖర్చుల నిమిత్తం స్టైఫండ్ ఇస్తారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయంగా వృత్తి విద్యాకోర్సులు నేర్చుకొని, ధ్రువీకరణ పత్రాలు పొంది ఉద్యోగాలు పొందవచ్చన్నారు. ఈ కోర్సులో ప్రవేశం కోసం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల 9553945387, 9502638162 ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 మల్లికార్జుననాయక్, స్కిల్‌హబ్ కో-ఆర్డినేటరు విజయకుమారి, ట్రైనీ రాజకుమార్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంఈవో

కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- బేస్తవారపేటలో ఉపాధి సిబ్బంది నిరసన

బేస్తవారపేట, మార్చి 4 : ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యో గులు కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని ఆ శాఖ సిబ్బంది సోమవారం నిరసన తెలిపారు. తమ ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర జేఏసీ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బేస్తవారపేటలో సోమవారం కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారికి గ్రేడ్ ఫిక్సేషన్ చేయాలన్నారు. 23శాతం పీఆర్‌సీ అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈసీ పి.బాలకృష్ణ, టీఏలు అంబటి రమేష్, ఈ.గురుమూర్తి, పి.శంకరయ్య, బి.ప్రవీణ్, జె.కాశీరావు, ఐ.వసంతాచారీ, నానిబాబు, కె.అంకమరావు పాల్గొన్నారు

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు అవసరం

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 4: వేసవిలో దాహర్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో అవసరమని శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు సభ్యురాలు డా.చెప్పల్లి కనక దుర్గ అన్నారు. రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వి.వీరారెడ్డి సహకారంతో గడియార స్తంభం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ అబ్దుల్ రెహమాన్, కౌన్సిలర్ దొడ్డా భాగ్యలక్ష్మీ, రెడ్డి సంఘం నాయకులు గుంటక సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రం ప్రారంభిస్తున్న కౌన్సిలర్

పనులు పూర్తికాకుండానే ప్రారంభమా?

- వెలిగొండప్రాజెక్టు పెడింగ్ సమస్యలపై సీపీఎం

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 4: వెలిగొండ ప్రాజెక్టు పట్ల సీఎం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.సోమయ్య అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో రూబెన్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో సోమయ్య మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనంతరమే సీఎం జగన్ ప్రాజెక్ట్ ప్రారంభించడానికి రావాలన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే ప్రాజెక్టులు పూర్తి వేస్తామని చెప్పిన సీఎం పదే పదే మాట మార్చారన్నారు. వెలిగొండ ప్రాజెక్టుపై పనులు పూర్తి కాకుండానే ప్రభుత్వం చెప్పే మాటలు ఎవరూ నమ్మరన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు రఫి, రాజు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమయ్య

సీఎం జగన్‌ను అడ్డుకుంటాం

మార్కాపురం వన్‌టౌన్, మార్చి 4: వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించేందుకు వస్తున్న సీఎం జగన్‌ను అడ్డుకుంటామని బీజేపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ పీవీ కృష్ణారావు అన్నారు. స్థానిక బీజేపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కృష్ణారావు మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం చేసేందుకు వస్తున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చెప్పడం హాస్యా స్పదంగా ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ప్రజలను మభ్య పెట్టేందుకే వస్తున్నారని అన్నారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి కాకుండా ముంపు గ్రామాల ప్రజలకు పరిహారం ఇవ్వకుండా వచ్చి ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు శేఖర్, లక్ష్మీదేవి, సుబ్బారావు, శ్రీకాంత్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

బాలికలకు ఆరోగ్యంపై అవగాహన

పొదిలి, మార్చి 4 : బాలికలు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, నిర్మలా కాన్వెట్ సిస్టర్ రాణి అన్నారు. సోమవారం స్థానిక నిర్మలాకాన్వెంట్ పాఠశాలలో లిటిల్‌హర్ట్స్ సేవాసంస్థ ఆధ్వర్యంలో బాలికల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కౌమార దశలో తీసుకోవాల్సిన ఆహారం, వ్యక్తిగతంగా పరిశుభ్రతపై వివరించారు. చదువులో ఏకాగ్రత కలిగి ఉండాలంటే ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలన్నారు. పలురకాల పద్ధతులు పాటించాలని తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కౌమారదశల్లో బాలికల్లో వచ్చేమార్పుల గురించి వివరించారు. కార్యక్రమంలో సిస్టర్ సారా, వసంతలక్ష్మీ, పద్మ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

గిద్దలూరు, మార్చి 4 : గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాల్లోని 2221 గ్రూపులకు మంజూరైన రూ.14.70 కోట్ల విలువైన వైఎస్ఆర్ ఆసరా చెక్కులను మార్కాపురం ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.నాగార్జునరెడ్డి అందజేశారు. స్థానిక మార్కెట్‌యార్డు ఆవరణలో జరిగిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పాల్గొని మహిళల ఆర్థికాభివృద్ధికి వైఎస్ ఆర్ ఆసరా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈసందర్భంగా జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మూడు మండలాల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతోపాటు ఈ పథకం గిద్దలూరు ఇన్‌చార్జి అంబేడ్కర్, ఇన్‌చార్జ్ ఏపీఎంలు నరేష్, ప్రసాద్, రమేష్, కమ్యునిటి కోఆర్డినేటర్లు, విఏఎలు పాల్గొన్నారు.


చెక్కును విడుదల చేస్తున్న నాగార్జునరెడ్డి

సిద్ధం పోస్టర్ల ఆవిష్కరణ

సిద్ధం పోస్టర్లను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్న సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి 25వేల మంది వెళ్లేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, ప్రతి ఒక్క వైసీపీ నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆర్.డి.రామక్రిష్ణ, మాజీ సర్పంచ్ శివపురం సురేంద్రకుమార్, ఆయా మండలాల ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


పతకాలను చూపుతున్న విద్యార్థులు

కరాటేలో పామూరు విద్యార్థుల సత్తా

పామూరు, మార్చి 4 : చిలకలూరిపేటలో ఆదివారం శ్రీవాసవీ గ్రాండ్ షాపింగ్ మాల్‌లో జరిగిన కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పామూరు విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీలో ప్రతిభ చూపి పతకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ అబ్దుల్ వహీద్ తెలిపారు. ఇండియా అసోసియేషన్ నిర్వహించిన శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పామూరుకు చెందిన చాంపియన్స్ కరాటే స్పోర్ట్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. జీ మనోహర్ గోల్డ్‌మెడల్, వై స్నేహిత రజిత, కే కార్తీక కాంస్య పతకాలను సాధించారని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

తాళ్లూరు, మార్చి 4 : మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఎస్కే మహమ్మద్ హుస్సేన్ సోమవారం పరిశీలించారు. మాధవరం ఎంపీయూపీ స్కూల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు సరిగ్గా ఉన్నదీ లేనిదీ తెలుసుకున్నారు. వృద్ధులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో జి.సుబ్బయ్య సీనియర్ అసిస్టెంట్ పీవీఎస్ఆర్ మూర్తి, బీఎల్‌వోలు, పోలీసులు పాల్గొన్నారు.

తీవ్రమైన ట్రాఫిక్ సమస్య

- రోడ్లపైనే అడ్డదిడ్డంగా వాహనాల నిలిపివేత
- యథేచ్ఛగా మార్జిన్ల ఆక్రమణ
- పార్కింగ్ స్థలం లేక ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు


గడియార స్తంభం సెంటర్‌లో ట్రాఫిక్ నియంత్రణ లేక అడ్డదిడ్డంగా ఉన్న వాహనాలు

దర్శి, మార్చి 4 : దర్శి పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ట్రాఫిక్ నియంత్రణ చేసే వారే లేరు. దీంతో ప్రధాన కూడళ్లల్లో సైతం అడ్డదిడ్డంగా వాహనాలు నడుపుకుంటూ వెళ్తున్నారు. సర్కిల్‌లో కంట్రోల్ చేయకపోవడంతో వాహనాలు ఎదురెదురుగా వస్తుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రణను పట్టించుకోవడం లేదు. రోడ్డు మార్జిన్‌లో అడ్డదిడ్డంగా ద్విచక్ర వాహనాలను పెడుతున్నారు. పార్కింగ్ స్థలం లేకపోవడం వలన సమస్య ఉత్పన్నమవుతోంది. రోజురోజుకూ వాహనాల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. రోడ్డు మార్జిన్లు ఆక్రమణలతో కుచించుకుపోతున్నాయి. ఉన్న కొద్దిపాటి మార్జిన్ స్థలాల్లో వాహనాలను ఇష్టానురీతిన పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు ఎంతోకాలంగా ప్రజలు కోరుతున్నా నేటికీ అధికారులు పట్టించుకోలేదు. దీంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధాన కూడళ్లల్లో ట్రాఫిక్ నిలిచిపోకుండా కంట్రోల్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన సిగ్నల్స్ పనిచేయడం లేదు. ప్రస్తుతం పోలీసులు గడియార స్తంభం కూడలిలో కంట్రోల్ చేయడంలేదు. ట్రాఫిక్ సిగ్నల్స్ బాగుచేయించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయాలని ప్రజలు కోరుతున్నారు.


రోడ్డుపైనే పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు


పట్టాలను పంపిణీ చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ

పేదల సొంత ఇంటి కల సాకారం

దర్శి, మార్చి 4 : పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నామని జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు సోమవారం రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జీ సుజాత, ఎంపీడీవో హనుమంతరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు కేవీ రెడ్డి, వీ వెంకటరెడ్డి, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎం బాషా పాల్గొన్నారు. గాంధీనగర్‌లో జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి మన ఊరు మన శివన్న కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కురిచేడు : కురిచేడు మండలంలో నివేశన స్థలాలు పొందిన లబ్ధిదారులకు సోమవారం జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పట్టాలను పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 530 మందికి స్థలాలు మంజూరు కాగా, 431 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జడ్పీటీసీ సభ్యుడు నుసుం వెంకట నాగిరెడ్డి, తహసీల్దార్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

సమైక్యంగా ముందుకు సాగాలి


మాట్లాడుతున్న నూర్‌బాషా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ మస్తాన్

దర్శి మార్చి 4 : అభివృద్ధి పథంలో ముందుకు నడిచేందుకు నూర్‌బాషా, దూదేకులు, ముస్లింవర్గాలకు చెందిన ప్రజలు సమైక్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర నూర్ బాషా సంఘం ఉపాధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి సూచించారు. దర్శిలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి నూర్‌బాషా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూర్‌బాషా, దూదేకుల, ముస్లిం వర్గాల ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం దర్శి నియోజకవర్గ అధ్యక్షుడు వాడపల్లి హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు షేక్ మీరావలి, గౌరవాధ్యక్షుడు షేక్ మీరామొహిద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాశింసాహెబ్, జిల్లా మాజీ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు, కురిచేడు మండలాల నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పేదలకు స్థలాలను కేటాయించాలి

కనిగిరి, మార్చి 4: పేదలకు ఇంటి స్థలాలను కేటాయించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ నాయకులు గుజ్జుల బాలిరెడ్డి, యాసిన్ మాట్లాడుతూ టుబాకో బోర్డు వెనుక ఉన్న సర్వే నెంబరు 19లో స్థలాన్ని ఇల్లు లేని పేదలకు కేటాయించాలని కోరారు. ఆ ప్రాంతంలో పేదలు 80 కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారన్నారని తెలిపారు. వారికి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ నివసించే వారికి విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా చేయాలన్నారు. తక్షణమే కనిగిరి మున్సిపాల్టీ ప్రజలకు ట్యాంకర్లతో నీటి సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీవో జాన్ ఇర్విన్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు జీపీ రామారావు, ఖాసింవలి, సుబ్బారావు, పవన్‌కల్యాణ్, రమణయ్య అంకమ్మ, కోటయ్య, మాలకొండయ్య, నారాయణ, అన్నపూర్ణ, రసూల్‌బీ పాల్గొన్నారు.

వెలిగొండ ప్రారంభం ఎన్నికల లబ్ధి కోసమే


సమావేశంలో మాట్లాడుతున్న హనీఫ్

పామూరు, మార్చి 4 : వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి కాకుండానే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వైసీపీ నేతలు అబద్ధపు ప్రకటనలు చేస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. సుందరయ్యభవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఐదేళ్లయినా వెలిగొండను పూర్తి చేయకుండా ఎన్నికలు సమీపిస్తుండగా అంతా పూర్తి చేశామని ఈనెల 6న ప్రారంభించాలని చూడడం ప్రజలను మోసగించడమేనని అన్నారు. అసంపూర్తి పనులు, శ్రీశైలంలో తగిన నీరు లేకుండానే, 11 గ్రామాల్లో 8వేల కుటుంబాల ప్రజలకు పునరావాస ప్యాకేజీ ఇవ్వకుండా ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్వహణ వ్యయంలో అవినీతి జరిగినట్లు కాగ్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తక్షణమే న్యాయ విచారణ జరిపించాలని హనీఫ్ డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలను మోసగించే ప్రయత్నాలను వైసీపీ పాలకులు విరమించుకోవాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనీఫ్ డిమాండ్ చేశారు. ఆయనతోపాటు అల్లాభక్ష్, వీరనారాయణ, సయ్యద్ గౌస్‌బాషా, మాధవ పాల్గొన్నారు.

7న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వతేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు పాత జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జరుగుతుందని జడ్పీ సీఈవో జాలిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తారని తెలిపారు.

భావితరాల భవిష్యత్ నాదే

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర


డాక్టర్ ఉగ్ర సమక్షంలో పార్టీలో చేరిన పాతూరు వాసులు

కనిగిరి, మార్చి 4 : కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతోపాటు భావతరాలకు ఉజ్వల భవిష్యత్ అందించే బాధ్యత నాదేనని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక పాతూరులో సోమవారం రాత్రి మన ఊరు - మన ఉగ్ర కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలనుద్దేశించి డాక్టర్ ఉగ్ర మాట్లాడారు. పాతూరు ప్రజలు తాము నీటి సమస్యతో అల్లాడిపోతున్నామన్నారు. కొంతమంది ఏళ్ల గడుస్తున్నా తమకు రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని ఉగ్ర ఎదుట మహిళలు వాపోయారు. కాలనీ కింద ఇళ్ల స్థలం సెంటు ఇస్తే ఏమి సరిపోతుందని డాక్టర్ ఉగ్ర దృష్టికి తీసుకువచ్చారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. రేషన్ కార్డులు లేని వారి పేర్లను నమోదు చేసుకుని ఉండాలని ఆయా వార్డు టీడీపీ నేతలకు సూచించారు. అదేవిధంగా సెంట్ స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న వారు స్థలం వద్దని అధికారులకు ఇస్తే రద్దు చేస్తారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల స్థలం లేని ప్రతిఒక్కరికీ 2సెంట్ల స్థలాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు. జగన్‌రెడ్డి పాలనలో పథకాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించారన్నారు. పథకాల వలన నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగలేదన్నారు. రాష్ట్రంలో పెత్తందారీ వ్యవస్థ పెరిగిపోయిందన్నారు. పేద, బడుగు వర్గాల ప్రజలపై జగన్‌రెడ్డి పన్నులు బాదుడుతో ఆర్థిక ఇబ్బందులు సృష్టించారన్నారు. టీడీపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలపై ఉగ్ర ప్రజలకు అవగాహన కల్పించారు. జగన్ పాలనతో ప్రజలు విసుగు చెందారాన్నరు. ఇప్పటికైనా రాష్ట్రంతో పాటు కనిగిరి ప్రాంతం బాగుండాలంటే బాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉగ్ర అభ్యర్థించారు. కార్యక్రమంలో పాతూరు టీడీపీ నాయకులు బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, బుడ్డెం గౌస్, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, నాగ మి న్నూ, చింతంకిరణ్, చిలకపాటి ప్రసాద్, బాలకృష్ణ, నాగార్జున, చింతం శ్రీను, హరికృష్ణ, పాశం వెంకట్రావు, హరి, దొరసాని, గడ్డి నరసింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ వీడి టీడీపీలోకి..

డాక్టర్ ఉగ్ర సమక్షంలో పాతూరుకు చెందిన 20 కుటుంబాల వారు సోమవారం వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఉగ్ర కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు సీనియర్లతో కలసి టీడీపీ మేనిఫెస్టోతోపాటు తాను చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ఉగ్ర సూచించారు.


మాట్లాడుతున్న టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

బీసీ సదస్సును జయప్రదం చేయాలి

దర్శి, మార్చి 4 : రాష్ట్ర స్థాయిలో మంగళవారం మంగళగిరిలో నిర్వహిస్తున్న జయహో బీసీ సదస్సును జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో బీసీల కోసం చేసిన అభివృద్ధిని వివరించే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ఇరు పార్టీలకు చెందిన రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు చెప్పారు. వైసీపీ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయం గురించి వివరించి వచ్చే ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సులో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, కురిచేడు మండల టీడీపీ అధ్యక్షుడు పీ నెమలయ్య, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కల్లూరి సుబ్బు, ప్రధాన కార్యదర్శి నీలుశెట్టి నారాయణ, నాయకులు అంకాల వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

చోరీ కేసులో పోలీసుల నిర్లక్ష్యం

న్యాయం చేయాలని బాధితురాలి నిరసన


నిరసన తెలుపుతున్న విజయ

కనిగిరి, మార్చి 4 : చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి తన బంగారు నగలు ఇప్పించాలని కోరుతూ సోమవారం మహిళ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. పాలగిరి విజయ తెలిపిన వివరాల ప్రకారం.. గత ఏడాది డిసెంబరు 9వ తేదీన విజయ అనారోగ్యరీత్యా వైద్యం చేయించుకునేందుకు తన కుమార్తెతో కలసి హైదరాబాద్ వెళ్లింది. అనంతరం 12వ తేదీ వేకువజామున సొంతూరు ఉస్తుంవారిపల్లి అడ్డరోడ్డు వెళ్లింది. ఇంటి తలుపులు పగులగొట్టి లోపల అంతా చెల్లాచెదురుగా ఉంది. దీంతో బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు పరిశీలించగా లేవు. వీటితోపాటు విలువైన ఇంటి డాక్యుమెంట్లు కూడా లేవు. దీంతో ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మూడు నెలలు గడుస్తున్నా నేటికీ దొంగలను గుర్తించలేదు. తమకు అదే ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులపై అనుమానం ఉంది. వారే ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు చెప్పినా.. ఇంతవరకు ఆ దిశగా దర్యాప్తు చేయలేదు. పైగా కేసును పోలీసులు పట్టించుకోవడం లేదని విజయ ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ విషయంపై ఎస్ఐ త్యాగరాజును వివరణ కోరగా బాధిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నాం. వారు అనుమానం వెలిబుచ్చిన వారిని విచారించాం. కానీ వారికి ఈ చోరీకి ఎటువంటి సంబంధం లేదని తేలింది. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

ఆదర్శనీయుడు బీఎంసీ

ప్రథమ వర్ధంతి సభలో టీడీపీ కనిగిరి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ ఉగ్ర, సురేష్


బీఎంసీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర, సురేష్, నాయకులు

పామూరు, మార్చి 4 : ముక్కుసూటితనంగా ఉంటూ, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ కార్యకర్తలకు అండగా ఉన్నతమైన రాజకీయాలు నడిపిన బొల్లా మాల్యాద్రి చౌదరి (బీఎంసీ) అందరికీ ఆదర్శంగా నిలిచారని కనిగిరి, ఉదయగిరి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కాకర్ల సురేష్ కొనియాడారు. టీడీపీ నేత, జడ్పీటీసీ మాజీ సభ్యుడు, మహాలక్ష్మి మిల్క్ ప్రొడెక్ట్ అధినేత స్వర్గీయ బొల్లా మాల్యాద్రిచౌదరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం మహాలక్ష్మి మిల్క్ డెయిరీ ఆవరణలో కుటుంబ సభ్యులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాపసభ టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ ఉగ్ర, సురేష్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి బీఎంసీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన పార్టీలు ఒక్కటయ్యాయన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు తొలి జాబితాలోనే మా ఇద్దరి పేర్లు ప్రకటించడం నమ్మకానికి నిదర్శనమన్నారు. స్వచ్ఛమైన రాజకీయం, సేవాగుణం, మానవత్వంతో బీఎంసీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారున్నారు. ఆయనలేని లోటు పార్టీకి తీరనిదని, టీడీపీ గెలిపించడమే ఆయనకు ఘన నివాళి అని పేర్కొన్నారు. బీఎంసీ ఆశయాల సాధనకు అందరం కృషి చేద్దామన్నారు. బీఎంసీ సతీమణి, జడ్పీటీసీ మాజీ సభ్యులు బొల్లా మహాలక్ష్మమ్మ, కుమారుడు ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జీ దశరథ రాములు, కోటపాటి జనార్దనరావు, ఇరిగినేని రవీంద్రబాబు, రాయవరపు మాల్యాద్రిచౌదరి, గుర్రం వెంకటేశ్వర్లు, సాయి నందిని మిల్క్ డెయిరీ ఎండీ చల్లగుండ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్‌బాబు, వై.ప్రసాద్‌రెడ్డి, షేక్ ఖాజారహంతుల్లా, యారవ శ్రీనివాసులు, డాక్టర్ గద్దె ఏడుకొండలు, డాక్టర్ శ్రీచరణ్, ఎంపీటీసీ సభ్యుడు పోలినేని శ్రీనివాసులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ ఫోర్‌మెన్ కమిటీ సభ్యుడు ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్‌బాషా, ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, సాయిబాబా దేవస్థాన చైర్మన్ పబ్బర్తి వెంకట సుబ్బయ్య, పోకా రవిశంకర్, ఎం.రమణయ్య, పోకా వినోద్, చున్నయ్య, ఏ నరసింహులు, జనార్దనరావు, సుబ్బారావు, పువ్వాడి వెంకట్‌చౌదరి, దేవరపు మాల్యాద్రి, శ్రీరాం శ్రీనివాసులు, దరిశి రాము, ఎన్.సాంబయ్య, డోలా శేషాద్రి, నీరుకట్టు మాల్యాద్రి, జాజం వెంకటేశ్వర్లు, మార్నేని రామకృష్ణ, పారా వెంకటేశ్వర్లు, తో పాటు బీఎంసీ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

పేదలకు టీడీపీ నేత ఆర్థిక సాయం


బాధితుడికి ఆర్థిక సాయం అందిస్తున్న వెంకన్నచౌదరి

దొనకొండ, మార్చి 4 : దొనకొండలో పేదరికంతో ఉన్న పలు కుటుంబాలకు మండల తెలుగు దేశం పార్టీ నాయకుడు వీరపనేని వెంకన్నచౌదరి సోమవారం పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. దొనకొండలోని షేక్ ఆరీఫా, షేక్ అహ్మద్, మున్నాభాయ్‌లకు చెందిన ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ పరిస్థితి, ఇబ్బందులను తెలుసుకున్నారు. పిల్లల చదువు నిమిత్తం షేక్ ఆరీఫాకు, పెరాలసీస్‌కు గురై చికిత్స పొందుతున్న షేక్ అహ్మద్‌కు, అనారోగ్యానికి గురైన మున్నాభాయ్‌కి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట జడ్పీటీసీ మాజీ సభ్యుడు పులిమి రమణాయాదవ్, మండల కోప్షన్ మాజీ సభ్యుడు షేక్ ముసామియా, టీడీపీ నాయకులు షేక్ సుభానీ, సింగమనేని హనుమంతు, విప్పర్ల శేషు, బోయపాటి సుబ్బయ్య పాల్గొన్నారు.

దాహార్తి తీర్చడం అభినందనీయం

పామూరు, మార్చి 4 : వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయమని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త టీడీపీ నాయకులు యరవ శ్రీనువాసులు తన సొంత ఖర్చుతో పట్టణంలోని కందుకూరు రోడ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద సీఎస్‌పురం రోడ్ ప్రాంతాల్లో చలివేంద్ర కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్ర కేంద్రాలను ఉగ్ర సోమవారం ప్రారంభించారు. వేసవిలో ప్రయాణికులు, విద్యార్థుల దాహార్తి తీర్చుకోవడానికి చలి వేంద్రాలు ఉపయోగపడుతాయన్నారు. దాత యరవ శ్రీనును అభినందించారు. కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, షేక్ ఖాజారహంతుల్లా, దేవరపు మాల్యాద్రి, వై రహిముల్లా, బీ సత్యం, చిన హజరత్, హరిప్రసాద్, షత్తు మస్తాన్, బండ్ల నారాయణ, కావేరి రసూల్, మాచర్ల రహిమాన్ పాల్గొన్నారు.

భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

పీసీపల్లి, మార్చి 4 : భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లుతో కలిసి మెట్లవారిపాలెం, కోదండరామపురం గ్రామాల్లో ఆక్రమణలకు గురయ్యాయని ఆరోపిస్తున్న దళితుల భూములను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో భూ ఆక్రమణలు అడ్డుఅదుపూ లేకుండా సాగుతున్నాయన్నారు. కొందరు అధికారుల, రాజకీయ నాయకుల అండతో ఆక్రమణదారులు వాస్తవ లబ్ధిదారులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. 1994లో అప్పటి ప్రభుత్వం దళితులకు భూములు ఇచ్చారని కొంతమంది ఆక్రమణదారులు ఆ భూములను బలవంతంగా లాక్కురని ఆరోపించారు. 22ఏ జాబితాలోని నిషేధిత భూములను రిజిస్ట్రేషన్లు చేయడం ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. అసలు లబ్ధిదారులకు భూములను ఇప్పించాలని లేదంటే ప్రభుత్వ తీరుకు నిరసనగా దళితులను సమీకరించి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు.

శ్మశాన స్థలాన్ని కాపాడాలి

కనిగిరి, మార్చి 4: శ్మశాన స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ గఫార్ ఆర్డీవో జాన్ ఇర్విన్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పట్టణంలోని పాతూరులో 25 సెంట్ల స్థలాన్ని శతాబ్ద కాలంగా శ్మశాన స్థలంగా ఆ ప్రాంత వాసులు వినియోగించుకుంటున్నారన్నారు. కానీ ఆయా భూమని కొందరు కంచె వేసి ఆక్రమణకు ప్రయత్నం చేయగా స్థానికులు అడ్డుకున్నారని ఆర్డీవో వివరించారు. అడ్డుకున్న స్థానికులను ఆక్రమణదారులు బెదిరించడమే కాకుండా వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని స్థలాన్ని కాపాడాలని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం అందచేశారు. చైర్మన్ వెంట శాలివాహన సం ఘం అధ్యక్షుడు ఓబులేసు, వాల్మీకి సంఘ నాయకులు రామయ్య, నరసింహం పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన కూటమికి పట్టంకట్టాలి


గ్రామస్థులతో మాట్లాడుతున్న సురేష్

కురిచేడు, మార్చి 4: తెలుగుదేశం జనసేన కేటమికి పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు పరిటాల సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం సురేష్ కురిచేడు మండలం పొట్లపాడు గ్రామంలో పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమాన్ని చేపట్టారు. సురేష్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. నిత్యవసరాలు రేట్లు పెరిగి సామాన్యుడు ఏమీ తినలేని పరిస్థితి ఎదురైందన్నారు. ప్రజలు ధైర్యంగా బతకలేని పరిస్థితి వచ్చిందన్నారు. జగన్‌రెడ్డిని గద్దె దింపకపోతే రాష్ట్ర భవిష్యత్ అంధకారమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాబొస్తేనే అమరావతి అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, పేదలకు పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో పొట్లపాడు గ్రామస్థులు చమిడిసెట్టి సుందరయ్య, ఆంజనేయులు, బేతంసెట్టి అంకయ్య, కొత్తా కోటేశ్వర రావు, యర్ర పిచ్చయ్య పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకాలతో ఆర్థికాభివృద్ధి

పామూరు, మార్చి 4 : చంద్రబాబు ప్రకటించిన మహిళా శక్తి పథకాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి చెందుతారని టీడీపీ పట్టణ గౌర వాధ్యక్షుడు షేక్ ఖాజారహంతుల్లా అన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్య త్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భం గా సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి ప్రజల నెత్తిన భారాలు మోపి బాదుడే బా దుడు కార్యక్రమానికి తెరలేపారన్నారు. ఎన్నికల్లో ఉగ్రను అత్యధిక మె జార్టీతో గెలిపించుకొని ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌చార్జి ఖాజాగౌస్, రఖీల్ పాల్గొన్నారు. కరెంట్ ఆఫీసు కాలనీలో జరిగిన కార్యక్రమంలో తిరుపతయ్య, హరి, చెన్నయ్య పాల్గొన్నారు. మండలంలో ని కంభాలదిన్నె గ్రామంలో నిర్వహించిన బా బు ష్యూరిటీ కార్యక్రమంలో మన్నం రమణయ్య, ఏలూరి నరసింహా రావు ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

నూర్‌బాషా సంఘం అధ్యక్షుడిగా మీరావలి



కురిచేడు, మార్చి 4 : కురిచేడు మండల దూదేకుల నూర్‌బాషా సంఘం అధ్యక్షుడిగా షేక్ మీరావలి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షుడిగా గం డ్లగుంట మాస్తన్‌వలి, చాగలమర్రి ముసలయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి ఖాసిం, కోశాధికారిగా పేరయ్యలను ఎన్నుకున్నారు. మరికొంతమందిని స భ్యులుగా నియమించుకున్నారు. అందరూ ఐక్యంగా ఉండి ఎవరికి ఏ సమస్య వ చ్చినా సమిష్టిగా ఎదుర్కోవాలని తీర్మానించారు. నూతన సంఘాన్ని సభ్యులు అభినందించారు.

నేడు టీడీపీ ఆత్మీయ సమావేశం

హాజరుకానున్న రాష్ట్ర స్థాయి నాయకులు

సింగరాయకొండ, మార్చి 4 : సింగరాయకొండలోని దేవి సీఫుడ్స్ ఎదురుగా ఉన్న ఆవరణలో మంగళవారం టీడీపీ కొండపి నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర నాయకులు, శాసనమండలి మాజీ చైర్మన్ మహ్మద్ షరీఫ్, పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి హాజరుకానున్నారు. అలాగే ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, సంతనూతలపాడు, కనిగిరి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జీలు బీఎన్ విజయ్‌కుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, ఎరిక్షన్‌బాబు పాల్గొంటారని టీడీపీ నాయకులు తెలిపారు. అనంతరం సత్య జన్మదిన వేడుకలు నిర్వహించటానికి నియోజకవర్గ టీడీపీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశారు. సభాప్రాంగణం, రోడ్లకు ఇరువైపులా భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సభ ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్యే స్వామి, సత్య పరిశీలించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో హాజరై ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

3

మంగళవారం 5 మార్చి 2024



బీసీ సభ నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లు

నేడు జయహో బీసీ సభ

- ఏఎన్‌యూ ఎదుట సభా ప్రాంగణం
- హాజరుకానున్న టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్
- జాతీయస్థాయిలో బీసీల డిక్లరేషన్ విడుదల చేయనున్న నేతలు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన టీడీపీ రాష్ట్ర నేతలు

పెదకాకాని, మార్చి 4: తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు తలపెట్టిన జయహో బీసీ భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టారు. గుంటూరు విజయవాడ మధ్య ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల సువిశాల ప్రాంగణంలో సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరు పార్టీలకు చెందిన బీసీలు సుమారు మూడు లక్షల మందికి పైగా తరలివస్తారని టీడీపీ నాయకులు తెలిపారు. విశ్వవిద్యాలయ ఎదురు గల ప్రాంగణంలో సభా వేదికను భారీగా నిర్మించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌లు ఈ సభలో పాల్గొననున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం జగన్ మోహన్‌రెడ్డి బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తూ జాతీయస్థాయిలో బీసీలకు ప్రయోజనం చేకూరే విధంగా బీసీ డిక్లరేషన్ ప్రకటించనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే విధివిధానాలు తయారు చేసినట్లు ఆ పార్టీ నాయకులు అచ్చెన్నాయుడు, రవీంద్రలు తెలిపారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు పెద్దఎత్తున టీడీపీ, జనసేన బీసీ శ్రేణులు తరలివస్తారని భావిస్తున్న నాయకులు భారీ ఏర్పాట్లను చేపట్టారు. సభా ప్రాంగణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.

ఏర్పాట్లను పర్యవేక్షించిన నాయకులు

బీసీ బహిరంగ సభ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తదితరులు పర్యవేక్షించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సభ ప్రాంగణానికి ఎదురుగా ఎల్‌ఈడీ టీవీలను ఏర్పాటు చేస్తున్నారు.

జగన్ బీసీలకు తీరని ద్రోహం చేశారు..

మాజీ మంత్రి అచ్చెన్నాయుడు

జగన్మోహన్‌రెడ్డి సీఎం అయిన తర్వాత బీసీలకు తీరని ద్రోహం చేశారని మాజీ మంత్రి, టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. సోమవారం జయహో బీసీ సభ ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం ఆయన కొద్దిసేపు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న దాడులు, దారుణాలు అన్నీ ఇన్నీ కాదన్నారు. బీసీల పట్ల ముఖ్యమంత్రి జగన్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో ఎందరో బీసీలను పొట్టన పెట్టుకున్న ఘనత జగన్ దే అని అన్నారు. రాష్ట్రవ్యాప్తం గా వందలాది మంది బీసీలను హతమార్చిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. తెలుగుదేశం హయాంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను జగన్ పక్కన పడేశారన్నారు. బీసీలను అన్ని విధాల మోసం చేసిన జగన్‌కు బీసీలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు.



ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే అనగాని, సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి రవీంద్ర



బీసీల ద్రోహి జగన్మోహన్‌రెడ్డి: మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్రంలో అబద్ధాలు, తప్పుడు మేనిఫెస్టో పెట్టి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ బీసీల ద్రోహిగా మారారని మాజీమంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం జయహో బీసీ ప్రాంగణం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. జయహో బీసీ సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌లు పాల్గొని ఉమ్మడిగా జాతీయ స్థాయిలో బీసీల డిక్లరేషన్ ప్రకటిస్తారని తెలిపారు. గత ఐదేళ్లుగా రాష్ట్రంలో బీసీలు అన్ని రంగాల్లో అణగ దొక్కబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 75 వేల కోట్ల రూపాయల బీసీల కార్పొరేషన్ రుణాలను ఎత్తివేసిన ఘనుడు జగనన్నారు. బీసీల మధ్య ఐక్యత లేకుండా చేస్తూ కార్పొరేషన్లుగా విభజించారని, కేవలం పదవులు మాత్రమే ఇచ్చారు కానీ ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదని అన్నారు. కేవలం ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే బీసీలు మిగిలిపోయారని తెలిపారు. రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు, తెలుగుదేశం పార్టీలో బీసీలకు జరిగిన ప్రయోజనాలను వివరిస్తూ జాతీయస్థాయిలో బీసీ డిక్లరేషన్‌ను ప్రకటిస్తారని తెలిపారు.

టూ...చ్..!





రోజుకో సర్వే.. పూటకో ప్రకటన

- వైసీపీలో సమన్వయకర్తలకు సీటు విషయంలో దక్కని భరోసా
- ఇన్‌చార్జిలుగా నియామకమే తప్ప ఫైనల్ కాదంటున్న అధిష్టానం
- తాజాగా పార్టీ చేపట్టిన మార్పులతో కొరవడిన ధీమా
- అయోమయంలో వైసీపీ.. కాడి వదిలేస్తున్న ఇన్‌చార్జిలు



నెలల తరబడి సర్వేలు చేయించాం.. ప్రజల్లో అభిప్రాయ సేకరణ జరిపాం.. పరిస్థితులేవీ అనుకూలంగా లేనందున మరొకరికి సమన్వయకర్తగా అవకాశమిస్తున్నాం.. సహకరించాలి.. ఆయా నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిల మార్పు ప్రక్రియ చేపట్టే సందర్భంలో పార్టీ పెద్దలు గతంలో చెప్పిన మాటలివి. అప్పటి నుంచి అసమ్మతి స్వరాలు, అలకలు, రాజీనామాలు పాలకపార్టీలో కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అసమ్మతి జ్వాలలు చల్లారకముందే కొత్తగా నియమించిన వారి విషయంలో గ్యారెంటీ లేదనే లీకులను వైసీపీ ఇస్తోంది. వారిని ఆయా నియోజకవర్గాల్లో సమన్వయకర్తలుగా నియమించాం తప్పితే అదే ఫైనల్ కాదనే పొంతనలేని ప్రకటనలను వైసీపీ పెద్దలు చేస్తున్నారు. కొత్త ఇన్‌చార్జిలను నియమించిన చోట మళ్లీ మార్పులు చేపడుతుండడంతో ఇక్కడ నేతలకు ధీమా కరువైంది. ఇది వైసీపీలోని అయోమయ స్థితికి అద్దం పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

బాపట్ల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అధికార వైసీపీలో ఇన్‌చార్జిల మార్పు ఓ ప్రహసనంగా మారింది. ఇన్‌చార్జిల మార్పు చేపట్టిన బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఏ ఒక్క చోటా కొత్తపాత నాయకులు ఏకతాటి మీద నడవడం లేదు. పైగా ద్వితీయశ్రేణి నాయకులు ఇప్పటికీ నిత్యం తాడేపల్లి గడప ఎక్కుతూ కొత్త ఇన్‌చార్జిలపై తమ అసంతృప్తిని వెలిబుచ్చుతూనే ఉన్నారు. వీరికి తెర వెనక మాజీ నాయకుల సహకారం ఉండడం గమనార్హం. రేపల్లెలో వైసీపీ నియమించిన ఈవూరు గణేష్‌కు నేటికీ పార్టీ శ్రేణుల నుంచి కనీసస్థాయిలో కూడా సహకారం దక్కకపోవడం వైసీపీలోని గందరగోళ స్థితికి ఓ ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

తాజా మార్పులతో మరింత బెంబేలు..

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని మంగళగిరి, పొన్నూరుతో పాటు గుంటూరు పార్లమెంట్ విషయంలో పార్టీ వేసిన పిల్లిమొగ్గలు ఇన్‌చార్జిలను మరింత గందరగోళంలో పడేశాయి. మంగళగిరి విషయంలో ఒకటికి రెండుసార్లు మాట మార్చడం ఒక ఎత్తయితే గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి విషయంలో వైసీపీ చేపట్టిన మార్పులను చూసేసరికి తమ పరిస్థితి కూడా ఇంతేనన్న నైరాశ్యంలో సదరు నేతలు మునిగిపోయారు.

* మళ్లీ సర్వేల పరంపర..

ఇన్‌చార్జిల మార్పు నిర్ణయం చేపట్టేటప్పుడు వీళ్లే ఆయా సీట్లకు తుది ఎంపిక అవుతారనే విధంగా వైసీపీ కలరింగ్ ఇచ్చింది. సీన్ కట్ చేస్తే తనకు అలవాటైన రీతిలో తూచ్ అనేస్తూ నాలుక మడతేసింది. మళ్లీ సర్వేలు చేపడుతున్నామని, నియోజకవర్గాల్లో శ్రేణులనుంచి అభిప్రాయాన్ని తాజాగా సేకరిస్తున్నామని ఆ తర్వాతే ఫైనల్‌గా అభ్యర్థి ఖరారు ఉంటుందని తాజాగా వైసీపీ సెలవిస్తుండడంతో అవాక్కవడం సదరు నేతల వంతవుతోంది. దీంతో అట్టహాసంగా ఆయా నియోజకవర్గాల్లోకి రంగప్రవేశం చేసిన సమన్వయకర్తలు పార్టీ చేస్తున్న పొంతనలేని ప్రకటనలతో తలలు పట్టుకుంటున్నారు.

* ఏ ప్రకటనా వెలువడని వారిది మరో వ్యథ..

నియోజకవర్గాల్లో కొత్తగా సమన్వయకర్తలుగా వచ్చిన వారి సీటు ఖరారు విషయంలో ఓ తంతు నడుస్తుంటే, పాలకపార్టీలో ఇప్పటికే ఎమ్మెల్యేలుగా కొనసాగుతూ అధికారికంగా ఎటువంటి ప్రకటన రాని వారిది మరో వ్యథ. రోజుకో సర్వే పూటకో అభ్యర్థి పేరుతో వారి గుండెల్లో కూడా వైసీపీ రైళ్లు పరిగెత్తిస్తోంది. మొత్తంగా చూస్తే పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో ఈ సీటు తనదే అని నమ్మకంగా చెప్పగలిగే సాహసాన్ని వైసీపీ అభ్యర్థులు చేయలేకపోవడం పార్టీలో కొనసాగుతున్న అయోమయ స్థితికి నిదర్శనంగా చెప్పవచ్చు.

* అభ్యర్థుల కోసం పక్కచూపులు..

గెలుపు విషయంలో ధీమా సంగతి దేవుడెరుగు కనీసం సమర్థులైన అభ్యర్థులు దొరక్క రోజుకో ప్రకటనతో కాలం వెళ్లదీయాల్సిన దీనస్థితిని వైసీపీ ఎదుర్కొంటుందని టీడీపీ ఆరోపిస్తోంది. ఇన్నాళ్లు బీరాలు పలికిన పాలక పార్టీ ఎన్నికలు దగ్గర పడే కొద్దీ సొంత నేతల వీం ద నమ్మకం లేక తమ పార్టీ నేతలకు వలవేసే పనిలో నిమగ్నమైందని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. మునిగిపోయే నావలోకి వెళ్లడానికి ఎవరూ సుముఖంగా లేకపోవడంతో కింకర్తవ్యం ఏమిటో తెలియక అభ్యర్థిత్వాల విషయంలో సర్వేల పేరిట వైసీపీ కాలయాపన చేస్తోందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

ప్రకటించాక చూసుకుందాంలే..

ఇన్‌చార్జిల మార్పు విషయంలో వైసీపీ వేస్తున్న చిందులను చూసి అధికారికంగా తమ పేరు ప్రకటించాక ఆలోచిద్దాంలే అన్న ధోరణికి సదరు నేతలు వచ్చినట్లు తెలుస్తోంది. వైసీపీకి చెందిన ఓ కార్యకర్త తన సమస్యను చెప్పుకుందామని ఇటీవల మార్పు చేపట్టిన బాపట్ల జిల్లాలోని ఓ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వద్దకు వెళ్లగా తనకే సీటు విషయంలో గ్యారెంటీ లేదని తాను నీకేమీ చేయగలనని చేతులెత్తేయడంతో బిత్తరపోవడం ఆ కార్యకర్త వంతైంది. దాదాపు ప్రతి నియోజకవర్గంలో వైసీపీ ఇన్‌చార్జిలుగా చలామణి అవుతున్న నేతల తీరు ఇలానే ఉంటుంది. సీటు విషయంలో సరైన భరోసా దక్కకపోగా రోజుకో పేరు తెరమీదకు వస్తుండడం వారిని మరింత గందరగోళం లోకి నెట్టడంతో పాటు పార్టీలో పరిస్థితి అయోమయంగా ఉందనే వ్యాఖ్యానాలను సదరు నేతలే చేయడం గమనార్హం. మరో వైపు టీడీపీ మాత్రం విస్పష్ట ప్రకటనతో ఆయా నియోజకవర్గాలకు పోటీ పడే అభ్యర్థుల పేర్లను వెల్లడించడంతో వైసీపీ పని మరింత దిగ జారిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ పి.రంజిత్‌బాషా



కార్యక్రమానికి హాజరైన అధికారులు

బాపట్ల, మార్చి 4: ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించటానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. ఎంసీసీ కమిటీలోని అధికారులకు సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియామవళి అమల్లోకి రాగానే అధికారులు అప్రమత్తం కావాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియామవళి మండలస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ఎంసీసీ కమిటీపై ఉందన్నారు. అధికారిక సమావేశాలు నిర్వహించరాదని ఏదైన ప్రారంభించే కార్యక్రమాలకు నిషేదం వర్తిస్తుందన్నారు. ఎన్నికల్లో పోటీచేసే పార్టీలు, ఆయా అభ్యర్థులకు సమాన అవకాశాలు ఎన్నికల కమిషన్ కల్పిస్తుందన్నారు. అభ్యర్థుల ప్రచారాలు, సభలు, సమావేశాలపై నిశిత పరిశీలన, నిఘా ఉంచాలన్నారు. ఆయా పార్టీలవారు వెచ్చిస్తున్న వాటిని, అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు పరిశీలించి నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా నగదు, వస్తువులు, ఇతర బహుమతులతో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉందన్నారు. కుల, మతాలతో పలువురిని ప్రభావితం చేయటం నిబంధనలను ఉల్లంఘించటమేనన్నారు. ఆధ్యాత్మిక ప్రార్థన మందిరాల్లో అభ్యర్థులు సమావేశాలు నిర్వహించరాదన్నారు. ఇలాంటి వాటితో ప్రజలను ప్రలోభపెట్టే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండలస్థాయిలోని ఇతర కమిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని ఆయన సూచించారు. ముందుగా జిల్లా ప్రణాళికాధికారి కె.శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్యలు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సీహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మిర్చి ధర... పతనం

- గత వారంలో తేజా రకం క్వింటాలు రూ.21 వేలు
- ఈ వారం రూ.16 వేలే
- యార్డుకు వచ్చి గుల్ల అయ్యామంటున్న రైతులు
- ఆత్మహత్యలే శరణ్యమంటూ కన్నీళ్లు

గుంటూరు సిటీ, మార్చి 4: మిర్చి ధర భారీగా పతనమైంది. గత వారంతో పోలిస్తే ధరలో భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. వారం వ్యవధిలోనే క్వింటాలుకు రూ.5000 నుంచి రూ.7000 వరకు ధర తగ్గిపోయింది. గుంటూరు మిర్చి యార్డులో సోమవారం తేజా రకం రూ.14 వేల నుంచి రూ.16 వేల వరకు కొనుగోళ్లు జరిగాయి. మిగిలిన రకాల ధరలు ఇంకా పూర్తిగా తగ్గిపోయాయి. సార్కో రకం రూ.11 వేల నుంచి రూ.14 వేల వరకు కొనుగోళ్లు జరిగాయి. గత వారంలో ఇదే రకం రూ.16 వేల నుంచి రూ.20 వేల వరకు పలికింది. మొత్తం మీద అన్ని రకాల మిర్చి ధర బాగా తగ్గించి కొనుగోలు చేసేందుకు వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. సుమారు 5 లక్షల టిక్కీలు ఒకేసారి రావటంతో ధరను పూర్తిగా తగ్గించేశారని రైతులు వాపోతున్నారు. యార్డుకు తీసుకొస్తే రూపాయి ఎక్కువ వస్తుంది అనుకున్న రైతుల ఆశలు పూర్తిగా ఆవిరవుతున్నాయి. స్థానికంగానే ఎక్కువ ధరకు అడుగుతుండగా యార్డులోని వ్యాపారులు ధరను పాతాళానికి పడేశారని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న మిర్చి ధరలతో రైతులు అప్పుల పాలయ్యే పరిస్థితి ఉంది. కొందరు రైతులు ఆత్మహత్యలే శరణ్యమని కన్నీరు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులను కదిలిస్తే కన్నీరు మున్నీరవుతున్నారు.





- అద్దంకి ఊరచెరువును వైసీపీ నేత ఆధ్వర్యంలో ఆక్రమించి వేస్తున్న ప్లాట్లు

బరితెగింపు

- అద్దంకిలో ఆక్రమణదారులకు వైసీపీ నేతల అండదండలు
- అధికారుల ఆదేశాలు బేఖాతర్
- ఎట్టకేలకు రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు
- ఇకనైనా అడ్డుకట్టపడేనా..!

అద్దంకి, మార్చి4: అద్దంకి పట్టణంలో ఆక్రమణదారులు మరింత రెచ్చిపోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధికారుల బదిలీలు జరిగాయి. దీనిని అదునుగా తీసుకొని కొత్తగా వచ్చిన అధికారులు కుదుటపడేలోపే ప్రభుత్వ భూమిని తమ ఆధీనం లోకి తెచ్చుకునేందుకు వేగంగా పావులు కదుపుతున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏకంగా ప్లాట్లు వేస్తున్నా అధికారులు మొక్కుబడిగా మాటలు చెప్పటం మినహా క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగిన దాఖలాలు అంతగా లేవు. ఆక్రమణదారులలో కొంతమంది అధికారపార్టీ నేతలు కావటం, మరికొన్ని చోట్ల ఆక్రమణదారులకు వైసీపీ నేతల అండదండలు పుష్కలంగా ఉండటంతో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. గత నెలరోజుల వ్యవధిలోనే ఉత్తర అద్దంకి రెవెన్యూ పరిధిలో ఊరచెరువు, ఆటోనగర్- నామ్ రోడ్డు మధ్య, అద్దంకి కొండ వద్ద ఆక్రమణలు మరింత పెరిగాయి. ఊరచెరువులో గత ఏడాది చెరువు అభివృద్ధి పనులు చేసే సమయంలోనే ముందు చూపుతో ఆక్రమణకు వీలున్నవరకు వదిలి కట్ట నిర్మాణం చేశారు. దీంతో చెరువులో సుమారు రెండు ఎకరాల భూమిని ఆక్రమించి ప్లాట్లుగా వేసేందుకు పని మరింత సులువైంది. ఓ వైసీపీ ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో ఎప్పటి కప్పుడు అమ్మకాలు జరిగిన ప్రాంతం వరకు ప్లాట్లు వేసి గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలుదారులకు స్వాధీన పరుస్తున్నారు. ఇలా గత నెల రోజులుగా వ్యవహారం సాగుతోంది.



ఆటోనగర్ సమీపంలో ప్రభుత్వ భూమి ఆక్రమించి ఏర్పాటు చేస్తున్న ప్రహరీ

ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ..

ఇక ఆటోనగర్ సమీపంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ ప్రభుత్వ భూమి యు ఆకారంలో ఎక్కువ పొడవులో ఉండటంతో పక్క సర్వే నెంబర్‌లో ఉన్న భూ యజమానులు ఎవరికి అవకాశం ఉన్నచోట వాళ్ళు స్వాధీనం చేసుకుంటున్నారు. అద్దంకి కొండ వద్ద స్టేడియం సమీపంలో శింగరకొండపాలేనికి చెందిన వైసీపీ నేతల ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇళ్ళ స్థలాల పేరుతో రెచ్చగొట్టి ఆక్రమణలకు తెరలేపారు. గోపాలపురం సమీపంలో ఎర్రకుంట వద్ద కూడా రెండు నెలల క్రితం ఆక్రమణలకు సిద్ధమై చదును చేశారు. ఇలా ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఆక్రమణల పరంపరను అధికారపార్టీ నాయకుల కనుసన్నలలో సాగిస్తున్నారు. ఆక్రమణల విషయం ప్రారంభ దశలోనే రెవెన్యూ అధికారులు దృష్టికి వచ్చినప్పటికి మొక్కుబడిగా క్షేత్రస్థాయి సిబ్బందితో చెప్పిస్తుండటంతో ఆక్రమణలకు అడ్డుకట్ట పడక పోగా మరింత రెచ్చిపోయి వ్యవహరిస్తున్నరన్న విమర్శలు వస్తున్నాయి.

ఆ మాటలు నీటి మూటలేనా...

అద్దంకి వైసీపీ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన పాణెం హనిమిరెడ్డి అద్దంకి పట్టణంలోని ఆక్రమణల విషయం పత్రికల ద్వారా తెలుసుకొని అధికారులతో కలిసి పర్యటించి ఒకింత హడావుడి చేశారు. ప్రభుత్వ భూమి ఒక్క సెంటు కూడా ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు చెప్పారు. అవసరమైతే ప్రభుత్వ భూముల చుట్టూ రక్షణ చర్యలు కూడా చేపడతామని అన్నారు. ఆ మాటలు నీటి మూటలే అని ప్రస్తుతం జరుగుతున్న ఆక్రమణల బట్టి తేటతెల్లం అవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



అద్దంకి ఊరచెరువులో ప్రభుత్వ భూమిగా ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ అధికారులు

ఆక్రమణదారుల తెరవెనుక ఉన్నది వైసీపీ నేతలే కావటంతో ప్రభుత్వ భూముల ఆక్రమణల విషయంలో మిన్నకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

రెవెన్యూ అధికారులలో కదలిక

ఊర చెరువులో ఆక్రమణలు గత రెండు రోజుల నుంచి మరలా ప్రారంభం కావటంతో స్థానికులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎట్టకేలకు సోమవారం ఊరచెరువులో ప్లాట్లకు వేసిన హద్దు రాళ్ళను తొలగించి, ప్రభుత్వ భూమిగా ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. మిగిలినచోట్ల ఆక్రమణల విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి పోయినా ఇంకా కదలిక లేకపోవటం విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎన్నికల వేళ అద్దంకిలో జరిగే ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



- అద్దంకి కొండ వద్ద ఆక్రమించి వేసిన ప్లాట్లు

బీసీల సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీ

అద్దంకి, మార్చి 4: వైసీపీ ప్రభుత్వ పాలనలో బీసీలు దారుణంగా మోసపోయారని, బీసీల సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈమేరకు సోమవారం ఓప్రకటన విడుదల చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్శిటీ ఎదుట నిర్వహించే జయహో బీసీ సభకు అద్దంకి నియోజక వర్గంలోని బీసీలందరూ తరలిరావాలని రవికుమార్ పిలుపునిచ్చారు. టీడీపీ అధికార లోకి రాగానే బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయటమే లక్ష్యంగా జయహో బీసీ సభలో బీసీ డిక్లరేషన్‌ను టీడీపీ ప్రకటిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహం, మోసాలబారి నుంచి కోలుకొని పూర్వ వైభవం పొందేలా అన్నిరంగాలలో బీసీలు దూసుకుపోయేలా టీడీపీ ప్రోత్సహిస్తుందన్నారు. నియోజకవర్గంలోని బీసీ సోదరులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శింగరకొండ తిరుణాళ్ల ఏర్పాట్లపై నేడు సమావేశం

అద్దంకి, మార్చి4: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల 69వ వార్షిక తిరుణాళ్ళ ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం 3 గంటలకు చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి అధ్యక్షతన సమన్వయ సమావేశం జరుగుతుందని ఈవో సుభద్ర తెలిపారు. ఈనెల 23 నుంచి 25 వరకు జరిగే వార్షిక తిరుణాళ్ళ ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులు పాల్గొని చర్చించటం జరుగుతుందన్నారు.

తడుల కోసం తంటాలు

- బెట్టకొచ్చిన మిరప
- పెరుగుతున్న పెట్టుబడులు
- దిగజారుతున్న దిగుబడులు
- నష్టపోతున్న సాగుదారులు


మిర్చికి తడి పెట్టేందుకు ఏర్పాటుచేసిన ఇంజన్

చీరాల, మార్చి 4: మిరప రైతు కంట కన్నీరు ఒలుకుతోంది. పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడు లు అందుకు కారణం. ప్రస్తుతం మిరప పైరు బెట్టకు వచ్చింది. తడి కోసం సాగుదారులు తంటాలు పడుతు న్నారు. ఆయిల్ ఇంజన్లతో కాలువల్లో, చెరువుల్లో, కుం టల్లో ఉన్న నీటితో పంటను కాపాడుకునేందుకు భగీర థయత్నం చేస్తున్నారు. ఇదిలాఉంటే ముందస్తుగా కోత కు వచ్చిన కాయల్లో ఎక్కువగా తాలు వస్తోంది. దీంతో వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను నియంత్రిస్తున్నారు. ప్రస్తుత పెట్టుబడులకు తప్పనిసరి పరిస్థితుల్లో ముందస్తుగా కోసిన కాయలను అయినకాడికి తెగ నమ్ముకోవలసి వస్తోందని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిరప సాగుకు సేద్యం ప్రారంభించినప్పటి నుంచి సాగుదారులు ప్రతికూల పరిస్థితులతోనే ప్రయాణం చేస్తున్నారు. తొలుత వరుణుడు ముఖం చాటేశాడు. వర్షాలు సకాలంలో పడలేదు. అరకొర పదనుతోనే మిరప మొక్కలు నాటారు. ఆతరువాత మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వరుస వర్షాలతో పంట పొలాలు జలమయం అయ్యాయి. అందులో ప్రధానంగా నష్టపోయింది మిరప రైతులే. అనంతరం ఆశించిన చీడ పీడలతో మిర్చి రైతులు మరింత కృంగిపోయారు.

బెట్టకొచ్చిన మిరప చేలు.. తగ్గుతున్న దిగుబడులు

మిచౌంగ్ తుఫాన్ సమయంలో కురిసిన వర్షాలు పైర్లను నిండా ముంచాయి. ఆ తరువాత వానలేదు. ప్రస్తుతం మిరప చేలు బెట్టకు వచ్చాయి. దీంతో అవకాశం ఉన్నవారు కాలువలు, వాగులు, చెరువుల్లో ఉన్న నీటిని ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లతో తడి ఇచ్చేందుకు భగీరథయత్నం చేస్తున్నారు. దీంతో పెట్టుబడులు పెరుగుతున్నాయి.. దిగుబడులు తగ్గుతున్నాయని సాగుదారులు చెప్తున్నారు.

పెరిగిన పెట్టుబడులు.. ధరపైనే ఆశ

మిర్చికి ఎకరా కౌలు రూ.30వేలు, దున్నకం రూ.10 వేలు, నారు, కూలీ రూ.30వేలు, ఎరువులు రూ.15 వేలు, సస్యరక్షణ రూ.20వేలు, మందుల వెదలు, పిచికారీ, కలుపుల కూలీ రూ.10వేలు, నీటి తడులకు ఒక్కో తడికి రూ.4వేలు చొప్పున నాలుగు తడులకు రూ.16 వేలు, కాయకోత రూ.25వేలు, కాయలు రవాణా తొక్కుడు కూలీ రూ.4వేలు.. వెరసి ఎకరాకు నికరంగా రూ. 1.60 లక్షలు తగ్గకుండా ఖర్చవుతుంది. కొందరికి రూ.2 లక్షల వరకు కూడా ఖర్చయింది. సొంత చాకిరీ, పెట్టుబడికి వడ్డీ కలపకుండానే ఈ లెక్క. ప్రస్తుతం సరాసరిన ఎకరాకు 10 నుంచి 14 క్వింటాళ్లు మించి దిగుబడులు వచ్చే పరిస్థితి లేదు. ముందస్తుగా వచ్చిన కాయల్లో తాలు అధికంగా ఉంది. దీంతో వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను నియంత్రిస్తున్నారు. గుంటూరు మిర్చి యార్డులో కూడా తమకు గిట్టుబాటు ధర అందటం లేదని వాపోతున్నారు. ఈక్రమంలో క్వింటా సరాసరి ధర రూ.20వేలు పైచిలుకు ఉంటేనే బయటపడతామని, లేదంటే నష్టాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తమ ఆశ అంతా ధర పైనేని చెప్తున్నారు. అందుకనుగుణంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకుంటాం

చీరాల, మార్చి 4: మత్స్యకారులను అన్నివిధాలా ఆదుకుంటామని, వారి అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం వాడరేవు మత్స్యకారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో పాటు బోటులో సముద్రంలో కొంతదూరం ప్రయాణంచేసి అక్కడ వారికి ఎదురయ్యే పరిస్థితులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు అవార్డు


అవార్డు సర్టిఫికెట్‌ను చూపుతున్న కళాశాల ప్రతినిధులు

చీరాల, మార్చి 4: సెయింట్‌ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు ఏఐ ఎడ్యుకేషన్ ఔట్ రీచ్ చాంపియన్ షిప్ అవార్డు దక్కినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో సీఎంఆర్ టెక్నికల్ కంపెనీలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో సెయింట్‌ఆన్స్‌కు అవార్డు అందినట్లు తెలిపారు. ఈసందర్భంగా సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద వేణుగోపాలరావు, అక్రిడే షన్స్ మేనేజర్ డాక్టర్ సి.సుబ్బారావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

నాడు - నేడు పనులను పరిశీలించిన ఎంఈవో

మార్టూరు, మార్చి 4: మార్టూరు విజయనగర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖాధికారి ఎం.వస్రాం నాయక్ పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాలలో జరుగుతున్న నాడు - నేడు పనులను ఆయన పరిశీలించారు. ఇంకా పూర్తిచేయని పనులను త్వరితంగా పూర్తిచేయాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహారం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

తాడిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

చీరాల టౌన్, మార్చి 4: తాడి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారిపడి గీత కార్మికుడు పిట్టు వెంకటేశ్వర్లు(52) రెండురోజుల క్రితం మృతిచెందాడు. ఈఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కల్లు గీసేందుకు చెట్టు ఎక్కి దిగేక్రమంలో ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు సంతానం.

రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన ప్రాజెక్టు

ఇంకొల్లు, మార్చి 4: బాపట్లలోని ఏబీఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంటర్ ప్రన్యూరియల్ మైండ్ డెవలెప్‌మెంట్ జిల్లాస్థాయి ప్రాజెక్టు ప్రదర్శనలో 11 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇంకొల్లు ఎస్‌ఆర్‌వీఎస్‌ఆర్ బాలికోన్నత పాఠశాలకు చెందిన జి.శృతి, వై.ఇందిర రూపొందించిన మొరింగాకారం ప్రాజెక్టుకు ద్వితీయ బహుమతి లభించింది. విజయవాడలో ఈనెల 6న జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఈ ప్రాజెక్టు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు ఉదయకుమారి తెలిపారు. ప్రాజెక్టు గైడ్ టీచర్ నాగేశ్వరి, విద్యార్థినులు శృతి, ఇందిరను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ప్రాజెక్టు ప్రదర్శించిన శృతి, ఇందిరకు బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి కె.నారాయణరావు బహుమతి ప్రదానం చేశారు.

పల్స్ పోలియో వందశాతం పూర్తిచేయాలి

అద్దంకిటౌన్, మార్చి 4: ఐదు సంవత్సరాలలోపు చిన్నారులందరికి వంద శాతం పల్స్ పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా పని చేయాలని రాష్ట్ర పల్స్ పోలియో ప్రోగ్రాం ఆఫీసర్ రామారావు అన్నారు. సోమవారం అద్దంకి వచ్చిన ఆయన పట్టణంలోని యూపీహెచ్‌సీ కాకానిపాలెం, గాజులపాలెంను సందర్శించారు. ఇప్పటివరకు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, పట్టణంలోని పలు గృహాలను సందర్శించి ఆ గృహాలలో ఉన్న ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారా లేదా అని చిన్నారులకు చేతులపై పెట్టిన ఇంకు మార్కును పరిశీలించారు. అలాగే, రెండురోజుల ఇంటింటి సర్వేలో భాగంగా గోడలపై వైద్య సిబ్బంది వేసిన సర్వే నెంబర్లను పరిశీలించారు. కాకానిపాలెం యూపీహెచ్‌సీ నూతన భవనం నిర్మాణం గరటయ్య కాలనీలో అసంపూర్తిగా ఉండడాన్ని పరిశీలించారు. వెంటనే పనులు ప్రారంభించి భవనం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ఆఫీసర్ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డాక్టర్ నవ్యారెడ్డి, డాక్టర్ హేమమాధురి, డాక్టర్ జి.జయసింహ, డాక్టర్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మలో ఇసుక అక్రమ తవ్వకాలను అరికట్టాలి

అద్దంకి, మార్చి 4: గుండ్లకమ్మ నదిలో ఇసుక అక్రమ తవ్వకాలతో ప్రమాదం పొంచి ఉందని పలుప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ మహబూబ్ సుభానికి సోమవారం వినతిపత్రం అందజేశారు. గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వకాలు చేస్తుండటంతో ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జి కూలిపోయే అవకాశం ఉందన్నారు. బ్రిడ్జి కూలితే రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందన్నారు. వేసవిలో తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే న్యాయ స్థానాన్ని ఆశ్రయించాల్సి వస్తుందని అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మన్నం త్రిమూర్తులు అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ప్రజాసంఘాల నేతలు యరమోతు నాగయ్య, సీపీఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు, సీపీఐ మండల నాయకులు కేఎల్డీ ప్రసాద్, చెన్నుపల్లి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలి

అద్దంకిటౌన్, మార్చి 4: శింగరకొండపాలెం ఎస్టీ కాలనీవాసులకు గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. సోమవారం పలువురు ఎస్టీ కాలనీవాసులు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి ఆర్ఐ శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఎస్టీలకు గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల పట్టాలను గ్రామానికి చెందిన పెత్తందారులు లబ్ధిదారులకు ఇవ్వకుండా వారివద్దే ఉంచుకుని మరొకరికి ఆ పట్టాలను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఇదేమని అడిగితే పోలీస్ కేసు పెట్టి జైలుకు పంపిస్తామని కాలనీ వాసులను బెదిరిస్తున్నారని తెలిపారు. గ్రామంలోని రెవెన్యూ అధికారులు కూడా పెత్తందారులకే మద్దతుగా మాట్లాడుతున్నారని, వెంటనే ఈవిషయంపై అధికారులు విచారించి తగు చర్యలు తీసుకుని ఎస్టీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు కోమరగిరి ప్రమీల, హనుమంతరావు, నాగరాజు, సుబ్బులు, మల్లేశ్వరి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఏలూరి క్యాంపు కార్యాలయంలో మెగా కంటి వైద్య శిబిరం

మార్టూరు, మార్చి 4: ఇసుక దర్శిలోని ఏలూరి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏలూరి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం శంకర కంటి ఆసుపత్రి సహకారంతో కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. శిబిరానికి వచ్చేవారు తమ వెంట ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డుల జిరాక్స్ కాపీలను తీసు కురావాలని కోరారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పర్చూరు, మార్చి 4: తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి సాధ్యమని ఆపార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారత కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న జయహో బీసీ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. గుంటూరులో జరిగే ఈసభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బీసీల అభ్యున్నతికోసం తెలుగుదేశం నిర్వహిస్తున్న జయహో బీసీ సభ చరిత్రలో నిలిచిపో తుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బీసీలపై కక్షతోనే బీసీ సబ్‌ప్లాన్ ని ధులను పక్కదారి మళ్లించారని ఆరోపించారు. బీసీల సంక్షేమం, అభివృద్ధి, నిధులపై డిక్లరేషన్ ఇస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు పట్టుకొమ్మలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువస్తామని పేర్కొన్నారు. బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా జరిగే సభకు బీసీ సోదరులు తరలివచ్చి సంఘీభావం తెలపాలని ఏలూరి కోరారు.

బీసీ గర్జన సభను విజయవంతం చేయాలి

చినగంజాం, మార్చి 4: గుంటూరులో మంగళవారం జరిగే జయహో బీసీ సభకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని టీడీ పీ జిల్లా బీసీ యాదవ సాధికారిక సమితి కన్వీనర్ నక్కల వీరరాఘవు లు, మండల పార్టీ అధ్యక్షుడు పొద వీరయ్య పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయ ఆవరణలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్‌కలాం అజాద్ అధ్యక్షతన సోమవారం జరిగిన మండల పరిధిలోని బీసీ నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఈ సభలో బీసీ డిక్లరేషన్, బీసీలకు రక్షణ చట్టం అమలు తదితర విషయాలపై వివరించనున్నట్లు వీరరాఘవులు తెలిపారు. సమావేశంలో చినగంజాం సర్పంచ్ రాయని ఆత్మారావు, వాటుపల్లి ఏడుకొండలు, వడ్లమూడి వెంకయ్య, కోకి భాస్కర్‌రెడ్డి, టి.జయరావు, యార్లగడ్డ లక్ష్మీ, పద్మావతి, నరహరి శ్రీనివాసరావు, షేక్ జిలాని, పి.పార్థసారిధి, నాంచార్యులు, బి.పిచ్చియ్య, కె.రామాంజనేయులు, సంఖ్యా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి


సురేంద్రబాబుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయకుమార్

పర్చూరు, మార్చి 4: జనసేన, తెలుగుదేశం పార్టీలు కలసికట్టుగా పనిచేసి అరాచక, నిరంకుశ వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెద్దపూడి విజయకుమార్ పిలుపు నిచ్చారు. సోమవారం స్థానిక అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో పలుకుటుంబాలు జనసేనలో చేరాయి. వీరికి విజయకుమార్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రతిఒక్కరూ కృషిచేసి వైసీపీ పాలనకు చరమగీతం పలకాలన్నారు. కార్యక్రమంలో శంకరశెట్టి చిరంజీవి, కారంపూడి సందీప్ తేజ, తులసి చంటి, విన్నకోట అజేయ్, కఠారి సురేంద్రబాబు, తులసి అప్పారావు, రంగిశెట్టి ఆంజనేయులు, నారిశెట్టి మల్లికార్జునరావు, ఒగ్గిశెట్టి నరసింహం, కందనాగ శంకరరావు, కందా సురేంద్రబాబు, బోగాది మోహన్, ఆకుల వెంకటేశ్వరరావు, రంగిశెట్టి మారుతి, రెడ్డెత్తు రాముడు, తులసి నాగు, రంగిశెట్టి సింగయ్య, లడడపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ఏర్పాట్ల పరిశీలన

పెద్ద దోర్నాల, మార్చి 4: మండలంలోని కొత్తూరు వద్ద నిర్మిస్తున్న పూలసుబ్బయ్య వెలిగొండప్రాజెక్టును ప్రారంభించేందుకు ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ పరమేశ్వర రెడ్డి అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆయా శాఖాధికారులతో పాటు ఎర్రగొండపాలెం వైసీపీ ఇన్‌చార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ రావు తదితరుల బృందం సోమవారం పరిశీలించింది. సీఎం రాక ఏర్పాట్లలో భాగంగా పునరుద్ధరించిన హెలిప్యాడ్‌ను, వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన పైలాన్ నిర్మాణాన్ని, టన్నెల్‌లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ విలేకర్లతో మాట్లాడారు. 6వ తేదీ ఉదయం 10.30 గంటలకు సీఎం ప్రాజెక్టు వద్దకు వస్తారని సుమారు 2గంటల పాటు ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో జాలిరెడ్డి, డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మి, ప్రాజెక్టు ఎస్ఈ అబూతాలిమ్, ఈఈ పుర్ధన్‌రెడ్డి, ఇంజనీరింగు అధికారులు, ఇంటిలిజెన్స్ అధికారులు రాఘవేంద్ర, శ్రీరామ్, సీఐలు రాములునాయక్, రామకోటయ్య, ఎంపీడీవో నాసర్ రెడ్డి, తహసీల్దారు హమీద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భ్రమరాంబికాదేవి పాల్గొన్నారు.

రేపటి నుంచి రెండో దశ కొనుగోళ్లు

» తొలిదశలో రెండుచోట్ల ప్రారంభం

» మిగిలిన అన్నింటిలోనూ ఒకేసారి వేలం మొదలు

ఒంగోలు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రెండవ దశ పొగాకు కొనుగోళ్లు ఈనెల 6 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ మేరకు పొగాకు బోర్డు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలోని మూడు రీజియన్లలో మొత్తం 16 వేలంకేంద్రాలు ఉండగా మూడు విడతలుగా వాటిలో కొనుగోళ్లు చేపట్టాలని నిర్ణయించారు.. తొలివిడత ఫిబ్రవరి 29న జిల్లాలోని ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో ప్రారంభించారు. మిగిలిన దక్షిణాది రీజియన్‌లోని తొమ్మిది అలాగే ఎస్ఎల్ఎస్‌లోని ఐదు కేంద్రాల్లో కొన్నింటిలో ఈనెల 6 నుంచి, మరికొన్నింటిని ఈనెల 14 నుంచి చేపట్టాలని నిర్ణయించారు. ఆ మేరకు బోర్డు అధికారులు, వ్యాపారులకు సమాచారం ఇచ్చారు. అయితే మూడు విడతలకు బదులు రెండు విడతల్లోనే అన్నింటిలోనూ వేలం ప్రక్రియ ప్రారంభించాలని, తిరిగి రెండు రోజుల క్రితం బోర్డు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అనుకున్న దాని కన్నా అధికంగానే ప్రస్తుతం బయ్యర్లు వేలంకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. అలాగే ఎండల తీవ్రత కూడా అప్పుడే పెరుగుతోంది. దీంతో 6, 14 తేదీలకు బదులు మిగిలిన అన్ని కేంద్రాల్లోనూ ఈనెల 6నే కొనుగోళ్లను ప్రారంభించాలని నిర్ణయించారు. ఆ ప్రకారం తొలివిడత వేలం ప్రారంభమైన ఒంగోలు-1, కొండపిలు పోను దక్షిణాదిలో మిగిలిన కేంద్రాలైన వెల్లంపల్లి, ఒంగోలు-2, పొదిలి, కనిగిరి, కందుకూరు-1, 2, కలిగిరి, డీసీపల్లిలలోనూ బుధవారం నుంచే వేలం ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇదిలాఉండగా తొలివిడత కొనుగోలు ప్రారంభమైన ఒంగోలు-1, కొండపి కేంద్రాల్లో మార్కెట్ నిలకడగా సాగుతోంది. గరిష్ఠ ధర కిలో రూ.230గా కొనసాగుతుండగా 10 నుంచి 15 కంపెనీల బయ్యర్లు కొనుగోళ్లు చేస్తున్నారు.

భావితరాల భవిష్యత్ నాదే

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఉగ్ర



డాక్టర్ ఉగ్ర సమక్షంలో పార్టీలో చేరిన పాతూరు వాసులు

కనిగిరి, మార్చి 4 : కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతోపాటు భావతరాలకు ఉజ్వల భవిష్యత్ అందించే బాధ్యత నాదేనని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక పాతూరులో సోమవారం రాత్రి మన ఊరు - మన ఉగ్ర కార్యక్రమంలో భాగంగా కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలనుద్దేశించి డాక్టర్ ఉగ్ర మాట్లాడారు. పాతూరు ప్రజలు తాము నీటి సమస్యతో అల్లాడిపోతున్నామన్నారు. కొంత మంది ఏళ్లు గడుస్తున్నా తమకు రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోయిందని ఉగ్ర ఎదుట మహిళలు వాపోయారు. కాలనీ కింద ఇళ్ల స్థలం సెంటు ఇస్తే ఏమి సరిపోతుందని డాక్టర్ ఉగ్ర దృష్టికి తీసుకువచ్చారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. రేషన్ కార్డులు లేని వారి పేర్లను నమోదు చేసుకుని ఉండాలని ఆయా వార్డు టీడీపీ నేతలకు సూచించారు. అదేవిధంగా సెంట్ స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న వారు స్థలం వద్దని అధికారులకు ఇస్తే రద్దు చేస్తారన్నారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల స్థలం లేని ప్రతిఒక్కరికీ 2సెంట్ల స్థలాన్ని ఇస్తానని హామీ ఇచ్చారు. జగన్‌రెడ్డి పాలనలో పథకాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించారన్నారు. పథకాల వలన నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగలేదన్నారు. రాష్ట్రంలో పెత్తందారీ వ్యవస్థ పెరిగిపోయిందన్నారు. పేద, బడుగు వర్గాల ప్రజలపై జగన్‌రెడ్డి పన్నులు బాదుడుతో ఆర్థిక ఇబ్బందులు సృష్టించారన్నారు. టీడీపి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేపట్టబోయే సూపర్‌సిక్స్ పథకాలపై ఉగ్ర ప్రజలకు అవగాహన కల్పించారు. జగన్ పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంతో పాటు కనిగిరి ప్రాంతం బాగుండాలంటే బాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉగ్ర అభ్యర్థించారు. కార్యక్రమంలో పాతూరు టీడీపీ నాయకులు బుల్లా బాలబాబు, గుడిపాటి ఖాదర్, బుడ్డెం గౌస్, తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, నాగ, మిన్నా, చింతంకిరణ్, చిలకపాటి ప్రసాద్, బాలకృష్ణ, నాగార్జున, చింతం శ్రీను, హరికృష్ణ, పాశం వెంకట్రావు, హరి, దొరసాని, గడ్డి నరసింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ వీడి టీడీపీలోకి..

డాక్టర్ ఉగ్ర సమక్షంలో పాతూరుకు చెందిన 20 కుటుంబాల వారు సోమవారం వైసీపీని వీడి డాక్టర్ ఉగ్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఉగ్ర కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు సీనియర్లతో కలసి టీడీపీ మేనిఫెస్టోతోపాటు తాను చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఉగ్ర సూచించారు.

బీసీ సదస్సును జయప్రదం చేయాలి

దర్శి, మార్చి 4 : రాష్ట్ర స్థాయిలో మంగళవారం మంగళగిరిలో నిర్వహిస్తున్న జయహో బీసీ సదస్సును జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో బీసీల కోసం చేసిన అభివృద్ధిని వివరించే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ఇరు పార్టీలకు చెందిన రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్లు చెప్పారు. వైసీపీ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయం గురించి వివరించి వచ్చే ఎన్నికల్లో వారికి గుణపాఠం చెప్పేందుకు నిర్వహిస్తున్న ఈ సదస్సులో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు, కురిచేడు మండల టీడీపీ అధ్యక్షుడు పీ నెమలయ్య, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కల్లూరి సుబ్బు, ప్రధాన కార్యదర్శి నీలుశెట్టి నారాయణ, నాయకులు అంకాల వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

కట్టిందొకరు..కటింగ్ ఒకరు!

» ఇరవై ఏళ్ల నాటి కల.. ముస్లిం షాదీఖానా

» టీడీపీ హయాంలోనే పునాదులు, ప్రారంభోత్సవం

» నేడు 2వ అంతస్తు ప్రారంభం

» అంతా తామే పూర్తిచేశామని వైసీపీ గొప్పలు

» నిధులు ఇచ్చింది, పూర్తిచేసింది గత ప్రభుత్వమే

» ఫండ్స్ ఇచ్చిన ఎంపీ మాగుంటకు పిలుపే లేదు

వైసీపీ నేతలు చేయని పనులకు కూడా ఆర్భాటం చేయడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. 2003లో ఒంగోలులో షాదీఖానాకు టీడీపీ ప్రభుత్వం పునాదులు వేయగా, 2019 మార్చి 6న మొదటి అంతస్తుకు ఎమ్మెల్యే హోదాలో దామచర్ల జనార్దన్ ప్రారంభోత్సవం చేశారు. అప్పటికే మునిసిపల్ శాఖమంత్రిగా ఉన్న నారాయణ షాదీఖానాకు రూ.కోటి నిధులు కేటాయించగా చకచకా పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులకు దామచర్ల రూ.1.5కోట్లతో టెండర్లు పిలిచి సిద్ధం చేయగా ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయాయి. అయితే స్థలం కేటాయింపు, పునాదులు నుంచి ప్రారంభోత్సవం వరకు టీడీపీ హయాంలోనే జరగ్గా, షాదీఖానా నిర్మాణం అంతా తామే చేశామని వైసీపీ నేతల గొప్పలు పోవడంపై ఇపుడు చర్చనీయాంశంగా మారింది. అదేవిధంగా నేడు ప్రారంభోత్సవం చేయడం కోసం అధికారులు కూడా హడావుడి చేయడం గమనార్హం.



2019 మార్చి 6న షాదీఖానాను ప్రారంభిస్తున్న అప్పటి ఎమ్మెల్యే జనార్దన్ (ఫైల్)

ఒంగోలు (కార్పొరేషన్), మార్చి 4: జిల్లాకేంద్రమైన ఒంగోలులో ముస్లింల చిరకాల కల షాదీఖానా. నాడు తెలుగుదేశం పార్టీ హయాంలో పునాదులు వేసుకుని, మొదటి అంతస్తు ప్రారంభంతో మొదలైన సంతోషం నేడు పూర్తిస్థాయిలో నెరవేరుతోంది. అదీ కూడా పనులు మొదలైన ఐదేళ్ల తర్వాత. స్థానిక ఒంగోలు నగరంలోని ఊరచెరువులో సుమారు ఎకరా స్థలంలో నిర్మించిన షాదీఖానా ముస్లిం కుటుంబాల శుభకార్యాలకు వేదికగా మారనుంది. అయితే 2003లో అప్పటి గుంటూరు ఎంపీ లాల్‌జాన్ బాషా శంకుస్థాపన చేసి రూ.5లక్షలతో మొదలుపెట్టారు. ప్రస్తుతం రూ.4కోట్లు వ్యయంతో పూర్తిచేసుకుని మంగళవారం ప్రారంభానికి ముస్తాబైంది. ఇదిలా ఉంచితే గడిచిన ఇరవై ఏళ్లు అనేక ఒడుదుడుకులు, అడ్డంకులు మధ్య ఆగి.. సాగింది. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో శంకుస్థాపనకు అప్పటి ఎంపీగా కరణం బలరామకృష్ణమూర్తి, మార్కెటింగ్ శాఖ మంత్రిగా దివంగత దామచర్ల అంజనేయులు, ప్రతిపక్ష ఎమ్మెల్యేగా బాలినేని శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. యక్కల తులసీరావు మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నపుడు ఈ షాదీఖానాకు కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి ఎకరా స్థలాన్ని కేటాయించారు. దాంతో టీడీపీ హయాంలో పునాదులు వేయగా, ఆ తర్వాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పిల్లర్ల దశలో ఉన్న భవనానికి 2వసారి శంకుస్థాపన మాత్రమే చేశారు. కానీ ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదు.

టీడీపీ హయాంలో పూర్తి

ఇదిలా ఉండగా రాజశేఖర్‌రెడ్డి మరణించిన తర్వాత నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి సీఎంగా కందుకూరు శాసనసభ్యులుగా ఉన్న మానుగుంట మహీధర్‌రెడ్డి మునిసిపల్ శాఖ మంత్రిగా రూ.కోటి రూపాయలు మంజూరు చేయించారు. భవన నిర్మాణం పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో చేపట్టగా, మునిసిపల్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేశారు. ఆ తర్వాత దామచర్ల జనార్దన్ ఎమ్మెల్యేగా గెలిచాక మొదటి అంతస్తు భవన నిర్మాణం పూర్తి కోసం రూ.కోటి నిధులను మునిసిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కేటాయించారు. అదేసమయంలో మొదటి అంతస్తు ప్రారంభించిన నేతలు రెండవ అంతస్తుకు మరో రూ.1.5కోట్ల నిధులు కేటాయించి. టెండర్లు కూడా పిలిచారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. తదనంతరం ఎంపీ హోదాలో మాగుంట శ్రీనివాసరెడ్డి తన ల్యాడ్స్ నుంచి మొదటగా రూ.25లక్షలు, ఆ తర్వాత రూ.50లక్షలు మంజూరు చేయించారు. దీంతో మొత్తంగా సుమారు రూ.4కోట్లు మొదటి, రెండవ అంతస్తు భవన నిర్మాణంగా కాగా, నేడు వైసీపీ నేతలు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇప్పటి తెలుగుదేశం పార్టీ హయాంలో కేటాయంచిన ఎకరా స్థలం, భవన నిర్మాణం అంతా తామే చేసినట్లు వైసీపీ నేతలు గొప్పలు పోతున్నారు. దీనిపై వాస్తవాలు తెలిపిన పలువురు ముస్లింలు వైసీపీ తీరుపై పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉంచితే నేడు ప్రారంభోత్సవం వైసీపీ ఆర్భాటపు ప్రచారం నగరంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు షాదీఖానా నిర్మాణానికి ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వని ఆ పార్టీ నేడు ప్రారంభోత్సవం చేయడం విడ్డూరంగా ఉందని పలువురు వెల్లడిస్తున్నారు.

ఎంపీ మాగుంటకు లేని ఆహ్వానం

షాదీఖానా నిర్మాణం కోసం ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తనవంతు సహకారం అందించారు. ఎంపీ నిధుల నుంచి మొదటగా రూ.25 లక్షలు కేటాయించిన ఆయన పనుల్లో జాప్యం జరగకుండా త్వరితగతిన పూర్తి చేసేందుకు ఎంపీ ల్యాడ్స్ నుంచి మరో రూ.50 లక్షలు కేటాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, షాదీఖానా నిర్మాణంలో తనవంతు బాధ్యత నెరవేర్చిన మాగుంటకు మాత్రం ప్రారంభోత్సవం సందర్భంగా కనీస ఆహ్వానం లభించలేదు. మంగళవారం ఊరచెరువులో నిర్మించిన షాదీఖానా ప్రారంభోత్సవానికి మాగుంటకు ఆహ్వానం లేకపోవడంపై ఆయన అనుచరుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు వైసీపీలో కొనసాగిన మాగుంట ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. అయితే నేటికి ఎంపీ పదవిలో ఉన్నప్పటికీ ప్రోటోకాల్ కోసం కూడా ఆయనకు ఆహ్వానం లేదు. అయితే ఈ కార్యక్రమానికి మాగుంటను ఆహ్వానించడానికి వీల్లేదంటూ వైసీపీ నేతలు నుంచి అధికారులపై ఒత్తిడి వచ్చినట్లు సమాచారం. దీనిపై మాగుంట అభిమానులు, పలువురు ముస్లింలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

నిన్ను నమ్మాం జగన్... మోసం చేశావ్!

కలెక్టరేట్ ఎదుట అగ్రిగోల్డ్ బాధితుడు ఆందోళన

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : అగ్రిగోల్డ్ సొమ్ము ఇస్తామని చెప్పిన జగన్ మాటలు నమ్మి రోడ్డున పడ్డానని అగ్రిగోల్డ్ బాధితుడు ఖాసీం ఆవేదన వ్యక్తం చేశారు. దొనకొండ మండలం గంగదేవకొండకు చెందిన ఎ.ఖాసీం సోమవారం కలెక్టరేట్ ఎదుట 'నమ్మాము జగన్... మోసం చేశావ్ జగన్' అంటూ వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2011లో అగ్రిగోల్డ్‌లో రూ.లక్ష ఫిక్స్‌డ్ చేశామని, మరో రూ.2లక్షలు విడతల వారీగా చెల్లించామని తెలిపారు. మరో రెండు నెలల్లో తమ డబ్బులు చేతికొస్తుందన్న సమయంలో అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడిందన్నారు. అయితే జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక జగన్మోహన్‌రెడ్డి అగ్రిగోల్డ్ బాధితులకు రూ.20వేలలోపు వారికి మాత్రమే ఇచ్చారని, మిగిలిన వారిని పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అగ్రిగోల్డ్ బాధితులందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



ప్లకార్డుతో నిరసన తెలుపుతున్న అగ్రి బాధితుడు

తాగునీటిని సరఫరా చేయలేని అసమర్థులు

» మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

» మున్సిపల్ కార్యాలయం ఎదుట టీడీపీ శ్రేణుల ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మార్చి 4 : ప్రజలకు తాగు నీటిని సరఫరా చేయలేని అసమర్థతలో మున్సిపాల్టీ పాలకులు ఉన్నారని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సుమారు 10 రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు అల్లాడుతున్నా పాలకులకు, అధికారులకు పట్టకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట టీడీపీ శ్రేణులతో కలసి ఉగ్ర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు నీటిని సక్రమంగా అందించకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా నీటిని సరఫరా చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సమంజసమని కమిషనర్ రంగారావును ప్రశ్నించారు. ఈ సమయంలో కమిషనర్ మున్సిపాల్టీకి నిధులు లేవని, ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయలేమన్నారు. అవసరమైన వారికి నీటిని ఇస్తామని, కానీ వారు ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడంతో ఉగ్రతో పాటు టీడీపీ శ్రేణులు అవాక్కయ్యారు. సంపులకు ట్యాంకర్లతో నీటిని ఎక్కించే పరిస్థితి లేదని కమిషనర్ తెగేసి చెప్పారు. దీంతో ఉగ్ర కనీసం పేదల కాలనీలకైనా నీటిని సరఫరా చేయాలని కమిషనర్‌ను కోరడంతో ఆయన మౌనంగా ఉండిపోయారు. ఈ సమయంలో స్పందించాల్సిన పాలకులు కార్యాలయంలో పత్తా లేకుండా పోయారు. దీంతో టీడీపీ శ్రేణులు మున్సిపాల్టీ అసమర్థ పాలనపై నిరసిస్తూ నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతపట్టి కార్యాలయం ఎదుట బైఠాయించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ నీటి సమస్యను ఉన్నతాధికారులకు తెలియచేసి సాధ్యమైనంత వరకు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కార్యక్రమంలో వీవీఆర్ మనోహరరావు (చిరంజీవి), తమ్మినేని శ్రీనివాసులురెడ్డి, ఫిరోజ్, రోషన్ సందాని, గండికోట రమేష్, నజిముద్దీన్, చిలకపాటి లక్ష్మయ్య, తెలుగుమహిళలు కరణం అరుణ, మాజీ కౌన్సిలర్లు షేక్ వాజిదాబేగం, శ్రీలత, తులసి, దొరసాని, స్వప్న, నీరజ, అమ్ములమ్మ, వెంకటలక్షమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

డ్వామా ఉద్యోగుల ఆందోళనలు

» నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు

» ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



బేస్తవారపేటలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా)లో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లావ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉపాధి హామీ పథకం ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 700 మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ ఉద్యమంలో భాగస్వామ్యులయ్యారు. కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, బేసిక్ టెక్నికల్ అసిస్టెంట్లు ఈ ఆందోళనలో చేపట్టారు. మండలకేంద్రాల్లో ఉద్యోగులు నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. ఉపాధి హామీ పథకంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగులకు గ్రేడ్స్ ఫిక్స్ చేయడంతోపాటు కేడర్ ఫిక్స్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పీఆర్సీతో కూడిన వేతనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తోందని జేఏసీ సెక్రటరి సురేష్ తెలిపారు.

ఆదర్శనీయుడు బీఎంసీ

ప్రథమ వర్ధంతి సభలో టీడీపీ కనిగిరి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ ఉగ్ర, సురేష్



బీఎంసీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ ఉగ్ర, సురేష్

పామూరు, మార్చి 4 : ముక్కుసూటితనం గా ఉంటూ, ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ కార్యకర్తలకు అండగా ఉన్నతమైన రాజకీయాలు నడిపిన బొల్లా మాల్యాద్రి చౌదరి (బీఎంసీ) అందరికీ ఆదర్శంగా నిలిచారని కనిగిరి, ఉదయగిరి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, కాకర్ల సురేష్ కొనియాడారు. టీడీపీ నేత, జడ్పీటీసీ మాజీ సభ్యుడు, మహాలక్ష్మి మిల్క్ ప్రొడెక్ట్ అధినేత స్వర్గీయ బొల్లా మాల్యాద్రిచౌదరి ప్రథమ వర్ధంతి కార్యక్రమం మహాలక్ష్మి మిల్క్ డెయిరీ ఆవరణలో కుటుంబ సభ్యులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాపసభ టీడీపీ పట్టణ ఎన్నికల కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులు గా పాల్గొన్న డాక్టర్ ఉగ్ర, సురేష్, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి బీ ఎంసీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసమే టీడీపీ, జనసేన పార్టీలు ఒక్కటయ్యాయన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు తొలి జాబితాలోనే మా ఇద్దరి పేర్లు ప్రకటించడం నమ్మకానికి నిదర్శనమన్నారు. స్వచ్ఛమైన రాజకీయం, సేవాగుణం, మానవత్వంతో బీఎంసీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారున్నారు. ఆయనలేని లోటు పార్టీకి తీరనిదని, టీడీపీ గెలిపించడమే ఆయనకు ఘన నివాళి అని పేర్కొన్నారు. బీ ఎంసీ ఆశయాల సాధనకు అందరం కృషి చేద్దామన్నారు. బీఎంసీ సతీమణి, జడ్పీటీసీ మాజీ సభ్యులు బొల్లా మహాలక్ష్మమ్మ, కుమారుడు ఎంపీటీసీ సభ్యుడు బొల్లా నరసింహారావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ జీ దశరథరాములు, కోటపాటి జనార్దనరావు, ఇరిగినేని రవీంద్రబాబు, రాయవరపు మాల్యాద్రిచౌదరి, గుర్రం వెంకటేశ్వర్లు, సాయినందిని మిల్క్ డెయిరీ ఎండీ చల్లగుండ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, సయ్యద్ అమీర్‌బాబు, వైప్రసాద్‌రెడ్డి, షేక్ ఖాజారహంతుల్లా, యారవ శ్రీనివాసులు, డాక్టర్ గద్దె ఏడుకొండలు, డాక్టర్ శ్రీచరణ్, ఎం పీటీసీ సభ్యుడు పోలినేని శ్రీనివాసులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ ఫోర్‌మెన్ కమిటీ సభ్యుడు ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా, ఇర్రి కోటిరెడ్డి, పందిటి హరీష్, సాయిబాబా దేవస్థాన చైర్మన్ పబ్బర్తి వెంకటసుబ్బయ్య, పోకా రవిశంకర్, ఎం.రమణయ్య, పోకా వినోద్, చున్నయ్య ఏ నరసింహులు, జనార్దనరావు, సుబ్బారావు, పువ్వాడి వెంకట్‌చౌదరి, దేవరపు మాల్యాద్రి, శ్రీరాం శ్రీనివాసులు, దరిశి రాము, ఎస్.సాంబయ్య డోలా శేషాద్రి, నీరుకట్టు మాల్యాద్రి, జాజం వెంకటేశ్వర్లు, మార్నేని రామకృష్ణ, పారా వెంకటేశ్వర్లు, తో పాటు బీఎంసీ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

7న జడ్పీ సర్వసభ్య సమావేశం

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 4 : జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 7వతేదీ మధ్యాహ్నం ఒంటి గంటకు పాత జిల్లా పరిషత్ సమావేశపు హాలులో జరుగుతుందని జడ్పీ సీఈవో జాలిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ వెంకాయమ్మ అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తారని తెలిపారు.

కరాటేలో పామూరు విద్యార్థుల సత్తా

పామూరు, మార్చి 4 : చిలకలూరిపేటలో ఆదివారం శ్రీవాసవీ గ్రాండ్ షాపింగ్ మాల్‌లో జరిగిన కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో పామూరు విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీలో ప్రతిభ చూపి పతకాలను సాధించినట్లు కరాటే మాస్టర్ అబ్దుల్ వహీద్ తెలిపారు. ఇండియా అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో పామూరుకు చెందినచాంపియన్స్ కరాటే స్పోర్ట్స్ క్రీడాకారులు పాల్గొన్నారు.

డీసీఎంఎస్‌పై పిడుగు..!

» పాలకవర్గం రద్దుకు నోటీసులు

» బిజినెస్ మేనేజర్‌కు తాఖీదు

» ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్




ఒంగోలు(విద్య), మార్చి 4 : జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్)పై మరో పిడుగు పడింది. ఇప్పటికే భారీగా నిధులు గోల్‌మాల్ వ్యవహారంలో అందరూ తలలు పట్టుకుంటుంటే మరోవైపు సొసైటీ పాలకవర్గం రద్దుకు కలెక్టర్ దినేష్‌కుమార్ నోటీసులు జారీచేశారు. ఏపీ సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 34(1) ప్రకారం సొసైటీ పాలకవర్గాన్ని ఎందుకు రద్దుచేయకూడదో వారంరోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని ఆ ఉత్తర్వుల్లో కలెక్టర్ పేర్కొన్నారు. డీసీఎంఎస్‌లో జరిగిన భారీ కుంభకోణంపై కలెక్టర్ సోమవారం జిల్లా సహకార శాఖ అధికారితో సమీక్ష నిర్వహించారు. సొసైటీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న వ్యక్తి 2023 నవంబరు 15 నుంచి విడతల వారీగా రూ.3.5 కోట్లు డ్రా చేసి తన సొంత బ్యాంకు ఖాతాకు మళ్లించడం, మళ్లీ విడతల వారీగా రూ.2.26 కోట్లు ఐపీఎల్ ఖాతాకు జమచేయడం మరో రూ.73 లక్షలు గోల్‌మాల్ చేయడంపై కలెక్టర్‌కు వివరించారు. ఆ తనార్వాత విషయం తెలిసి పాలకవర్గం, డీసీఓ, ఐపీఎల్, పొగాకు బోర్డు అధికారులు ఒత్తిడి మేరకు అకౌంటెంట్ ఫిబ్రవరిలో మరో రూ.20లక్షలు ఐపీఎల్‌కు జమచేశారు. ఇప్పటికి ఇంకా రూ.53 లక్షలు అకౌంటెంట్ నుంచి రాబట్టాల్సి ఉంది.

పాలకవర్గానికి నోటీసులు

డీసీఎంఎస్‌లో జరిగిన కుంభకోణం నేపథ్యంలో సొసైటీ పనితీరు బాగా లేదని కలెక్టర్ నిర్ధారణకు వచ్చారు. దీంతో సొసైటీ పాలకవర్గాన్ని రద్దుచేయాలని నిర్ణయించి ఆ మేరకు సంజాయిషీ నోటీసులు జారీచేశారు. ఈమేరకు సొసైటీ అధ్యక్షులు రావి పద్మావతి, సూరసాని మోహనరెడ్డి, స్వర్ణ వంశీకృష్ణ, షేక్ హుస్సేన్, సారె వెంకటనాయుడు, గంగవరపు శేరమ్మ, వేమిరెడ్డి చెన్నారెడ్డిలకు కలెక్టర్ నోటీసులు జారీచేశారు. ఈ నోటీసులకు వారంరోజుల్లో సంజాయిషీ ఇవ్వకపోతే తప్పు చేసినట్లు నిర్ధారించి సొసైటీ పాలకవర్గాన్ని రద్దు చేస్తామని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలాగే భారీ మొత్తంలో నిధులు దారిమళ్లుతున్న సొసైటీ బిజినెస్ మేనేజరుగా పనిచేస్తున్న సి.సతీష్ చోద్యం చేస్తున్నారంటూ డీసీఓ రాజశేఖర్ నోటీసులు జారీచేశారు.

ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
3
శ్రీపొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
మంగళవారం 5 మార్చి 2024



వేరుశనగ రూ.6,377

- కనీస మద్దతు ధర ప్రకటన
- నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ : కలెక్టర్

నెల్లూరు (వ్యవసాయం), మార్చి 4 : జిల్లాలో కనీస మద్దతు ధరతో వేరుశనగ సేకరణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కొనుగోలు కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 4273 ఎకరాల్లో వేరుశనగ పంట సాగులో ఉన్నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాల మేరకు క్వింటంకు రూ.6,377 కనీస మద్దతు ధర ప్రకటించినట్లు చెప్పారు. ఈ మేరకు మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, 25వ తేదీ వరకు సీఎం యాప్, రైతు భరోసా కేంద్రాలలో రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రం పరిధిలో కనీస మద్దతు ధర కన్నా తక్కువగా మార్కెట్‌లో ఉంటే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో మార్క్‌ఫెడ్ డీఎం పవన్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ సాంబశివరారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, జిల్లా సహకార అధికారి సుధాభారతి తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవ వైభోగం

- మూలస్థానేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నెల్లూరు (సాంస్కృతికం), మార్చి 4 : నగరంలోని మూలస్థానేశ్వరాలయంలో సోమవారం ఉదయం ధ్వజారోహణంతో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా మూలస్థానేశ్వరుడికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, శివపార్వతులకు పూజలు విశేష పూలంగిసేవలు జరిగాయి. ధ్వజారోహణం అనంతరం కోడి ముద్దలను సంతానం లేని మహిళలకు పంపిణీ చేశారు. సాయంత్రం విశేష అలంకార పూజలు, పూలంగి సేవలు జరిగాయి. రాత్రి సింహ వాహనంపై ఆదిదంపతులు కొలువుదీరి భక్తులను కటాక్షించారు. ఆలయ చైర్మన్ వెంకటేశ్వరెడ్డి, ఈవో వేణుగోపాల్, ధర్మకర్తలు, ఉభయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- అన్నపూర్ణ సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ఉదయం ధ్వజారోహణం, రాత్రి సింహవాహన సేవలు జరిగాయి. తరలివచ్చిన భక్తులు స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. అలాగే, ఉమామహేశ్వరస్వామి ఆలయంలో ఉదయం మహాన్యాస పూర్వక అభిషేకాలు, రాత్రి పూలంగిసేవ, పూజలు జరిగాయి.



సింహ వాహనంపై ఆదిదంపతులు

మూలస్థానేశ్వరాలయంలో ధ్వజపటం ఎగరేస్తున్న పండితులు



ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతులకు పల్లకిసేవ



విద్యుద్దీప వెలుగుల్లో మూలస్థానేశ్వర ఆలయం

ట్రాన్స్‌పోర్టు పన్ను ఎగ్గొట్టారని అభియోగం

టీడీపీ నాయకులు, ఇతరుల ఇళ్లలో పోలీసుల సోదాలు

పన్ను కోసమా..

పైసల కోసమా!?

టీడీపీ నేత నారాయణ అల్లుడిపై కేసు నమోదు

రాజకీయ వర్గాల్లో కలకలం.. కక్ష సాధింపుగా ఆరోపణలు

నెల్లూరు నగర టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణను ఏదోరకంగా కేసులో ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దాడులకు రకరకాల కారణాలు చూపి.. నారాయణను దోషిగా చిత్రీకరించే ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయి. పన్ను ఎగ్గొట్టారనే సాకుతో సోమవారం పలువురు టీడీపీ నాయకులు, సానుభూతిపరులు, ఆడిటర్ల ఇళ్లపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు దాడులు కొనసాగాయి. ఎటువంటి సెర్చ్ వారెంట్ లేకుండా, నోటీసు ఇవ్వకుండా పెద్ద ఎత్తున పోలీసులు సోదాలు నిర్వహించడం రాజకీయంగా కలకలం రేపింది.



స్వాధీనం చేసుకున్న నగదును పరిశీలిస్తున్న ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి

నెల్లూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నారాయణ విద్యాసంస్థల బస్సులకు పన్ను చెల్లింపులో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ రికార్డుల కోసం అంటూ సోమవారం నెల్లూరులో ఈ వ్యవహారానికి ఏమాత్రం సంబంధం లేని వారి ఇళ్లపై పోలీసులు దాడులు చేశారు. మధ్యాహ్నం దాకా జరిగిన సోదాల్లో లెక్కల్లోకి రాని రూ.1.81 కోట్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. రాంజీనగర్‌లోని ఏల్చూరు వెంకట గిరీష్ ఇంట్లో రూ.1.06 కోట్లు, హరనాథపురంలోని బోయిళ్ల ప్రసాద్ ఇంట్లో రూ.20.50 లక్షలు, రామలింగాపురంలోని కోట గురుబ్రహ్మం నివాసంలో రూ.25.55 లక్షలు, చింతారెడ్డిపాలెంలోని నారాయణ స్టాఫ్ క్వార్టర్స్‌లోని ఓ ఇంట్లో రూ.29.45 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అలానే టీడీపీ మహిళా నేత ముప్పాళ్ల విజేత నివాసంలో కూడా పోలీసులు సోదాలు చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (డీటీసీ) బీ చందర్ ఫిర్యాదు మేరకు నారాయణ అల్లుడు పునీత్ కొత్తపపై బాలాజీ నగర్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.



నెల్లూరులో టీడీపీ నేత విజేత ఇంటి ముందు పోలీసులు

- **ఎన్నికల డబ్బుల కోసమేనా!?**

రికార్డుల ఆధారంగా బాధ్యులపై నేరుగా కేసులు నమోదు చేసే అవకాశం ఉండగా, నారాయణ ఎడ్యుకేషన్ సొసైటీకి ఏమాత్రం సంబంధం లేని వారి ఇళ్లలో సోదాలు చేశారనే ప్రశ్నకు పలు రకాల సమాధానాలు వినిపిస్తున్నాయి. ఎన్నికల డబ్బులు దొరుకుతాయనే ఉద్దేశంతోనే వీరి ఇళ్లలో సోదాలు చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. మూడు రోజుల క్రితం పొంగూరు నారాయణ ఎన్నికల కోసం వందల కోట్ల రూపాయలను పోగు చేసి నెల్లూరులో భద్రపరిచారంటూ అధికార పార్టీకి అనుకూల మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ నిధులను స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో స్కూలు బస్సుల రికార్డుల పేరుతో నారాయణకు పరిచయస్తులు, ఉద్యోగులు, సన్నిహితుల ఇళ్లపై దాడులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడుల్లో పెద్దగా నగదు దొరక్కపోవడంతో ప్లేటు మార్చి రవాణా పన్ను ఎగ్గొట్టారనే సాకు చూపించారని అనుకొంటున్నారు. ఇటీవల జరిగిన సంఘటన పై ఆరోపణలకు బలం చేకూర్చుతుంది.

- **డీటీసీ ఫిర్యాదుతోనే : ఎస్పీ**

ఈ సోదాల వివరాలను ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, డీటీసీ చందర్ విలేకరులకు వెల్లడించారు. 'డీటీసీ నుంచి వచ్చిన రిపోర్టు ఆధారంగా నారాయణ అల్లుడు పునీత్‌పై కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టాం. నారాయణ విద్యాసంస్థలకు అనుబంధంగా ఎన్‌స్పైరా మేనేజ్‌మెంట్ సర్వీసెస్ అనే సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పునీత్ ఈ ఎన్‌స్పైరా మేనేజ్‌మెంట్ సంస్థకు, నారాయణ విద్యాసంస్థలకు డైరెక్టర్‌గా ఉన్నారు. గత జూన్‌లో నారాయణ సంస్థతో ఎన్‌స్పైరా 92 బస్సులు అద్దె రూపంలో సమకూర్చేలా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమం లో 92 బస్సుల కొనుగోలుకు ఎన్‌స్పైరా సంస్థ ధనలక్ష్మీ ఆటో ఏజెన్సీస్ సంస్థకు రూ.20.68 కోట్లకు ఇం డెంట్ పెట్టింది. రూ.4.48 కోట్లు జీఎస్టీ కూడా చెల్లిం చింది. తర్వాత ఇదే కంపెనీ ఈ జీఎస్టీను క్లెయిమ్ చేసుకుంది. కానీ ఇన్‌వాయిస్ మాత్రం నారాయణ విద్యాసంస్థల పేరుతో తీసుకున్నారు. రిజిస్ట్రేషన్ కో సం రవాణా శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకు నే సమయంలో డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి నారా యణ విద్యాసంస్థల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించా రు. నారాయణ విద్యాసంస్థలే ఈ బస్సులను కొన్న ట్లుగా రవాణా శాఖ అధికారులకు చూపించారు. ఆ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్న బస్సులకు ఆ సంస్థ నుంచి ఎన్‌స్పైరా సంస్థకు అద్దె చెల్లిస్తున్నారు. సాధారణంగా విద్యాసంస్థల బస్సులకు తక్కువ ట్యాక్స్ చెల్లిస్తారు. కానీ స్టేజ్ క్యారియర్ బస్సులకు ఎక్కువ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. గత జూన్ నుంచి ఈ 92 బస్సులకు రూ.22 లక్షలు ట్యాక్స్ కట్టారు. కానీ వాస్తవానికి రూ.10 కోట్లకుపైగా కట్టాలి. ఇలా ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా రవాణా శాఖను మోసం చేయడంపై విచారణ జరుపుతున్నాం. ఈ క్రమంలోనే పలువురు ఇళ్లల్లో సోదాలు నిర్వహించగా రూ.1.81 కోట్లు లెక్కలు లేని నగదును గుర్తించాం. దీనిని ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగిస్తున్నాం. ఈ మొత్తానికి లెక్కలు చూపి తిరిగి తీసుకెళ్లవచ్చు' అని ఎస్పీ వెల్లడించారు.

- **పోలీసు వాదనలో బలముందా!?**

ఎన్‌స్పైయిరా, నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ రెండూ పొంగూరు నారాయణకు చెందిన వేర్వేరు సంస్థలు. పోలీసులు చేసిన అభియోగాల్లో ఏమాత్రం పసలేదని, వేధింపుల కోసం ఈ కారణాలను వెతుకున్నారని ఎడ్యుకేషన్ సొసైటీ ఆరోపిస్తోంది. ఏడాదిన్నర క్రితం వరకు సొసైటీకి అవసరమైన బస్సులను సొసైటీ నిధులతోనే కొనుగోలు చేసింది. అయితే విద్యాసంస్థల విస్తరణ, పెరిగిన అవసరాల దృష్ట్యా అదనపు బస్సులు కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఇందుకు సరిపడా నిధులు సొసైటీలో లేని కారణంగా సిస్టర్ కన్‌సన్ అయిన ఎన్‌స్పైయిరా సంస్థ నిధులతో 92 బస్సులను కొనుగోలు చేసి, ఒక్కో బస్సుకు నెలకు రూ.20వేలు చొప్పున సొసైటీకి అద్దెకు ఇచ్చింది. ఎడ్యుకేషనల్ ట్రాన్స్‌పోర్టు యాక్ట్ ప్రకారం తప్పనిసరిగా ఆ విద్యాసంస్థ పేరు మీద వాహనం రిజిస్టర్ అయి ఉండాలి. దీని ప్రకారం ఎన్‌స్పైయిరా సంస్థ కొన్న 92 బస్సులను ఎడ్యుకేషన్ సొసైటీకీ పదేళ్ల లీజుకు ఇవ్వడంతోపాటు ఎడ్యుకేషన్ ట్రాన్స్‌పోర్టు రూల్స్ ప్రకారం సొసైటీ పేరుతో రిజిస్టర్ చేయించింది. ఇందులో చట్ట వ్యతిరేకత ఎక్కడుందన్నది టీడీపీ నాయకులు, నారాయణ విద్యాసంస్థ ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

- ఇక ప్రభుత్వానికి పన్ను ఎగ్గొట్టిందనే అభియోగాల విషయానికి వస్తే ఎడ్యుకేషన్ సొసైటీ చట్ట ప్రకారం రవాణా శాఖకు ఎంత టాక్స్ చెల్లించాలో అంత చెల్లిస్తూ వస్తోంది. చట్ట ప్రకారం బస్సులు ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో రిజిస్టర్ అయినప్పుడు, విద్యార్థుల రవాణాకే వినియోగిస్తున్నప్పుడు ఎడ్యుకేషన్ ట్రాన్స్‌పోర్టు రూల్స్ ప్రకారం ఒక సీటుకు రూ.150 పన్ను చెల్లిస్తారు కానీ ఆల్ ఇండియా పర్మిట్ కింద 3వేల పైచిలుకు పన్ను ఎందుకు చెల్లించాలనేది నారాయణ ఎడ్యుకేషన్ సొసైటీ వాదిస్తోంది. ఒకవేళ నిజంగా పన్ను చెల్లింపులో హెచ్చు తగ్గులు ఉన్నప్పుడు, నోటీసులు ఇచ్చి వివరణ కోరాలి. కానీ, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, ఒక్కసారిగా దాడులు చేసి కేసులు నమోదు చేయడం ఖచ్చితంగా వేధింపుల్లో భాగమేనని ఎడ్యుకేషనల్ సొసైటీ ఉద్యోగులు, సభ్యులు అంటున్నారు.



విజేత నుంచి వివరాలు నమోదు చేసుకుంటున్న పోలీసులు

సొసైటీ పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

విద్యాసంస్థలకు నడుస్తున్న బస్సులన్నీ ఆ విద్యా సొసైటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎన్‌స్పైరా సంస్థనే బస్సులను కొనుగోలు చేసినా ఆ సంస్థతో నారాయణ విద్యాసంస్థలు ఒప్పందం కుదుర్చుకుందని చెప్పారు. ఆ ఒప్పందం ప్రకారం రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొన్నారు. పలానా చట్టం ప్రకారం ట్యాక్స్ తక్కువ కడుతున్నారని నోటీసు ఇస్తే, దానిని పరిశీలించి నిజంగానే కట్టాల్సి ఉంటే కడుతామని అన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ట్యాక్స్ పేరుతో టీడీపీ నాయకులు, నారాయణ స్టాఫ్ ఇళ్లల్లో సోదాలు నిర్వహించడం దారుణమన్నారు. రెచ్చగొట్టేకొద్దీ నారాయణ ఇంకా కసిగా పని చేస్తారని, రానున్న ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డికి దారుణ ఓటమి ఖాయమని వ్యాఖ్యానించారు.

- విజయభాస్కర్‌రెడ్డి, నారాయణ విద్యాసంస్థల జీఎం



సోదాల వివరాలు వెల్లడిస్తున్న కోటంరెడ్డి, పక్కన విజయభాస్కరరెడ్డి తదితరులు

వైసీపీ బెదిరింపులకు భయపడం : కోటంరెడ్డి

టీడీపీ నేతల ఇళ్లలో దాడులు చేస్తూ భయపెట్టాలని చూస్తున్నారని, వైసీపీ ప్రభుత్వ బుడ్డ బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం రాత్రి నెల్లూరులోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బస్సులకు పన్ను చెల్లించలేదన్న సాకుతో టీడీపీ నేతలు, వ్యాపారులు, ఆడిటర్ల ఇళ్లల్లో దాడులు చేయడం దుర్మార్గమని ఖండించారు. ఐపీఎస్ అధికారులు కొల్లి రఘురామిరెడ్డి, సీతారామాంజనేయుల ఆదేశాలతో కొందరు పోలీసులు దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఇద్దరు పోలీసు అధికారులు వైసీపీ కండువాలు వేసుకొన్నట్లు ప్రవర్తిస్తున్నారని, వారిద్దరి జాతకాలను త్వరలో బట్టబయలు చేస్తానని ప్రకటించారు.



విజేతను పరామర్శిస్తున్న అబ్దుల్ అజీజ్

పోలీసుల తీరుపై ఆగ్రహం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), మార్చి 4: తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల విజేత నివాసంలో పోలీసులు సోదాలను టీడీపీ, జనసేన నాయకులు ఖండించారు. సోమవారం రాంజీనగర్‌లోని విజేత నివాసానికి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ చేరుకొని ఆమెను పరామర్శించారు. టీడీపీ నాయకులను పోలీసుల ద్వారా ఎన్ని భయభ్రాంతులకు గురి చేసినా భయపడేది లేదని, మరో రెండు నెలల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రజా ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు.

- టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, విజేతను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం చెప్పిందని అధికారులు గుడ్డిగా చేయకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అని తెలిపారు.
- గుప్తాపార్కు సెంటర్‌లో టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో వైసీపీ భూస్థాపితం అయ్యే పరిస్థితి చూసి తాడేపల్లి కొంపలో జగన్‌కు తడిసి పోతోందన్నారు.
- జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ విలేకరులతో మాట్లాడుతూ నారాయణపై మూడు నెలల్లో మూడుసార్లు ప్రభుత్వం నుంచి రైడ్‌లు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా నారాయణ విజయాన్ని ఆపలేరన్నారు.

నారాయణే లక్ష్యంగా రాజకీయ కక్ష సాధింపు

- **టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి**

నెల్లూరు (వైద్యం) : టీడీపీ నేత పొంగూరు నారాయణే లక్ష్యంగా రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. టీడీపీ నేతల ఇళ్లలో పోలీసులు దాడులు నిర్వహించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగు మహిళా నేత విజేతరెడ్డి ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ విజేత ఇంట్లోకి పోలీసులు చొరబడి కుటుంబ సభ్యులకు భయభ్రాంతులకు గురిచేశారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి రావటం ఖాయమని, తమ టీడీపీ కార్యకర్తల జోలికి వస్తే ఎవరినీ విడిచి పెట్టమని హెచ్చరించారు. అనంతరం 5వ డివిజన్‌లో బాబూష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి తిరిగి నారాయణను గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు నెల్లూరు పర్యటనతో తాడేపల్లి ప్యాలెస్ వణికిపోతోందని ఎద్దేవా చేశారు. ఆయన వెంట టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల మధు, వెంకారెడ్డి, దర్శి ప్రసాద్, శశికుమార్, బాలిరెడ్డి, గంగాధర్, కరీముల్లా, మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఊరిస్తున్న ధరలు

పెరిగిన పొగాకు దిగుబడులు

ఆశల పల్లకిలో రైతులు

వలేటివారిపాలెం, మార్చి 4 : కర్ణాటకలో పొగాకు ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో మన రాష్ట్రంలో కూడా ధరలు బాగుండవచ్చని రైతుల ఆశాభావంతో ఉన్నారు. కర్ణాటకలో 100 మిలియన్ కిలోల అమ్మకాలకు అనుమతులు ఇవ్వగా, ఇప్పటి వరకు 80 మిలియన్ కిలోల అమ్మకాలు మాత్రమే జరిగాయని బోర్డు అధికారులు తెలిపారు. మరో నాలుగైదు మిలియన్ కిలోల పొగాకు రైతుల వద్ద ఉండవచ్చని వారు చెబుతున్నారు. ఈ నెలాఖరుకు కర్ణాటకలో అమ్మకాలు పూర్తయ్యే అవకాశం ఉంది. ఆ రాష్ట్రంలో ఇప్పటి వరకు సరాసరిన ధర కిలో రూ.249 పలికింది. మీడియం లోగ్రేడ్ కూడా కిలోకి రూ.230 ధర లభించింది. అక్కడ వంద మిలియన్ కిలోలకు అనుమ తులు ఇచ్చినా, వాతావరణం అనుకూలించకపోవడంతో ఇప్పటి వరకు 80 మిలియన్ కిలోల దిగిబడి మాత్రమే వచ్చింది. ఈ పరిణామాలన్నీ రాష్ట్రంలోని రైతులను ఊరిస్తున్నాయి.

- **భారీగా దిగుబడులు**

ఈ ఏడాది వలేటివారిపాలెం మండలంలో వాతావరణం అనుకూలించక పొగాకు నాట్లు ఆలస్యమయ్యాయి. పలు గ్రామాల్లో రెండు సార్లు నాట్లు వేశారు. వర్షాలు లేకపోయినా రైతులు వాగులు, వంకలు, బోర్ల ద్వారా వ్యయప్రయాసల కోర్చి పొగాకు తోటలను బాగా పెంచారు. దీంతో దిగుబడి కూడా బాగా వచ్చింది. సరాసరిన నల్లరేగడి నేలలో ఎకరాకు 10 క్వింటాళ్లు, ఎర్రరేగడి నేలల్లో ఎకరాకు 8 క్వింటాళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం పొగాకు క్యూరింగ్ దశలో ఉంది. ఈ ఏడాది రాష్ట్రంలో 142 మిలియన్ కిలోలకు అనుమతులు ఇచ్చారు. ఎర్రరేగడి నేలలో బ్యారన్‌కు 36.50 క్వింటాళ్లు, నల్లరేగడి పొలాల్లో 35.50 క్వింటాళ్లకు అనుమతులు ఇచ్చారు. అయితే కందుకూరు 2వ వేలం కేంద్రం పరిధిలోని గ్రామాల్లో అధికారికంగా 17,258 ఎకరాల్లో పొగాకు నాట్లు వేశారు అనధికారికంగా మరో 2,000 ఎకరాలలో నాట్లు వేసినట్లు అంచనా. దీంతో దిగుబడి కూడా భారీగా పెరిగింది. బ్యారన్‌కు 35 క్వింటాళ్ల వరకూ బోర్డు అనుమతించింది. దీనిపై 10 శాతం అపరాధ రుసుం లేకుండా అదనంగా అమ్ముకోవచ్చు. అంతకన్నా ఎక్కువగా ఉత్పత్తి అయితే అపరాధ రుసుం తప్పదు. రెండేళ్లుగా ధరలు బాగుండటంతో ఈ ఏడాది రైతులు సాగు విస్తీర్ణం పెంచారు. మొత్తానికి ఈ ఏడాది పొగాకు ధరలు ఆశాజనకంగానే ఉన్నాయి.



సోమశిలలో 15.538 టీఎంసీల నిల్వ

అనంతసాగరం, మార్చి 4 : సోమశిల పూర్తిసామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా, సోమవారం నాటికి జలాశయంలో 15.538 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 2,500, ఉత్తర కాలువకు 600, దక్షిణ కాలువకు 450 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

గూడు కల్పించండి సారూ!

పక్షవాతంతో సర్వం కోల్పోయిన తనకు గూడు కల్పించి ఆదుకోవాలని బుచ్చిరెడ్డిపాళెంకు చెందిన సుబ్రహ్మణ్యం అధికారులను వేడుకున్నాడు. తన భార్య సమాధానమ్మతో కలిసి కలెక్టరేట్‌లోని 'స్పందన' కార్యక్రమానికి విచ్చేసిన ఆయన డీఆర్వో లవన్న ఎదుట తన గోడును వెల్లబుచ్చుకున్నారు. దీంతో స్పందించిన డీఆర్వో సిఫారసుతో బాధితులు బుచ్చి తహసీల్దారు వద్దకు వెళ్లారు. తాను పరిశీలించి నివేదిక పంపుతానని తహసీల్దారు చెప్పడంతో 90 రోజుల్లో మంజూరు చేసే ఇంటి స్థలం కోసం రెండేళ్లుగా దరఖాస్తు చేసుకుంటున్నా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన చెందారు. ఈ కాలంలో ఆరుగురు తహసీల్దార్లుగా మారారని, తమకు ఇంటి స్థలం మాత్రం మంజూరు కాలేదన్నారు. సమాధానమ్మ మాట్లాడుతూ అంబేద్కర్‌నగర్‌లో సొంతిల్లు అమ్మి తనభర్తకు వైద్యం చేయించానని, ప్రస్తుతం అద్దె ఇంట్లో ఉంటున్నట్లు తెలిపారు. పైసా సంపాదనలేక, అద్దె కూడా చెల్లించలేని తమకు ఇంటి స్థలం మంజూరు చేయాలని వేడుకుంది.

- బుచ్చిరెడ్డిపాళెం



డీఆర్వోకు మొరపెట్టుకుంటున్న సుబ్రహ్మణ్యం దంపతులు



కలెక్టరేట్‌లో ఆందోళన వ్యక్తం చేస్తున్న వీవోఏలు

వీవోఏలకు 'కాలపరిమితి' వద్దే వద్దు!

ఏపీ వెలుగు వీవోఏల మూడేళ్ల కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన 'స్పందన'లో కలెక్టర్ హరినారాయణన్‌కు వినతిపత్రం ఇచ్చారు. అంతకముందు కలెక్టరేట్‌లో వీవోఏలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ వీవోఏలకు హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, స్వావలంభన నగదును తిరిగి సభ్యులకు చెల్లించాలని కోరారు. గ్రామ సంఘాల నుంచి చెల్లించాల్సిన రూ.2వేల బకాయిలతోపాటు గుర్తింపు కార్డులు, యూనిఫాం ఇవ్వాలని తెలిపారు. పొదుపు మహిళలకు రూ. 20 లక్షల వరకు సున్నా వడ్డీతో రుణాలు ఇవ్వాలన్నారు.

- నెల్లూరు (వైద్యం)

పేట దర్గా.. పర్యాటక కేంద్రంగా మారేనా?



ఏఎస్‌పేటలోని దర్గా

ఏఎస్ పేట, మార్చి4: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఏఎస్‌పేట దర్గా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని నాయకులు, అధికారులు చెబుతున్న మాటలు కలగా మిగులుతున్నాయి. ఎన్నికల వేళ పాలకులు వచ్చి పర్యాటక కేంద్రంగా మారుస్తామని హామీ ఇస్తున్నారే తప్ప అమలుకు నోచు కోవడం లేదు. దర్గాలో మొక్కులు తీర్చుకునేందుకు జిల్లా నుంచే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతా నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, అస్సాం, చత్తీస్‌ఘడ్ రాష్ట్రల నుంచి భక్తులు వస్తారు.అయితే ఈ దర్గాలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. గ్రామంలో కనీసం బస్టాండ్, మరుగుదొడ్ల సౌకర్యం లేదు. ఈ సమస్యతో దూర ప్రాంతాల యాత్రికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైె పాలకులు స్పందించి పేట దర్గాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని గ్రామస్థులు, భక్తులు కోరుతున్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

సీతారామపురం, మార్చి 4: పడమటి రొంపిదొడ్లకు చెందిన ఇర్ల చిన్నక్క గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్యం నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదే గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త బండ్ల హరికృష్ణ పార్టీ నియోజకవర్గ నాయకులు బొగినేని కాశీరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సోమవారం మహిళకు రూ.5వేలను అందజేశారు. వీరి వెంట పాలిశెట్టి శ్రీనివాసులు, కాశీ రత్నయ్య శ్రీనివాసులు, అశోక్ పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయండి



ఆలూరి వెంకటసుబ్బయ్య

సీతారామపురం, మార్చి 4: మంగళగిరిలోని నాగార్జున యూ నివర్సిటీలో మంగళవారం జరిగే బీసీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం కుమ్మరి శాలివాహన సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు ఆలూరి వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరిగే సభకు ముఖ్య అతిథులుగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో నారా లోకేష్ హాజరవుతారని చెప్పారు.

ఏపీపీకి అభినందనలు

ఉదయగిరి రూరల్: జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ సుకన్యకు సోమవారం పలువురు కోర్టు సిబ్బంది, పోలీసులు అభినందనలు తెలిపారు. శనివారం గుంటూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ సదస్సులో సుకన్య ప్రతిభ కనబ చూపింది. ఏజీ శ్రీరాం, హోం సెక్రటరీ సత్యప్రభాకర్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నట్లు చెప్పారు.

బాధ్యతల స్వీకరణ

ఉదయగిరి, మార్చి 4: సచివాలయం-1 యానిమల్ హాస్పెండరీ అసిస్టెంట్‌గా పఠాన్‌నాసిర్‌ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని చెప్పారు.

శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి

ఉదయగిరి, మార్చి 4: ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరుకావాలని ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు. 17పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు హాజరై పంచాయతీల నిధులు, వాటి నిర్వహణ వినియోగం తదితర అంశాలపై అవగాహన చేసుకోవాలన్నారు.

గన్నేపల్లిలో వైద్యశిబిరం

ఉదయగిరి, మార్చి 4: గన్నేపల్లి పంచాయతీలో మంగళవారం జగనన్న ఆరోగ్యసురక్ష రెండోవిడత కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఈశ్వరమ్మ సోమవారం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

నేడు ఆరోగ్య సురక్ష

వరికుంటపాడు: వేంపాడు సచివాలయ ప్రాంగణంలో మంగళవారం రెండోవిడత ఆరోగ్యసురక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటకృష్ణకుమారి తెలి పారు. ప్రత్యేక వైద్య నిపుణులతో రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు అందజేస్తామన్నారు.

రాజవోలులో విజయభవయాత్ర

ఏఎస్ పేట: రాజవోలుతోపాటు తాతిరెడ్డిపల్లి, పుట్టువారిపల్లిలో సోమవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి విజయాభవయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి సమస్యలపై చర్చించారు.

94 మందికి పోలియో చుక్కలు

ఉదయగిరి రూరల్: పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా సోమవారం 94 మంది చిన్నారు లకు చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారిణి శివకల్ప న తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఈ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), మార్చి 4: 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని 11 ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సైమన్‌రావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 21న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

అంగన్‌వాడీలకు సామగ్రి పంపిణీ

ఉదయగిరి, మార్చి 4: ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో పచ్చవ లావణ్య సోమవారం ప్రాజెక్టు పరిధిలోని 173 మెయిన్, 35 మినీ అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేసిన చాపలు, చీపుర్లు, బక్కె ట్లు, ఫినాయిల్, పోషణ బ్యాగులు, రికార్డులను అందజేశారు.

హెల్మెట్ తప్పనిసరి

చేజర్ల, మార్చి 4: మెటారు బైక్ ప్రయాణికులందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపారు. సోమవారం మండలంలోని పలు ప్రాంతాల వద్ద వాహనాలను తనిఖీ చేశారు. రెండు రోజుల కిందట ఆదురుపల్లి వద్ద జరిగిన ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడం వలనే తలకు తీవ్రగాయమై మరణించినట్లు తెలిపారు. వాహనాల పత్రాలను తప్పనిసరిగ్గా వెంట తీసుకరావాలన్నారు.

7న మండల సమావేశం

సీతారామపురం, మార్చి 4: ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 7న నిర్వహించనున్నట్లు సోమవారం ఎంపీడీవో అబ్దుల్‌కలాం ఆజాద్ తెలిపారు. సమావేశంలో తాగునీరు, విద్య, వ్యవసాయం, పంచాయతీరాజ్, గృహనిర్మాణశాఖలతో పాటు ఉపాధిహామీ పథకంపై సమీక్ష ఉంటుందని, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యుడు, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

భీమేశ్వరుడికి వైభవంగా శేషవాహనసేవ



శేషవాహనంపై ఊరేగుతున్న స్వామి, అమ్మవారు

సంగం, మార్చి 4: మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా వంగల్లులోని కామాక్షిదేవి సమేత భీమేశ్వర స్వామి సోమవారం తెల్లవారుజామున శేషవాహనంపై గ్రా మోత్సవంలో ఊరేగారు. ఈ ఉత్సవానికి భక్తులు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పూలంగిసేవ నిర్వహించారు.

7న ఆత్మకూరులో జాబ్‌మేళా

ఆత్మకూరు, మార్చి 4: స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 7న ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి విజయ వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీ నిర్వాహకులు హాజరై ఇంటర్యూలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించే మేళాను ఎస్ఎస్‌సీ, డిగ్రీ, ఐటీఐ, డిప్లమా పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఎస్‌కెఐఎల్‌ఎల్ యుఎస్‌ఐవీతఈ ఆర్‌ఎస్‌తఈ.ఏపీఎస్ఎస్‌డీసీ. ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మేళాలో పాల్గొనే వారు ఆధార్ జెరాక్స్, బయోడేటా తీసుకురావాలన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి



బత్తాయి చెట్లను పరిశీలిస్తున్న జయశ్రీ

ఉదయగిరి రూరల్, మార్చి 4: పండ్ల తోటల పెంపకం చేపట్టే రైతులు తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలని ఉద్యానవన శాఖాధికారిణి జయశ్రీ తెలిపారు. సోమవారం ఉదయ గిరిలో సాగుచేసిన బత్తాయి తోటలను పరిశీలించి చెట్లకు బంక, ఇతరత్రా తెగుళ్ల సోకి ఉండడాన్ని గుర్తించారు. నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. వేరు కుళ్లు తెగుళ్లపై కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. వేసవి దృష్ట్యా చెట్లకు నీటి తడులను ఏ విధంగా అందించాలో అవగాహన కల్పించారు. ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలో 1500 ఎకరాల్లో బత్తాయి సాగులో ఉందన్నారు. ఆమె వెంట వీహెచ్‌ఏ భరత్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయండి



నువ్వు పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

దుత్తలూరు(ఉదయగిరి రూరల్), మార్చి 4: రైతులు వరి పంట సాగు చేసి నష్టపో కుండా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ దొరసాని చెప్పారు. సోమవారం సోమలరేగడలో రైతు పెద్ది రెడ్డి వెంకట్రామిరెడ్డి నాలుగెకరాల్లో సాగు చేసిన ఆత్మ నెల్లూరు వారి ద్వారా వైఎల్ఎం-66 (శారద) అనే నువ్వు రకంను పంటను పరిశీలించారు. ఇతరరకాల కంటే శారద రకం పంట ఏపుగా పెరగడంతో ఎకరాకు 4-5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని గుర్తించారు. రైతులు రబీ సీజన్‌లో ఇతర పంటలు సాగు చేసి నష్టపోకుండా ఆధునిక వంగడాలను సాగు చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో డీపీడీ శివన్నారాయణ, ఏడీఏ చెన్నారెడ్డి, వ్యవసాయాధికారి వెంకటసుబ్బారెడ్డి, ఏఈవో సుధీర్‌కుమార్, వీఏఏలు పాల్గొన్నారు.

నిర్వహణ నిధులు లేక...



వరికుంటపాడు, మార్చి 4: స్థానిక తహసీల్దారు కార్యాలయ ఆవరణలో 2014లో రూ.3లక్షల వ్యయంతో జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. ప్రారంభించిన కొద్ది రోజులు మాత్రమే అధికారులు వినియోగించుకున్నారు. నిర్వహణకు సంబంధించి నిధులు మంజూరు కాక పోవడంతోనే జనరేటర్ వృథాగా ఉన్నది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ వినియోగం లేకుండా ఉంటే తుప్పు పడుతున్నది.

సంగంలో బీజేపీ ప్రజాపోరు యాత్ర



సంక్షేమ కార్యక్రమాల క్యాలెండర్‌ను ప్రదర్శిస్తున్న బీజేపీ నాయకులు

సంగం, మార్చి 4: ఎస్‌వీఆర్ పురం, సంగంలో సోమవారం బీజేపీ ప్రజాపోరుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. సంక్షేమ క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రదర్శించారు. ఇం టింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. బీజే పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఏఎస్‌పేట మండల కన్వీన ర్ చెంచులురెడ్డి, చంద్రశేఖర్, మధుసూదన్‌రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ సిబ్బంది నిరసన

సంగం, మార్చి 4: న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సోమవారం మండల కార్యాలయంలో ఉపాధి సిబ్బంది మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యా డ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా సబ్‌కోర్టు వీధి



సబ్‌కోర్టు వీధిలో రోడ్డుపై పేరుకున్న చెత్త, పారుతున్న మురుగు నీరు

కావలి, మార్చి4: పట్టణంలోని సబ్ కోర్టు వీధి చెత్తా చెదారంతో నిండి, మురుగునీటితో దుర్గంధం వెదజల్లుతోంది. అక్కడ రెండు డంపర్‌బిన్‌లు ఉన్నా ఎప్పుడూ చెత్తాచెదారం రోడ్డుపై పడి ఉంటుంది. దీనికితోడు సమీపంలో ఇల్లు నిర్మిస్తున్న ఓ వ్యక్తి తన ఇంటి గోడలను నిత్యం నీటితో తడు పుతుండటంతో ఆ నీరంతా రోడ్డుపైకి చేరి చెత్తకుప్పల మీదుగా కిందకు వస్తుంది. దీంతో అక్కడ నీరు నిలిచి చెత్తంతా కుళ్లి కంపుకొడుతూ ఉంది. దీంతో రోడ్డుపై పడిన చెత్తను శుభ్రం చేయాలన్నా కార్మికులకు ఇబ్బందిగా ఉంది. మున్సిపల్ అధి కారులు స్పందించి ఆ వీధిలో పారిశుధ్యం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇందిరమ్మ కాలనీలో వెలగని వీధి దీపాలు



అట్టల ఫ్యాక్టరీ కాలనీలో వెలగని వీధి దీపం

కావలి రూరల్, మార్చి4: స్థానిక ముసునూరు ఇందిరమ్మ కాలనీలో వెల గని వీధిదీపాలతో అంధకారం నెలకొంది. దివ్యాంగుల కాలనీ, చంద్రబాబునాయుడు కాలనీ, వినాయక కాలనీ, అట్టలఫ్యాక్టరీ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగక పోవటంతో రాత్రిళ్లు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలు కంపచెట్లతో నిండి ఉండటంతో విష సర్పాలు సంచరిస్తున్నాయన్నారు. పలుమార్లు అధికారులు, పాలకుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోవటం లేద న్నారు. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు స్పందించి వీధిదీపాలు వెలిగేలా చూడాలని వారు కోరుతున్నారు.

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

పోర్టు నిర్వాసితులకు ప్యాకేజీ అమలు చేయాలి

● సాలిపేట ఎస్టీ కాలనీవాసుల ఆందోళన



సబ్ కలెక్టరు కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న సాలిపేట ఎస్టీ కాలనీ వాసులు

కందుకూరు, మార్చి 4: రామాయపట్నం పోర్టు నిర్వాసితులైన సాలిపేట ఎస్టీ కాలనీ వాసులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని ఆ కాలనీవాసులు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టరు వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టరు జీ విద్యాధరికి వినతిపత్రం అందజేశారు.కాలనీలో ఎస్టీలు, బీసీలు 102 కుటుంబాల వారు ఉండగా, అందులో 84 కుటుంబాలకు మాత్రమే ప్యాకేజీ ఇస్తామని జాబితా విడుదల చేశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బతుకుదెరువు కోసం వలస వెళ్లినవారు నెలరోజులుగా సర్వేకోసం ఇక్కడే ఉంటున్నారని, వారి విషయంలో తక్షణం తగుచర్యలు చేపట్టాలని కోరారు. అధికారులు సమగ్ర సర్వే చేపట్టి మిగిలిన 18 కుటుంబాలకు కూడా జాబితాలో చోటుకల్పించాలన్నారు. సబ్ కలెక్టరు మాట్లాడుతూ ఆయా కుటుంబాలను కూడా జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకుంటామని, చనిపోయిన వారి స్థానంలో వారి వారసులకు ప్యాకేజీ అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కర్లపాలెం సర్పంచి చాపల రమణయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు, సాలిపేట ఎస్టీ కాలనీవాసులు చేవూరి స్వామి, బాపట్ల కాలేషా, చెందేటి మస్తాన్‌రావు, జీవన్‌బాబు, రావూరి శేషయ్య, మానికల చెంచమ్మ, దాసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నకు భృంగీశ్వర వాహన సేవ



కావలిటౌన్, మార్చి4: పాతూరులోని శివాలయంలో కుంభమాస తిరునాళ్ల సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకులు శశిగురుకుల్ పర్యవేక్షణలో శ్రీదుర్గా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామికి తొలిరోజు భృంగీశ్వర వాహనసేవ నిర్వహించారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, హోమం పూజలు, బలిహరణ, పల్లకి సేవ నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో హైదరాబాద్ వాస్తవ్యులు డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రిచే శివతత్వం ప్రవచనం జరిగింది.

రామానాయుడిని ఆదర్శంగా తీసుకోవాలి



రామానాయుడు ఇంటి వద్ద సోమిరెడ్డి తదితరులు

కలిగిరి, మార్చి 4: విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జొన్నలగడ్డ రామానాయుడు అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సిద్దనకొండూరులో రామానాయుడు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ప్రస్తుత రాజకీయ నాయకులంతా రామానాయుడును ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బిజ్జం కృష్ణారెడ్డి, చెరుకూరి వెంకటాద్రి, కల్లూరు చంద్రమౌళి, ఊసా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన చంద్రారెడ్డి

ఉలవపాడు, మార్చి 4 : తహసీల్దార్‌గా ఏవీపీ చంద్రారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో డీఏవోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకి వచ్చారు. ఆయన మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల నిర్వహణను విజయవంతంగా నిర్వహిస్తామని ఆయన చెప్పారు. రైతుల ఆన్‌లైన్ పాస్ పుస్తకాలు, ఇతర రెవెన్యూ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని తెలిపారు.

కార్యకర్తలకు అందుబాటులో ఉంటా : బుర్రా

లింగసముద్రం, మార్చి 4: కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని కందుకూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బుర్రా మధుసూదన యాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక వేముల అంజయ్య కల్యాణ మండపంలో వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. తొలుత ఆయన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం కల్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో గెలిపించి మళ్లీ సీఎం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, వైసీపీ కన్వీనర్ పీ తిరుతిరెడ్డి, సర్పంచులు వంటేల శ్రీనివాసులు, డి మల్లికార్జున, కొలికి లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు. కాగా కార్యక్రమానికి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అనుచరులు అత్యధికులు హాజరు కాలేదు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

లింగసముద్రం, మార్చి 4: మండలంలోని వీఆర్ కోట సమీపంలోని మన్నేరులో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు ఎస్సై ఎం బాజీబాబు, సిబ్బందితో సోమవారం అర్ధరాత్రి మన్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, డ్రైవర్లను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సంఘటనలో ఇద్దరు డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్టు ఎస్సై చెప్పారు.

పల్స్‌పోలియో తనిఖీ

బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి పీహెచ్‌సీ సిబ్బంది, ఆశావర్కర్లు నిర్వహిస్తున్న ఇంటింటికి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శివశంకర్‌బాబు సోమవారం తనిఖీ చేశారు. మండలంలోని కడనూతల, జువ్వలదిన్నె గ్రామాల్లో సిబ్బందితో కలసి పర్యటించి గ్రామస్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో జువ్వలదిన్నె వైద్యులు రాజశేఖర్, రూట్ సూపర్‌వైజర్లు జాన్‌అంకయ్య, వసంత, ఆశా వర్కులు పాల్గొన్నారు.

సీనియర్ కాపునేత రమేష్‌బాబు మృతి

బిట్రగుంట : బోగోలు మండలానికి చెందిన రాష్ట్ర సీనియర్ కాపు నాయకుడు మెతుకు రమేష్‌బాబు (65) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. రమేష్‌బాబు భార్య మెతుకు రాజేశ్వరి రాష్ట్ర కాపు నాయకురాలు కావడంతో అల్లూరు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, కావలి జనసేన పార్టీ నేత అళహరి సుధాకర్ రమేష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యుడు నూరుద్దీన్, బీజేపీ మండల అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులుయాదవ్ కూడా నివాళులు అర్పించారు. రమేష్ అంత్యక్రియలు మంగళవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు



టీడీపీలో చేరిన 31వ వార్డు మహిళలు

కావలి, మార్చి4: కావలి టీడీపీలో చేరికలు నిత్యం కొనసాగుతున్నాయి. సోమవారం 31వ వార్డు మాజీ కౌన్సిలర్ దామా కుసుమకుమారి ఆధ్వర్యంలో ఆ వార్డుకు చెందిన పలువురు మహిళలు టీడీపీలో చేరారు. ముసునూరులోని టీడీపీ కార్యాలయంలో వారికి క్రిష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆవార్డు నాయకులు దామా మాల్యాద్రి, మంచాల ప్రసాద్, జక్కంపూడి తిరుమలరావు, దార్ల మాధవి, మక్కెన హరి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

● **కావ్యను కలిసిన కాకర్ల**

కావలి టీడీపీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని సోమవారం ఆయన నివాసంలో ఉదయగిరి టీడీపీ అభ్యర్థి కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. కావ్య స్వగ్రామం జలదంకి మండలం కాగా, ఆ మండలం ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో ఉంది.ఈ క్రమంలో వారిద్దరూ కొద్దిసేపు చర్చించుకున్నారు.

క్రీడా దుస్తుల బహూకరణ



మాట్లాడుతున్న ఎంఈవో-2 ఆనందరావు

కొండాపురం, మార్చి4: మండల పరిధిలోని కొమ్మి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం క్రీడాదుస్తులను గ్రామానికి చెందిన మన్నం వెంకటసుబ్బయ్య-సుజాత దంపతులు అందచేశారు. దాతల మనుమడు రిషిరామ్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలో కేకు కట్‌చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో 2 ఆనందరావు క్రీడా దుస్తులను అందచేసిన దాత వెంకటసుబ్బయ్య దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డేగ మహేష్, ఉపాధ్యాయులు గోగుల వేణుగోపాల్, సత్యవోలు అగ్రహారం పాఠశాల హెచ్‌ఎం కొండూరు భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జయహో బీసీ సదస్సుకు తరలిరండి



సమావేశంలో పాల్గొన్న మధుబాబు, ఇతర బీసీ నాయకులు

కందుకూరు, మార్చి 4: టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం జరగనున్న జయహో బీసీ బహిరంగ సభకు బీసీ సోదరులు పెద్దసంఖ్యలో తరలిరావాలని ఆపార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, ఇతర నాయకులు పిలుపునిచ్చారు. కందుకూరులోని పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశమై సభపై చర్చించారు. గుంటూరులోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న స్థలంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు జయహో బీసీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి బీసీలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. సమావేశంలో బీసీ నాయకులు ముచ్చు శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, ముచ్చు వేణు, మహర్షి శ్రీను, గుమ్మా శివ, పాలుబోయిన శ్రీను, మదిర మధు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మవద్దు : సౌజన్య



ఇంటింటి ప్రచారంలో ఇంటూరి సౌజన్య తదితరులు

కందుకూరు, మార్చి 4: నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయంలో అసత్య ప్రచారాలను నమ్మవద్దని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పేర్కొన్నారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె పట్టణంలోని వాసవీనగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావుకు మద్దతివ్వాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, కొత్తూరు వెంకటసుధాకర్, కోటా కిషోర్, పోకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిల్లచెట్లతో నిండిన శ్మశానం



శ్మశానానికి వెళ్లే దారిలో మొలిచిన చిల్లచెట్లు

లింగసముద్రం : మండలంలోని వెంగళాపురం శ్మశానవాటిక చిల్లచెట్లతో నిండి వుంది. లోపలికి వెళ్లేందుకు ఉన్న బాటలో కూడా చిల్లచెట్లు మొలిశాయి. గత టీడీపీ ప్రభుత్వం సుమారు రూ.10 లక్షలతో శ్మశానవాటికను నిర్మించిందని మండల టీడీపీ ఉపాధ్యక్షుడు ఎన్. నారాయణ చెప్పారు.ఇందులో ఎకరా బీసీలకు, అర ఎకరా ఎస్సీలకు, మరో అర ఎకరా ఎస్టీలకు కేటాయించారని తెలిపారు. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చాక చిల్లచెట్లను తొలగించక పోవడంతో మృతదేహాలను పూడ్చేందుకు ఇబ్బందులు పడుతున్నట్టు ఆయన చెప్పారు. ఈ విషయమై ఇటీవల అధికారులను కలిసి అడగ్గా, వారు పట్టించుకోలేదని గ్రామస్థులు పేర్కొన్నారు.సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

బిట్రగుంట : బోగోలు మండలం పాతబిట్రగుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు నెల్లూరుకు చెందిన గీతామయి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత తమ్మినేని పాండు సోమవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. సరస్వతి నమస్తుభ్యం కమిటీ ఛైర్మన్ మద్దులూరి ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో 400 మంది విద్యార్థులకు సామగ్రిని అందచేయడం అభినందనీయమని ఎంఈవో జయమ్మ అన్నారు.